సాక్షి 24|7

నాగర్‌కర్నూల్

సోమవారం 28-8-2017

అచ్చంపేట పట్టణం వ్యూ




అక్రమాలకు చెక్!

నగరపంచాయతీల్లో నివాస/వ్యాపార గృహాల జియో ట్యాగింగ్ నమోదు ఇలా..

- తుదిదశకు చేరిన ‘భువన’ యాప్
- నగరపంచాయతీలకు పెరగనున్న ఆదాయం
- నాగర్‌కర్నూల్, కొల్లాపూర్‌లో వందశాతం పూర్తి
- నమోదులో కాస్త వెనకబడిన కల్వకుర్తి

ఆన్‌లైన్‌లో పక్కాగా వివరాలు నిక్షిప్తం

నాగర్‌కర్నూల్ ■ అచ్చంపేట ■ కొల్లాపూర్ ■ కల్వకుర్తి



అచ్చంపేట: మున్సిపాలిటీలు, నగరపంచాయతీలో ఇకనుంచి ఆస్తిపన్ను లెక్కింపు పకడ్బందీగా సాగనుంది. ఇకపై సిబ్బంది చేతివాటం, అక్రమాలకు చెక్‌పడనుంది. ప్రతి మున్సిపాలిటీలో ఆదాయం పెంచుకోవడంతో పాటు సేవలకు పారదర్శకంగా అందించేందుకు ‘భువన’ యాప్‌ను ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. ఇదివరకే గ్లోబల్ ఇన్ఫర్మేషన్ సిస్టం (జీఐఎస్) ద్వారా అక్రమ కట్టడాలు, అదనపు నిర్మాణాలకు సంబంధించిన ఆస్తిపన్నును లెక్కించారు. తాజాగా పట్టణాల్లోని అన్ని భవనాల ఇంటి నంబర్లు, ఛాయచిత్రాలను రెండుకోణాల్లో చిత్రీకరించి, జియో ట్యాగింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో భద్రపరిచే చర్యలు తీసుకుంటున్నారు. రెండున్నర నెలలుగా

మిగతా 2వ పేజీలో ▶

“ అనుమతి లేకుంటే రెండింతలు పన్ను..



అసెస్‌మెంటు లేని ఇళ్లను కూడా ఫొటో చిత్రీకరణ చేస్తాం. కొత్తవి అసెస్ చేస్తూ నంబరు ఇచ్చి జియోట్యాగింగ్ చేస్తాం. వాటికి రెండింతల పన్ను విధిస్తాం. అనుమతులు లేని బహుళ అంతస్తులు, సెల్లార్‌లకు భువన్ యాప్‌లోకి తెచ్చి వాటికి రెండింతలు పన్ను విధిస్తాం. నగర పంచాయతీ అయిన తర్వాత మూడేళ్ల నుంచి అనుమతులు లేవు. చాలా మంది ఇల్లు కట్టుకున్న తర్వాత అనుమతి కోసం వస్తున్నారు. అనుమతులు తీసుకుని ఇల్లు కట్టుకుంటే పన్ను భారం తగ్గుతుంది.

– సంబు వెంకటేశ్వర్లు,
కమిషనర్, నగరపంచాయతీ, అచ్చంపేట

నిమజ్జనానికి నీళ్లేవి?



- జిల్లాలో 2500కు పైగా భారీ గణపతులు
- చిరుజల్లులు తప్ప నమోదు కాని భారీ వర్షాలు
- వెలవెలబోతున్న చెరువులు, కుంటలు
- నిమజ్జనం ఎలా అంటూ భక్తుల ఆవేదన

– సాక్షి, నాగర్‌కర్నూల్

వివరాలు 16లో ▶

వినూత్నం ఆయన నైజం!



పాఠాలు బోధిస్తున్న నారాయణ (ఫైల్)

- ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతే లక్ష్యం
- జాతీయ పురస్కారానికి ఎంపికైన పలకపల్లి హెచ్‌ఎం నారాయణ
- సెప్టెంబరు 5న ఢిల్లీలో అవార్డు ప్రదానం

– అచ్చంపేట

వివరాలు 8లో ▶

మినీ FOCUS
సోమవారం ఆగస్టు | 28 | 2017
9 లో

విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు



వినూత్నం.. చతుర్విధం

జిల్లాలో మొత్తం పాఠశాలలు 917	ఉన్నత - 143
ప్రాథమిక - 623	కేజీబీవీలు - 20
ప్రాథమికోన్నత -131	విద్యార్థుల సంఖ్య 79,950

- విద్యార్థుల సామర్థ్యాల పెంపునకు త్రీఆర్స్ ప్రయోగం
- ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రత్యేక చర్యలు
- 60 రోజులపాటు కొనసాగనున్న కార్యక్రమం

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అభ్యాసన సామర్థ్యాలు పెంచేందుకు ప్రభుత్వం సరికొత్త కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. చదవడం, రాయడం, లెక్కలు చేయడం.. ఈ చతుర్విధ ప్రక్రియ(త్రీఆర్స్) కార్యక్రమాన్ని రూపొందించింది. ఆగస్టు

మిగతా 2వ పేజీలో ▶

“ త్రీ ఆర్స్‌ని పూర్తిస్థాయిలో అమలుచేయాలి



ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియ(త్రీఆర్స్)పద్ధతిని పూర్తిస్థాయిలో అమలుచేయాలి. అప్పుడే ప్రతి విద్యార్థి తరగతి గదిలో అందరితో సమానంగా ముందుంటాడు. దీన్ని గ్రామ, మండలస్థాయిలో అమలు జరిగేలా జిల్లాస్థాయి అధికారులు మానిటరింగ్ నిర్వహించాలి. అలసత్వం వహించిన వారిపై శాఖాపరమైన చర్యలకు ఉపక్రమించక తప్పదు.

– జనార్దన్‌రావు, డీఈఓ

‘2019లో బీజేపీదే అధికారం’



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర సంఘటన కార్యదర్శి మంత్రి శ్రీనివాస్

కొల్లాపూర్‌రూరల్: 2019 సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీదే అధికారమని బీజేపీ రాష్ట్ర సంఘటన కార్యదర్శి మంత్రి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కొల్లాపూర్‌లోని కన్యకా పరమేశ్వరి ఆలయ ఫంక్షన్‌హాల్‌లో బీజేపీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 31జిల్లాల్లో బీజేపీ జిల్లా కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 749మండల కమిటీలను పూర్తి చేయడంతో పాటు 25వేల పోలింగ్ బూత్ కమిటీలను వేశామన్నారు. సంస్థాగతంగా పార్టీని నిర్మాణం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్యకర్తలకు సూచించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో వెంటనే బూత్‌కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. జన జాగరణ అభిమాన కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికి కేంద్ర పథకాలను ప్రచారం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో బీజేపీలో చేరేందుకు వివిధ పార్టీల నాయకులు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో అధికార ఫలాలు అందుకునే రోజులు దగ్గర్లో ఉన్నాయని కార్యకర్తలకు సూచించారు. నిజమైన అభివృద్ధి బీజేపీ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోదీ హవా నడుస్తోందని, ఆయన నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందన్నారు. వచ్చే సార్వతిర ఎన్నికల్లో మోదీ నాయకత్వంలో తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగం శశిధర్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి శ్యాంసుందర్‌గౌడ్, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి నరేందర్ రావు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాశంవెంకటేశ్వర్లు, తాలుకా అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సందు రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేతూరి నారాయణ, వీపనగండ్ల మండల అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, వనపర్తి జిల్లా బీజేపీ జనరల్ సెక్రెటరీ కేతూరి బుడ్డన్న, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వినూత్నం.. చతుర్విధం

▶ మొదటి పేజీ తరువాయి

ఒకటి నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం 60రోజులపాటు కొనసాగించనున్నారు. మూడో తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థి వరకు ప్రతి విద్యార్థి తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషలతో పాటు గణితం, సైన్స్ పాఠ్యాంశాలు సైతం పూర్తి స్థాయిలో చదివే విధంగా ప్రత్యేక తరగతులను చేపడుతోంది.

విద్యార్థులను గ్రూపులుగా విభజించి..

జిల్లాలో మొత్తం 917 పాఠశాలలుండగా, ఇందులో 623 ప్రాథమిక, 131 ప్రాథమికోన్నత, 143 ఉన్నత 143, 20 కేజీబీవీల్లో మొత్తం 79,950మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రారంభ పరీక్షలో విద్యార్థులకు వచ్చిన మార్కుల ఆధారంగా వారి సామర్థ్యాల సాధనకు రెండునెలల పాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రెగ్యులర్ తరగతులు నిర్వహిస్తారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు విద్యార్థులను గ్రూపులుగా విభజించి చదవడం, రాయడం, కూడికలు, తీసివేయడం తదితర వాటిని నేర్పిస్తారు. అక్టోబర్ చివరి వారంలో రాష్ట్రబృందం సభ్యులు వచ్చి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి వారి సామర్థ్యాలను పరిశీలిస్తారు. ఇప్పటికే రిసోర్స్ పర్సన్లు పాఠశాల కాంప్లెక్స్‌స్థాయిలో ఉపాధ్యాయులకు ఈ అంశాలపై శిక్షణ కూడా ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు మండల, జిల్లాస్థాయి అధికారులు పర్యవేక్షణ జరిపేందుకు జిల్లా స్థాయిలో మూడు సెక్టోరియల్ అధికారులచే కమిటీలను ఏర్పాటు చేశారు. మండలస్థాయిలో ఎంఈఓలు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, అన్ని గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో తనిఖీలు నిర్వహిస్తారు. ప్రభుత్వం చేపట్టిన ఈకార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు రాష్ట్రస్థాయి బృందం పర్యటన చేపడుతోంది. వారిచ్చే నివేదికల ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించను న్నట్లు అధికారులు చెబుతున్నారు.

కార్యాచరణ అమలు ఇలా..

- చదవడం, రాయడం, లెక్కలు చేయడం(రీడింగ్, రైటింగ్, అర్థమెటిక్)ను పాఠశాల పరిభాషలో త్రీఆర్‌గా సంక్షిప్తంగా పిలుస్తున్నారు. ప్రతి విద్యార్థి సాధించాల్సిన కనీస సామర్థ్యాల కోసం కార్యాచరణ రూపొందిస్తారు.
- విద్యార్థుల స్థాయి ఆధారంగా సామర్థ్యాలు ఉన్న వారు, లేనివారు అనే రెండు విభాగాల్లో 30మందితో ఒక బృందాన్ని ఏర్పాటు చేస్తారు.
- ఉన్నత పాఠశాలలో 6,7,8, ప్రాథమిక పాఠశాల్లో 5, 6,7వ కాలాంశాలను ప్రత్యేకంగా దీనికోసం కేటాయించారు. రెండు విభాగాల్లో ప్రతి పీరియడ్‌లో మూడు బృందాలను తెలుగు, ఆంగ్లం, గణితాన్ని మార్చిమార్చి వచ్చే విధంగా ప్రణాళిక రూపొందిస్తారు. పదవ తరగతికి వెళ్లే ఉపాధ్యాయులు మినహా మిగతా వారు ఏదో ఒక గ్రూపునకు వెళ్లి తాను బోధించే సబ్జెక్టు చెప్పాల్సి ఉంటుంది.
- గణితంలో ప్రారంభ పరీక్ష ఆధారంగా సీ, బీ, ఏ గ్రూపులుగా విభజిస్తారు. సీ–లో కూడికలు, తీసివేతలు బీ–లో గుణకారం, భాగహారం ఏ–లో చతుర్విధ ప్రక్రియలతో కూడిన విద్యాజీవిత సంబంధమైన రాతలెక్కలు ఉంటాయి.
- మూడు విభాగాల్లో కలిపి 18సమస్యల కంటే ఎక్కువ చేసిన వారిని సామర్థ్యాలు ఉన్నవారిగా గుర్తిస్తారు. వీరికి ఉన్నతస్థాయి కనీస సామర్థ్యాల సాధన కార్యక్రమాన్ని 60రోజుల పాటు రోజువారీగా నిర్వహిస్తారు. లేనివారికి రాత రూపంలో ఉన్న, రాత రూపంలో లేని లెక్కలు సాధించేలా అభ్యాసదీపిక ప్రణాళిక ఆధారంగా కనీస సామర్థ్యాలు సాధించేలా 60రోజుల పాటు బోధిస్తారు.



పాఠ్యాంశాలు వింటున్న విద్యార్థులు

గంగపుత్రుల సమస్యలు పరిష్కరించాలి

కొల్లాపూర్‌రూరల్: రాష్ట్రంలో గంగపుత్రుల సమస్యలు పరిష్కరించాలని అసిస్టెంట్ ప్రొఫెసర్ గాలెన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సింగోటంలోని లక్ష్మీదేవమ్మ గుట్టపై నియోజకవర్గ స్థాయి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యం లో నియోజకవర్గంలోని మత్స్యకార గ్రామ కమిటీలు వేస్తూ ప్రభుత్వంపై పోరాటానికి ఐక్యం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గంగపుత్రులను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. గంగపుత్రులు పేదరికంలో గడుపుతున్నారని, వారి హక్కుల సాధన కోసం పోరాటాలు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, జలకం మద్దిలేటి, పెబ్బేటి కృష్ణయ్య, ఈదన్న, హోటల్ సుధాకర్, వాకిటి సత్యం, నాగరాజు, చెన్నపురావుపల్లి సర్పంచ్ వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ గాలెన్న

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: నిజాం పాలన నుంచి తెలంగాణ విముక్తి పొందిన సెప్టెంబర్ 17ను ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవంగా జరపాలని జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కాళ్ల నిరంజన్, ప్రధాన కార్యదర్శి ఎం.రవీందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17ను విలీన దినోత్సవంగా జరపాలని టీఆర్ఎస్ ఉద్యమ సమయంలో కోరిందని, ఇప్పుడు అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతున్నా ఎందుకు జరపడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్ సంస్థానం పరిధిలో ఉన్న మహారాష్ట్రలోని ఐదు జిల్లాలు, కర్ణాటకలోని మూడు జిల్లాల్లో ప్రతి సెప్టెంబర్ 17న విలీన దినోత్సవాన్ని అక్కడి ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తున్నాయని గుర్తు చేశారు. తెలంగాణలో జరపకపోవడానికి గల కారణాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత సీఎంపై ఉందన్నారు. ఊగిసలాట మానుకుని సెప్టెంబర్ 17 ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

అక్రమాలకు చెక్!

▶ మొదటి పేజీ తరువాయి

నగరపంచాయతీల్లో భవనాల కొలతలకు సంబంధించిన లెక్కలు తీస్తున్నారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ జూన్13న మున్సిపాలిటీలు, నగరపంచాయతీల్లో భవనాల కొలతలకు జియోట్యాగింగ్ చేపట్టాలని ఆదేశించింది. భవనాల కొలతల్లో వ్యత్యాసం లేకుండా భువన్ యాప్ ద్వారా కొలతలు(అసెస్‌మెంట్)నిర్ధారణ చేయడం కోసం మున్సిపల్‌శాఖ ప్రత్యేకంగా యాప్‌ను ప్రవేశపెట్టింది. ఆయా పట్టణాల్లో ఒక ఇల్లు విక్రయించాలన్నా.. కొనుగోలు చేయాలన్నా స్థానిక రిజిస్ట్రేషన్ కార్యాలయంలో భవనాలకు సంబంధించిన పూర్తి వివరాలు భువన్ యాప్‌తో తెలిసిపోతుంది. చిత్రీకరించిన ఇంటి వివరాలను రెవెన్యూశాఖ, సబ్‌రిజిస్ట్రర్, జ్యుడిషియల్, మున్సిపల్‌శాఖలను అనుసంధానం చేస్తారు. ఏమైనా కోర్టు కేసులో ఉంటే ఆ వివరాలను ఇందులో పొందుపరుస్తారు. ఈ యాప్ ద్వారా అన్ని వివరాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది.

ప్రతి ఇంటికి యూనిక్ ఐడీ..

నగరపంచాయతీల్లోని ప్రతి ఇంటికి యూనిక్ ఐడీ నంబరు కేటాయించనున్నారు. ఈ ఐడీతో ఇంటి క్రమ సంఖ్యను అనుసంధానం చేస్తారు. ప్రతి ఏడాది ఆస్తిపన్నుకు సంబంధించి గృహ, వాణిజ్య సముదాయాల వారీగా ఎంత చెల్లించాలో యాప్ ద్వారా తెలిసిపోతుంది. గతంలో వ్యాపార, వాణిజ్య సముదాయాలను గృహ అవసర నిర్మాణాలుగా చూపించి అక్రమాలకు పాల్పడ్డారు. జియోట్యాగింగ్ విధానం ద్వారా ఇలాంటి అక్రమాలకు తెరపడనుంది. జిల్లాలోని భవనాల కొలతలు తీయడంలో నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ నగరపంచాయతీలు వందశాతం పూర్తయ్యాయి. అచ్చంపేట 99.09శాతం పూర్తి కాగా కల్వకుర్తి 88శాతంతో కాస్త వెనుకబడింది.

అసెస్‌మెంట్ కిందకు రానివాటి సంగతేటి?

జిల్లాలో అసెస్‌మెంట్ కిందకు రాని ఇల్లు వందల్లో ఉంటాయి. ఎలాంటి అనుమతులు లేకుండా కట్టిన ఇళ్ల వివరాలు ఇందులోకి రావు. అచ్చంపేట సుమారుగా 300, నాగర్‌కర్నూల్‌లో 500, కొల్లాపూర్‌లో 500, కల్వకుర్తిలో 550వరకు ఉంటాయని అధికారుల అంచనా వేస్తున్నారు. అయితే పట్టణ ప్రణాళిక విభాగం నిర్లిప్తత కారణంగా అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. అనుమతి లేకుండా ఇళ్ల నిర్మాణాలు జరగడంతో వాటికి అస్తిపన్ను కట్టడం లేదు. ఫలితంగా నగరపంచాయతీ ఖజానాకు రూ.లక్షల్లో గండి పడుతోంది. అయితే ప్రభుత్వం అస్తిపన్నుతో ఆదాయం పెంచాలన్న ఉద్దేశంతో జియోటాగింగ్ ద్వారా వీటిని ఫొటోలను కూడా సేకరిస్తున్నారు. వీటిపి ఆస్తి పన్ను కిందికి తీసుకొచ్చి రెండింతలు పన్ను విధించనున్నారు.

అనుమతి లేకుంటే రెండింతలు పన్ను?

జిల్లాకేంద్రంతో పాటు అచ్చంపేట, కల్వకుర్తిలోఎక్కువగా నాలుగు, ఐదు అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారు. నగరపంచాయతీల్లో జీప్లస్2 మాత్రమే నిర్మించేందుకు అనుమతి ఇస్తారు. అంతకు మించి కట్టుకోవాలంటే టౌన్ ప్లానింగ్ హైదరాబాద్ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంది. కానీ జిల్లాలో ఎక్కడా ఇలాంటి అనుమతులు లేవు. ఇప్పటికే బహుళ అంతస్తులతో పాటు సెలార్ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా లేని ఇలాంటి వాటిని ఎలా లెక్కిస్తారన్న దానిపై చర్చ జరుగుతోంది. అయితే అనుమతి లేని వాటికి రెండింతల పన్ను విధించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

నోటీసులు ఇస్తాం..

అనుమతి లేని వాటికి, బహుళ అంతస్తులకు నోటీసులు ఇస్తాం. ఇంటి నంబర్లు ఇవ్వడం వల్ల పొజిషన్‌లోకి వస్తాం. అనుమతి తీసుకుంటే రూ.20వేల నుంచి 30 వేలు ఖర్చు వస్తుంది. అక్రమంగా కట్టుకోవడం వల్ల జీవితాంతం అదనపు పన్ను కట్టాల్సి వస్తుంది. ఒకఫ్లోర్ అనుమతి తీసుకుంటే రూ.5వేలు వస్తుంది. అలా కాకుండా కడితే రూ.20 నుంచి 25వేలు పన్ను పడుతుంది.

– జయంత్‌కుమార్‌రెడ్డి, కమిషనర్, నాగర్‌కర్నూల్

‘సహకార’ం లేనట్టే..!

- మరో ఐదు నెలల్లో ముగియనున్న సహకార సంఘాల పదవీకాలం
- ఎన్నికలపై యంత్రాంగంలో కనిపించని కదలిక
- ప్రభుత్వం ముందు రెండు ప్రత్యామ్నాయాలు
- మరో ఆరు నెలలపాటు పొడిగిస్తారంటూ ప్రచారం

గద్వాల న్యూటౌన్: సహకార సంఘాల పదవీ కాలం మరో ఐదు నెలల్లో ముగియనుంది. అయినప్పటికీ ప్రభుత్వం యంత్రాంగంలో ఎలాంటి కదలిక కనిపించడం లేదు. దీంతో సహకార సంఘాలకు ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు లేనట్లు తెలుస్తోంది. ఎన్నికలు నిర్వహించాలంటే కనీసం ఆరు నెలల ముందు నుంచే అధికారులు కసరత్తు ప్రారంభించాలి. ఇక కొత్త జిల్లాలకు మరింత సమయం అవసరం. కొత్త జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సహకార చట్టంలో సైతం ప్రభుత్వం మార్పులు, చేర్పులు చేయాల్సిన అవసరం ఉంటుంది. ఈ నేపథ్యంలో సహకార సంఘాల పాలకవర్గాల గడువు మరో ఆరు నెలలు పొడగించే అవకాశం ఉందన్న ప్రచారం జోరుగా సాగుతోంది.


గద్వాలలోని ప్రాథమిక సహకార సంఘం

కొత్త జిల్లాలతో మార్పులు తప్పనిసరి..

జిల్లాల వారీగా సంఘాలు ఇలా..	
మహబూబ్‌నగర్	27
నాగర్ కర్నూల్	23
వనపర్తి	15
జోగులాంబ గద్వాల	11
మొత్తం	76

సహకార సంఘాలకు ఉమ్మడి రాష్ట్రంలో 2013 జనవరి, ఫిబ్రవరి నెలల్లో రెండు విడతలుగా జరిగాయి. అప్పుడు మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో మొత్తం 76 సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల తర్వాత డీసీసీబీ, డీసీఎంఎస్‌లకు ఎన్నికలు జరిగాయి. ఈ షెడ్యూల్ ప్రకారం చూస్తే 2018 జనవరి, ఫిబ్రవరి నెలల్లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. అయితే ఇందు కోసం ముందస్తుగానే ప్రక్రియను ఆరంభించాలి. ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా సవరణ, ఎన్నికల సామగ్రి తదితర కార్యక్రమాలను చేపట్టాల్సి ఉంటుంది. అయితే ఈ ప్రక్రియను ఆరంభించాలని ప్రభుత్వం నుంచి సంబంధిత శాఖ అధికారులకు ఇప్పటి వరకు ఎలాంటి ఆదేశాలు, ఉత్తర్వులు అందలేదు. ఇదిలా ఉంటే గతేడాది అక్టోబర్‌లో ప్రభుత్వం జిల్లాల పునర్విభజన చేపట్టింది. అయితే కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా 17 మండలాలు సైతం కొత్తగా ఏర్పాటయ్యాయి. ప్రధానంగా కొత్త జిల్లాల, మండలాల ఏర్పాటుతో ఆయా సహకార సంఘాల పరిధులు మారాయి. ఇందులో కొన్ని అంతర్ జిల్లాలో ఉండటం, మరి కొన్ని ఇతర జిల్లాల్లోకి వెళ్లాయి. దీని వల్ల ఆయా సంఘాల పరిధులు, హద్దులు మరో సరిచేయడం, బైలాస్‌లో మార్పులు తప్పనిసరి. వీటన్నింటిని చేపట్టాలంటే సహకార చట్టంలో మార్పులు, చేర్పులు చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియపై ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాలి. ఇలా కొత్త జిల్లాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని పనులు పూర్తి చేయడానికి సమయం పట్టే అవకాశం ఉంటుంది.

ఎలాంటి ఆదేశాలు రాలేదు..

వచ్చే ఫిబ్రవరి నాటికి సహకార సంఘాల పాలకవర్గాల పదవీకాలం ముగుస్తుంది. అయితే ఎన్నికల ప్రక్రియ కోసం ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. కాగా కొత్త జిల్లాల ఏర్పాటు అయిన నేపథ్యంలో ఆయా సంఘాల పరిధులు, హద్దులపై నివేదిక ఇవ్వాలని ఆదేశాలు అందాయి. పదవీ కాలం పొడిగిస్తారా.. అధికారులను నియమిస్తారా ప్రభుత్వానిదే నిర్ణయం. – ప్రసాద్‌రావు,
జిల్లా సహకార అధికారి, జోగులాంబ గద్వాల జిల్లా

వాయిదాకే ప్రభుత్వం మొగ్గు..

సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలంటే పలు చర్యలు తీసుకోవాల్సి ఉన్నందున ఎన్నికలను వాయిదా వేసేందుకు ప్రభుత్వం మొగ్గు చూపుతున్నట్లు ఆ శాఖ అధికారులు, రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ఉన్న పాలకవర్గాల పదవీకాలం ముగిసేలోపు ఎన్నికలు నిర్వహించేందుకు సమయం ఎంతమాత్రం సరిపోదు. ఈ పరిస్థితుల్లో ఎన్నికలు వాయిదా వేయడానికే ప్రభుత్వం మొగ్గు చూపే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం ఒకవేళ ఎన్నికలు వాయిదా వేస్తే రెండు ప్రత్యామ్నాయాలు ఉంటాయి. పాలకవర్గాల పదవీ కాలన్నీ ఆరు నెలలు పొడిగించాలి. ఇలా 1995, 2005లో జరిగింది. రెండో ప్రత్యామ్నాయంగా సహకార సంఘాల్లో ప్రత్యేక అధికారుల నియమించి పాలన సాగించడం. ఈ రెండింటిలో ప్రభుత్వం ఏం నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాల్సిందే.

వేర్వేరు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

మల్దకల్ (గద్వాల): ద్విచక్రవాహనం, ఆటో ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన ఆదివారం సాయంత్రం మల్దకల్ పెట్రోల్ బంక్ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గద్వాల మండలం కాకులారం గ్రామానికి చెందిన సవారన్న తన మోటర్‌సైకిల్‌పై మల్దకల్‌కు వెళ్తుండగా మల్దకల్ నుంచి గద్వాలకు వస్తున్న ఆటో పెట్రోల్ బంక్ వద్ద ఢీకొన్నాయి. ఆటోడ్రైవర్ కిష్టన్న, సవారన్న కాలుకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానికులు 108లో గద్వాల ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ఆటో బోల్తాపడి..

బల్మూర్ (అచ్చంపేట): దైవ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఆటో అదుపు తప్పి బోల్తా పడటంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన ఆదివారం రాత్రి మండలంలోని నర్సాయపల్లి స్టేజీ సమీపంలో చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం.. మండలంలోని అంబగిరికి చెందిన కొంతమంది ఆటోలో నాయినోనిపల్లి మైసమ్మ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన లక్ష్మణ్‌కు తీవ్ర గాయాలు కావడంతో 108లో అచ్చంపేట ఆస్పత్రికి తరలించారు.

ఏటీఎం అద్దం పగిలి వ్యక్తికి..

రాజోళి (అలంపూర్): ఏటీఎం అద్దం పగిలి వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ సంఘటన ఆదివారం రాజోలిలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రంలో ఉన్న ఆంధ్రాబ్యాంక్ ఏటీఎం గ్లాస్ డోర్‌తో చేశారు. ఇది గతంలోనే పాక్షికంగా దెబ్బతింది. కాగా బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యంతో దాన్ని పట్టించుకోకుండా వదిలేయడంతో ఆదివారం అది పూర్తిగా ఉన్న పలంగా పగిలి పోయింది. ఆ సమయంలో డబ్బులు డ్రా చేయడానికి వెళ్లిన సుందర్‌రాజు అనే వ్యక్తి కాలికి స్వల్పగాయంతో బయటపడ్డాడు.

వినాయక ఉత్సవాల్లో అపశ్రుతి

- తూడుకుర్తిలో గ్రీస్ పోల్ నిలబెట్టే తరుణంలో విద్యుత్ షాక్
- ఆరుగురు విద్యార్థులకు గాయాలు

నాగర్‌కర్నూల్ క్రైం: మండలంలోని తూడుకుర్తిలో వినాయక చవితి వేడుకల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. ఆదివారం గ్రీస్‌పోల్ ఉత్సవానికి పోల్‌ను నాటే క్రమంలో పైకి లేపుతుండగా పైనుంచి వెళ్లిన విద్యుత్ తీగలకు తగలడంతో ఆరుగురు విద్యార్థులు గాయాలపాలయ్యారు. గ్రామస్తుల కథనం‌ప్రకారం.. గ్రామంలోని లిటిల్ స్టార్ బాలల బృందం ప్రతి ఏటా ఏర్పాటు చేస్తున్నట్లుగానే ఈసారి కూడా వినాయకుడిని ఏర్పాటు చేశారు. ఆదివారం సాయంత్రం ఆనవాయితీ ప్రకారం గ్రీస్ పోల్ ఉత్సవాలను నిర్వహించాల్సి ఉంది. ఇందులో భాగంగా ఓ ఇనుప స్తంభానికి గ్రీసు పూసి స్తంభాన్ని నిలబెడతారు. ఆ స్తంభంపై రూ.1,116 నగదు మూటకట్టి స్తంభంపై ఉంచుతారు. గ్రీసు పూయడంతో స్తంభం ఎక్కేవారు జారుతూ కింద పడతారు. ఎవరైతే సాహసం చేసి స్తంభంపై మూటకట్టి ఉన్న రూ.1,116 నగదు అందుకుంటారో ఆ డబ్బు వారి సొంతమవుతుంది. ఈ ఉత్సవానికి గాను ఆదివారం మధ్యాహ్నం స్తంభాన్ని నిలబెట్టేందుకు ఏర్పాటు చేస్తున్న క్రమంలో పైనుంచి వెళ్లిన 11 కేవీ విద్యుత్ వైర్ తగిలి రాఘవ, సిద్ధు, రాజ్‌కుమార్, కురుమూర్తి, రవి, శివకుమార్‌లకు గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం 108లో నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. వీరిలో రాఘవ పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు మహబూబ్‌నగర్ ఆస్పత్రికి తరలించారు.


రాఘవను మహబూబ్‌నగర్ జిల్లా ఆస్పత్రికి తరలిస్తున్న 108 సిబ్బంది

అటవీ భూమిలో సాగును అడ్డుకున్న అధికారులు

లింగాల (అచ్చంపేట): లింగాల అటవీ శాఖ రేంజ్ కొత్తపేట బ్లాక్ పరిధిలో మారెడుదిన్నె గ్రామ సమీపంలోని రిజర్వు ఫారెస్ట్‌లో అక్రమంగా భూమిని దున్నడాన్ని ఆదివారం ఎఫ్ఆర్ఓ చంద్రమౌళి ఆధ్వర్యంలో అధికారులు అడ్డుకున్నారు. కంపార్ట్‌మెంట్ 464లో దాదాపుగా 5 ఎకరాల భూమిని మారెడుదిన్నెకు చెందిన తెలుగు కుర్మయ్య అనే వ్యక్తి అక్రమంగా భూమిని ట్రాక్టర్‌తో దున్నుతున్నట్లు సమాచారం వచ్చినట్లు రేంజర్ తెలిపారు. సమాచారంతో వెళ్లి పరిశీలించగా రిజర్వుడు ఫారెస్ట్‌లో చెట్లను నరికి భూమిని సాగుకు అనుకూలంగా మార్చుకుంటున్నట్లు గమనించి, ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని లింగాల రేంజ్ కార్యాలయానికి తరలించామన్నారు. భూమిని దున్నిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు. చట్ట విరుద్ధంగా అటవీ భూములను సాగు చేయడానికి ప్రయత్నిస్తే వారిపై అటవీ సంరక్షణ చట్టం కింద తగు చర్యలు తీసుకుంటామని ఎఫ్ఆర్ఓ హెచ్చరించారు. ఇప్పటికే మండలంలోని చెన్నంపల్లి శివారులో 436 సర్వే నంబర్‌లో దున్నుతున్న అటవీ భూములను అడ్డుకున్నామని, రాయవరం ప్రాంతంలో కూడా అటవీ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని, వాటిపై విచారణ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సెక్షన్ అధికారి పద్మారావు, బీట్ ఆఫీసర్ గౌసొద్దీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అధికారులు స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్

ముగ్గురిపై దాడి : కేసు నమోదు


గాయపడిన మల్లేష్

మక్తల్: మండలంలోని సంగంబండ రిజర్వాయర్‌లో అనుమతి లేనిదే చేపలు పడుతున్న వ్యక్తులు అడ్డుకున్న వారిపై దాడి చేసిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ వెంకటేశ్వర్లు కథనం ప్రకారం.. సంగంబండ గ్రామానికి చెందిన వడ్డె మహదేవ్, వాకిటి వెంకటప్ప, కుంబరి అంజప్ప, ఎరుకలి అశోక్, కుమ్మరి నర్సింహులు, మౌలాలి రిజర్వాయర్‌లో ఉదయం పూట చేపలు పట్టేందుకు వలలు వేశారు. మాగనూర్ మండలం నేరడ్గం గ్రామానికి చెందిన మల్లేష్, రాజు, రాములు కలిసి అనుమతి లేనిదే చేపలు ఎందుకు పడుతున్నారని అడ్డుకోవడంతో మాటమాట పెరిగి ఘర్షణకు దారితీసింది. వారి దగ్గర ఉన్న వలలను మల్లేష్ లాక్కొని వెళ్లడంతో అందరూ కలిసి మల్లేష్, రాజు, రాములుపై రాళ్లు, కట్టెలతో దాడి చేశారు. ఇందులో మల్లేష్ తలకు బలమైన గాయం కావడంతో మెరుగైన చికిత్స కోసం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లారు. తనపై దాడి చేసిన ఆరుమందిపై మక్తల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వడ్డె మహదేవ్, వాకిటి వెంకటప్ప, కుంబరి అంజప్ప, ఎరుకలి అశోక్, కుమ్మరి నర్సింహులు, మౌలాలిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు

లింగాల (అచ్చంపేట): మండల కేంద్రంలోని సంత బజార్‌లో ఆదివారం సాయంత్రం విధులు నిర్వహిస్తున్న ఆంజనేయులు శ్యాం అనే కానిస్టేబుల్ విధులకు ఆటంకం కలిగించిన మానుపాటి రాజు అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విష్ణు తెలిపారు. సంతబజార్‌లో ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా మోటారు సైకిల్ ఉంచడంతో దానిని తొలగించాలని కానిస్టేబుళ్లు కోరినప్పటికీ వారికి ఎదురు తిరిగి దురుసుగా ప్రవర్తించాడని, దీంతో ఐపీసీ 353 సెక్షన్ కింద కేసు నమోదు చేశామన్నారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లో పర్యటించి వినాయక ఉత్సవాలను పర్యవేక్షించామని, ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని నిర్వహణ కమిటీలకు సూచించనట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఆత్మగౌరవంతో జీవించాలి

- దేవుళ్లకే రూపం ఇచ్చినా.. గుర్తింపు లేకపోవడం దౌర్భాగ్యం
- పూర్తి న్యాయం జరిగేలా నివేదిక
- రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు ఆంజనేయులుగౌడ్


మాట్లాడుతున్న రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు ఆంజనేయులుగౌడ్

గద్వాల అర్బన్: జన్మత అద్భుతమైన కళాకారులు సంచార జాతులు.. వారిలో చైతన్యం లేకపోవడంతో గత పాలకులు ఓటుబ్యాంకుగా ఉపయోగించుకున్నాయని రాష్ట్ర బీసీ కమీషన్ సభ్యులు ఆంజనేయులుగౌడ్ అన్నారు. సంచార జాతులు ఆత్మగౌరవంతో జీవించాలని ఆయన సూచించారు. ఆదివారం స్థానిక వాల్మీకి భవన్‌లో సంచార జాతుల విముక్తి దినోత్సవం నిర్వహించారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బొప్పల శ్రీనివాసులు అధ్యక్షతన సభ ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథులుగా ఆంజనేయులుగౌడ్ హాజరై మాట్లాడారు. రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాలతో పాటు భారతీయ సాంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పింది సంచారజాతులేనని కొనియాడారు. వీరిని గత ప్రభుత్వాలు నిర్లక్ష్యానికి గురి చేశాయని విమర్శించారు. దేశ వ్యాప్తంగా 11కోట్లు, తెలంగాణ రాష్ట్రంలో 40లక్షల మంది ఉన్నారని, వారిలో 9ఏళ్లకే పెళ్లిళ్లు, 14ఏళ్లకే తల్లులు అవుతున్నారని, చదువు, స్థిరాస్తి, భూములు లేవని బాలకృష్ణ సిద్ధం రేణుక కమిషన్ ఆనాడే చెప్పిందన్నారు. తోలుబొమ్మలాటలతో దేవుళ్లకు రూపం ఇచ్చిన సంచార జాతులకు వారికే చరిత్ర లేకపోవడం దురదృష్టకరమన్నారు. నియోజకవర్గంలో సుమారు 25కులాల్లో 30వేల మంది చిరునామాలు లేవని, వారంతా సంచార జాతులేనని పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో సుమారు 25కులాలకు గుర్తింపు లేదని, వారి అభివృద్ధిని పెట్టుకొని నివేదిక ఇవ్వాలని సూచించినట్లు చెప్పారు. బీసీ కమిషన్ తరపున ముఖ్యమంత్రికి నివేదిక అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సంచార జాతుల్లోని పలు కులాల ప్రతినిధులు పలు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవస్థాక అధ్యక్షుడు ఒట్టెందుల నరేందర్, రాష్ట్ర అధ్యక్షుడు వెంకటనారాయణ, డాక్టర్ కళాదాసరి రంగ, కుమార్, చెన్నయ్య, పొన్నాలకుమార్, రమేష్, ఓలిదాసరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దు బోర్డు ఏర్పాటు



మన్ననూర్(అచ్చంపేట): అమ్రాబాద్ మండలం పాతాలగంగ (శ్రీశైలం ప్రాజెక్టు) వద్ద తెలంగాణ రాష్ట్ర సరిహద్దు బోర్డును ఆదివారం ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈగలపెంట ఎస్ఐ కృష్ణయ్య ఏర్పాటు చేశారు. ఏడాది క్రితమే సరిహద్దు ప్రాంతంగా బ్రిడ్జి సమీపంలో గుర్తించినప్పటికీ అధికారికంగా ప్రస్తుతం బోర్డు ఏర్పాటు చేశామన్నారు. ఉప సర్పంచ్ ప్రసాద్, వెంకట్‌రెడ్డి నాయకులు మోయిజ్, గురువయ్య, ఆంజనేయులు, మల్లి పాల్గొన్నారు.

'అమరుల ఆశయాలను సాధిద్దాం'

గద్వాల అర్బన్: భూమి, భుక్తి, విముక్తికి తెలంగాణ సాయుధ పోరాటంలో వేలాది మంది వీరులు అమరులయ్యారని, వారి ఆశయ సాధనకు పోరాడుదామని అమరుల కుటుంబాల వేదిక రాష్ట్ర కన్వీనర్ కావలిమణ్యం పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా బైరాన్‌పల్లిలో రజాకార్ల చేతులో పోరాడి అమరులై నేటికీ 69ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని మద్దిలేటి స్తూపం వద్ద ప్రజా సంఘాల నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష కాకర్యదర్శులు పురుషోత్తం, గంజిపేటరాజు, సాంస్కృతిక సారథి సభ్యులు మేడికొండ ప్రసాద్, రైతాంగ సమితి ప్రభాకర్, రైల్వేరాజు, మజ్జు, పవన్, దేవరాజు, రాకేష్ ఉన్నారు.

రెండు తలల దూడ జననం

– పుట్టిన కొద్ది సేపటికే మృతి



కొత్తకోట: వనపర్తి జిల్లా కొత్తకోట మండలం అప్పరాల గ్రామానికి చెందిన రైతు సత్యరెడ్డికి చెందిన రెండు తలల దూడ జన్మించింది. స్థానికులు ఆశ్చర్యంగా తిలకించారు. అయితే ఆ దూడ కొద్ది సేపటికే మృతిచెందింది.

క్రీడాస్ఫూర్తితో ఉన్నత శిఖరాలు

అండర్ –19 పోటీలకు జట్ల ఎంపిక


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్ఐ, ఎస్‌జీఎఫ్ ప్రతినిధులు

గద్వాల: ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తి అలవర్చుకోవాలని అప్పుడే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని ఉమ్మడి జిల్లాల ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు రాంచందర్, పాపిరెడ్డి సూచించారు. ఆదివారం స్థానిక మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలో ఉమ్మడి జిల్లాల అండర్–19 క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ ఎంపిక పోటీలకు ఉమ్మడి జిల్లా నుంచి సుమారు వందమంది క్రీడాకారులు హాజరయ్యారు. వీరినుద్దేశించి వారు మాట్లాడారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రీడల వల్లే దేశానికి కీర్తిప్రతిష్టలు తీసుకొచ్చే అవకాశం క్రీడాకారులకు ఉంటుందన్నారు. ప్రతి పోటీలో ప్రతిభ చాటి కీర్తి ప్రతిష్టను చాటాలన్నారు. ప్రతి పోటీని ఛాలెంజ్‌గా తీసుకోవాలని కసిమీద ఆడితేనే విజయం సాధిస్తారన్నారు. ఈ సందర్భంగా 24మందిని ప్రాబబుల్స్ జట్టుగా ఎంపిక చేశారు. వారికి స్టేడియంలో శిక్షణ నిర్వహించి తుదిజట్టును ఎంపిక చేస్తామని తెలిపారు. అక్టోబర్‌లో రాష్ట్ర స్థాయి పోటీలలో ఉమ్మడి జిల్లా జట్టు నుంచి వీరు ప్రాతినిథ్యం వహించనున్నారు. వీరికి వారి కర్తవ్యాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి బీఎస్ ఆనంద్, రూరల్ ఎస్ఐ అమ్జద్‌అలీ, క్రికెట్ సెలెక్షన్ కమిటీ సభ్యులు వేణుగోపాల్, బాలరాజు, హనుమంతు, కోచ్ శ్రీనివాసులు, వ్యాయామ ఉపాధ్యాయులు అబ్రహం, శ్రీనివాసులు, కృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ వెలికితీసేందుకే పోటీలు

– రేపు జిల్లా అథ్లెటిక్ పోటీలు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజు

నాగర్‌కర్నూల్: జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడా దినోత్సవం సందర్భంగా ఈనెల29న పోటీలు నిర్వహించనున్నట్లు అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని లహరీ గార్డెన్స్ ఫంక్షన్‌హాల్‌లో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అండర్ –14, అండర్–16, అండర్–18 విభాగాలలో బాలబాలికలకు పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 100మీటర్లు, 800 మీటర్ల పరుగు పందెంతోపాటు, లాంగ్‌జంప్, షాట్‌పుట్ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరుశరాముడు, శ్రీను యాదవ్‌లకు మంగళవారం ఉదయం 9గంటల వరకు రిపోర్టు చేయాలని సూచించారు. వివరాలకు 9866469054, 8106583110, 9490451803 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. లింగాల ఎంపీపీ మంజుల, జిల్లా పరిక్షల సహాయాధికారి శ్రీధర్, పీఈటీలు ప్రసాద్ గౌడ్, సీతారాం ఉన్నారు.

నేడు తైక్వాండో ఫైనల్స్

కందనూలు(నాగర్‌కర్నూల్): నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి వట్టెంలో ఆదివారం జరిగిన అండర్19, 14 బాలుర, బాలికలు తైక్వాండో పోటీల్లో కర్ణాటకు చెందిన బెల్గం–బెంగళూరు, తెలంగాణ రాష్ట్రంనుంచి వరంగల్, రంగారెడ్డి జట్లు ఆడాయి. జవహర్ నవోదయ కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన ఈ పోటీల్లో హైదరాబాద్ రీజియన్ తైక్వాండో పోటీల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటిలకు ఆంధ్రప్రదేశ్ నుంచి తూర్పు గోదావరి జిల్లా, కర్ణాటక నుంచి బెంగుళూర్, బెల్గాం, చామరాజ్‌నగర్, ధార్వాడ్, చిక్ బల్లా పూర్, కేరళ రాష్ట్రం నుంచి వైనాడ్, యానం రాష్ట్రాల నుండే కాకుండా తెలంగాణలోని వరంగల్, మహబుబ్‌నగర్, రంగారెడ్డి, తదితర జిల్లాల నుంచి విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు.. కవి వాల్మీకి

వనపర్తి: వాల్మీకి మహర్షి మానవాళికి ఆదర్శప్రాయుడని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నాగవరంలో ఏర్పాటు చేసిన వాల్మీకి విగ్రహాన్ని ఆయన ప్రారంభించారు. నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ వాల్మీకి జీవితంలోచోటు చేసుకున్న పరివర్తన ఘట్టాన్ని మానవాళి స్ఫూర్తిగా తీసుకొని సన్మార్గంలో నడవాలన్నారు. బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి అసెంబ్లీలో తాము తీర్మానించి చేసి కేంద్రానికి పంపించామని నిరంజన్ రెడ్డి తెలిపారు.

వైఎస్ హయాంలోనే ఫెడరేషన్ ఏర్పాటు

వాల్మీకి బోయల అభివృద్ధికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే ఫెడరేషన్ ఏర్పాటు చేశామని వనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ చిన్నారెడ్డి తెలిపారు. బోయలను ఎస్టీ జాబితాలోనే చేర్చేందుకు అసెంబ్లీలో తాను మద్దతిచ్చానని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మినారాయణ, జెడ్పీటీసీ వెంకటయ్యయాదవ్,రాంమూర్తినాయుడు, మద్దిలేటినాయుడు, గట్టు తిమ్మప్ప, తిరుమలేశ్ నాయుడు, ముమ్మళ్ల రాముడు, ఎంపీటీసీ నారమ్మ, సర్పంచు రేగు అరుణ, మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.


వాల్మీకి విగ్రహం వద్ద నిరంజన్‌రెడ్డి, చిన్నారెడ్డి

హలో సాక్షి..

నాగర్‌కర్నూల్ : 9493080108,
రూరల్ : 9553955696
టౌన్ : 9505219990
విద్యావిభాగం : 9059215121, 9704575988,
వ్యవసాయం : 9666846909,
నాగర్‌కర్నూల్ క్రైం : 8886289624
కందనూలు : 9705377191
తాడూరు : 9440069118
తెలకపల్లి : 9705347087
తిమ్మాజీపేట : 8500180506
బిజినేపల్లి : 9505507693

మురుగుమయంగా కాలనీలు



నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: జిల్లాకేంద్రంలోని కాలనీలు మురుగుమయంగా మారాయి. చిన్నపాటి వర్షానికి వీధుల్లో నీరు చేరి దుర్గంధంగా మారుతున్నాయి. హౌజింగ్‌బోర్డు కాలనీల్లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీలు లేకపోవడం సమస్య మరింత ఎక్కువగా ఉంది. చిన్నారులు, వృద్ధులు అనారోగ్యాలబారిన పడుతున్నారు. నగరపంచాయతీ అధికారులు స్పందించాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9493080108

భావితరాల కోసం 'మొక్క'వోని పాఠాలు

- అన్నిరకాల మొక్కలతో ఆహ్లాదకరం
- హెచ్‌ఎం చొరవ.. విద్యార్థుల భాగస్వామ్యం
- రెండేళ్లలోనే హరిత పాఠశాలగా గుడిపల్లి

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: భావితరాలను దృష్టిలో ఉంచుకుని ఓ హెచ్‌ఎం మొక్కవోని దీక్షపూనాడు. తాను పాఠశాలకు వచ్చిన సందర్భంలో కళావిహీనంగా ఉన్న పాఠశాలను హరిత వనంగా తీర్చిదిద్దేందుకు అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్నాడు. ఒక్కో విద్యార్థికి ఒక్కో మొక్కను దత్తతగా ఇచ్చి ఇది భావితరాల కోసం పెంచి పోషించాలని ప్రతిన బూనించాడు. మండలంలోని గుడిపల్లి హెచ్‌ఎం శ్రీధర్ పిలుపుమేరకు విద్యార్థులు చదువుతోపాటు మధ్యాహ్నం మొక్కలకు నీళ్లు పోయడం, పాదులు తీయడం, సంరక్షణ బాధ్యత తీసుకున్నారు. సెలవుల్లోనూ సమయం వెచ్చించి నీరు పోయడంతో పెరిగి పెద్దయ్యాయి. ప్రస్తుతం ఆ పాఠశాల ఆవరణ ఓ వనంలా దర్శనమిస్తోంది. పాఠశాలలో 226మంది విద్యార్థులుండగా 8మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.

అన్నిరకాల మొక్కలు

పాఠశాలలో విద్యార్థులకు మంచి వాతావరణం, మధ్యాహ్న భోజనంలో ఆకు కూరలు, ఔషధ రకాల మొక్కలు, టేకు, జామ, అడవిబాదం, కానుగ, అడవితంగేడు, జమ్మి, మారేడు, మర్రి, సురుగుడు, డెలోనిక్స్, ఉసిరి, మునగ తదితర మొక్కలతోపాటు చిక్కుడు, బీర, బుడుమ, కరివేపాకు, మారేడుపత్రి, బీర, పుంటికూర, వంకాయ, మిర్చి, కంది వంటి మొక్కలను ఏపుగా పెంచుతున్నారు. మొత్తంగా 380 మొక్కలు ఏపుగా పెరుగుతున్నాయి. ఈ సంవత్సరం మరిన్ని మొక్కలు పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో విద్యార్థులకు సైతం పౌష్టికాహారం లభిస్తోంది. నీడనిచ్చే చెట్లతోపాటు కూరలకు అవసరమయ్యే ఆకుకూరలు, ఇతర కూరగాయలను పెంచడంతో ఇతరులకు ఈ పాఠశాల ఆదర్శంగా నిలుస్తోంది. దీన్ని గమనించి గ్రామస్తులు కూడా సహకరిస్తున్నారు.



గతేడాది మొక్కలు నాటుతున్న విద్యార్థులు

అభివృద్ధి చూసి కలెక్టర్ ప్రత్యేక నిధులు

హెచ్‌ఎం చొరవతో పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధిని గ్రహించి గతంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్ టీకే.శ్రీదేవి పాఠశాల కాంపౌండ్‌వాల్ నిర్మాణానికి ప్రత్యేక నిధుల ద్వారా రూ.10లక్షలు విడుదల చేసింది. ఉత్సాహంతో కొద్దిరోజుల్లోనే నిర్మాణం పూర్తిచేయడంతో పాఠశాల నందనవనంలా తయారైంది. దాతల సాయంతో స్వయంగా నల్లా పైపులైన్‌ను ఏర్పాటు చేసుకున్నారు.

భావితరాలకు ఉపయోగపడాలనే ఆశ



నేను మరో రెండేళ్లలో రిటైర్డ్ అయిపోతా. ఆలోపు మొక్కలను పెంచడం వల్ల భావితరాలకు ఉపయోగపడతాయనే ఉద్దేశంతో మొక్కలు పెంచాలని నిర్ణయించుకున్నా. మనం జీవించే ఈ భూగోళంపై ఇప్పటికే కాలుష్యం తీవ్రంగా ఉంది. దీన్ని పారద్రోలాలంటే చెట్లు పెంచడమే ప్రత్యామ్నాయం.

– శ్రీధర్, జీహెచ్‌ఎం

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

న్యూస్ బాక్స్

సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుదాం



మాట్లడుతున్న జిల్లా ఉపాధ్యక్షుడు దయాకర్‌రెడ్డి

తిమ్మాజిపేట: రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు ముమ్మరం చేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రాందేవ్‌రెడ్డి సూచించారు. ఆదివారం మండలంలోని బాజీపూర్‌లో నిర్వహించిన మండలస్థాయి రెడ్డిసేవా సమితి సమావేశంలో వారు మాట్లాడారు. రాజాబహద్దూర్ వెంకట్రామరెడ్డి స్ఫూర్తిత సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. త్వరలో మండలంలో సభ్యత్వాలు పూర్తి చేయాలన్నారు. ఇటీవల రెడ్డి సేవా సమితి భవనానికి రూ.10కోట్లు, 15ఎకరాల భూమి ఇచ్చిన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఇందుకు కృషిచేసిన మంత్రి లక్ష్మారెడ్డి, ఎంపీ జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, నర్సిరెడ్డి, సర్పంచ్ శేఖర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ ఉద్యోగుల ఉద్యమానికి తపస్ మద్దతు

తాడూరు: కాంట్రిబ్యూటరీ పింఛన్ ఉద్యోగులు తలపెట్టిన సెప్టెంబర్ ఒకటి సామూహిక సెలవు, జిల్లాకేంద్రంలో నిర్వహించే సామూహిక నిరసన దీక్షకు తపస్ సంఘం తరఫున పూర్తి మద్దతునిస్తున్నట్లు మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. తపస్ ఉపాధ్యాయ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు దామోదర్‌రెడ్డి, మల్లేష్, రాజు, స్నేహలత, శ్రీనివాస్‌గౌడ్, స్రవంతి, రఫి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సెమినార్‌కు తరలిన కేవీపీఎస్ నాయకులు



సెమినార్‌కు బయలుదేరుతున్న కేవీపీఎస్ నాయకులు

తెలకపల్లి: హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం నిర్వహించిన జాతీయ సెమినార్‌కు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వంద మంది కేవీపీఎస్ నాయకులు తరలివెళ్లారు. రాజకీయం, సామాజిక న్యాయం, సవాళ్లు అనే అంశంపై ఏర్పాటు చేసినట్లు గోపాస్ లక్ష్మణ్ తెలిపారు. తరలి వెళ్లిన వారిలో జిల్లా నాయకులు ఆర్.శ్రీనివాసులు, సత్యనారాయణ, అంతటి కాశన్న, నిరుద్యోగ జేఏసీ నాయకులు శ్యాంసుందర్, ఉస్సేన్, శ్రీను, నందిపేట భాస్కర్, జగదీష్ తదితరులున్నారు. సెమినార్‌కు కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన వక్తలు మాట్లాడినట్లు తెలిపారు.

ఊరటనిచ్చిన ముసురు

తిమ్మాజిపేట: రెండు రోజులుగా కురుస్తున్న ముసురు వర్షం రైతులకు ఊరటనిచ్చింది. జూలైలో నాటిన పత్తి, మొక్కజొన్న పంటలకు జీవం పోసింది. పంటచేళ్లు ముసురు వానకు కోలుకుని కళకళలాడుతున్నాయి. దీంతో రైతులు పంటలకు ఎరువులు వేసుకుంటున్నారు. ఆదివారం తిమ్మాజిపేట, పుల్లగిరి, ఎదిరపల్లి, మారేపల్లి, బుద్ధసముద్రం, ఆవంచలో రైతులు ఎరువులు వేశారు. ముసురు వాన చనిపోతున్న పంటలకు జీవం పోసిందని మండల రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో పశ్చిమ తీరం, తెలంగాణలో అక్కడక్కడ, దక్షిణ ఛత్తీస్‌గఢ్‌లలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవచ్చు. తూర్పు రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు, ఒడిశా, మధ్య, ఈశాన్య భారతంలో అక్కడక్కడ ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది.

గుంటూరు / మహబూబ్‌నగర్ వాతావరణం

గరిష్టం కనిష్టం
30.4°/25.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.7	24.8
కోల్‌కతా	32.9	26.7
బెంగళూరు	26.5	21.0
ముంబై	29.8	25.2
చెన్నై	32.9	25.8

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కాకినాడ	33.1/26.7	విజయవాడ	30.9/26.0
అనంతపురం	33.1/24.1	శ్రీకాకుళం	30.8/26.6
చిత్తూరు	33.0/26.2	విజయనగరం	30.8/26.6
తిరుపతి	33.0/26.2	కరీంనగర్	30.8/25.5
విశాఖపట్నం	31.8/27.6	గుంటూరు	30.4/25.0
నెల్లూరు	31.8/26.1	నిజామాబాద్	30.4/23.7
ఆదిలాబాద్	31.8/25.6	వరంగల్	30.3/25.0
నల్లగొండ	31.2/25.0	మహబూబ్‌నగర్	30.3/23.0
ఒంగోలు	31.1/26.6	హైదరాబాద్	30.2/23.0
కడప	31.1/25.0	రంగారెడ్డి	30.2/23.0
ఏలూరు	31.0/26.8	కర్నూలు	30.1/23.1
రాజమండ్రి	31.0/26.8	ఖమ్మం	29.8/21.6
తాడేపల్లిగూడెం	31.0/26.8	మెదక్	29.1/21.2

బుల్లితెర


W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.07.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.30 నంద్యాల జడ్జిమెంట్
మ.12.00 నంద్యాల జడ్జిమెంట్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 పండగ వేళ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 ప్రేమకు స్వాగతం
ఉ.09.30 శివశంకర్
మ.12.00 కార్తికేయ
సా.06.00 లడ్డూబాబు
రా.09.00 పంజా



మూవీస్ నౌ
ఉ.10.00 ఏలియన్స్ ఇన్ ద ఎటిక్
ఉ.11.50 రష్ అవర్ 3
సా.04.45 డాన్ ఆఫ్ ద డెడ్
సా.06.45 థోర్
రా.09.00 ద కంజ్యూరింగ్




హెచ్‌బీవో
ఉ.06.00 జోనా హెక్స్
ఉ.10.52 ద డార్క్ నైట్
మ.01.23 ఐపీ మ్యాన్ 3
సా.05.00 ద అకౌంటెంట్
రా.10.49 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.56 టర్బో
ఉ.08.47 ఇండిపెండెన్స్ డే
మ.01.22 చైనీస్ జోడియాక్
మ.03.46 ద అవెంజర్స్
సా.06.42 గూస్‌బమ్స్



మా మూవీస్
ఉ.07.00 ఆడవాళ్లే అలిగితే
ఉ.09.00 సోగ్గాడు
మ.12.00 షాపింగ్ మాల్
సా.05.00 నమో వెంకటేశ
రా.09.00 దేవరకొండ వీరయ్య



జీ క్లాసిక్
ఉ.06.17 కాళీచరణ్
ఉ.09.21 జిగ్రీ దోస్త్
మ.12.36 హైసీయత్
రా.07.00 కుందన్
రా.09.00 శేష్‌నాగ్



పత్తిలో ఎండుతెగులు ఉధృతి

- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో విజృంభిస్తున్న తెగుళ్లు
- వేరు వ్యవస్థ బాగున్నప్పటికీ వడలిపోతున్న మొక్కలు
- సోయాచిక్కుడులో పెంకు పురుగు ఉధృతి
- ముదురు నారు వేసే ముందు కొసలు తుంచడం ఉత్తమం
- ఈ వారం వ్యవసాయ సూచనలు



ఆగస్టు మొదటి పక్షంలో నెలకొన్న బెట్ట వాతావరణ పరిస్థితులు, తదుపరి మూడో వారంలో అకస్మాత్తుగా కురిసిన అధిక వర్షాలకు రాష్ట్రంలో చాలాచోట్ల పత్తిపంటలో ఎండుతెగులు లేదా వడలు తెగులు ఆశించి మొక్కలు అక్కడక్కడ గుంపులుగా వడలిపోయి ఎండిపోవడం, ఆకులు రాల్చడం, కొన్ని చోట్ల చనిపోవడం జరుగుతుంది.

☛ చాలాసార్లు వేరు వ్యవస్థ బాగున్నప్పటికీ ఇలా వడలిపోవడం జరుగుతుంది. దీనిని పారావిల్ట్ అంటారు. ఇది సాధారణంగా దీర్ఘకాలం బెట్ట ఉన్నప్పుడు, ఎక్కువ కాలం అధిక వర్షాలు కురిసినప్పుడు, ముఖ్యంగా దీర్ఘకాలిక బెట్ట తర్వాత అకస్మాత్తుగా అధిక వర్షాలు కురిసినప్పుడు ఇలా జరుగుతుంది. కాబట్టి చేనులో మొక్కలు వడలడం గమనించిన వెంటనే ఈ చర్యలు చేపట్టాలి.

☛ వడలిన మొక్కల చుట్టూ, వాటి చుట్టు ఉన్న మంచి మొక్కల చుట్టూ మొక్కల వేరు వ్యవస్థ తడిచేలా భూమిని మందు ద్రావణంతో (అనగా 30 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్, 1 గ్రాము స్ట్రెప్టోసైక్లిన్ 10 లీటర్ల నీటికి కలిపి) బాగా తడపాలి. వారం రోజుల వ్యవధిలో బావిస్టిన్ 1 గ్రాము లీటరు నీటికి కలిపి మొక్కల చుట్టూ తడపాలి.

☛ పాక్షికంగా వడలినవి మరల తిరిగి కొంత వరకు మంచిగా అయ్యే అవకాశం, ఎండు తెగులు ఇంకా ఎక్కువగా వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ఈ చర్య ఉపయోగపడుతుంది. పై విధంగా భూమిని తడపడంతోపాటు చేనుపై లీటరు నీటికి 2.5 గ్రాముల సాఫ్/ కాంపానియన్ (కార్బండిజం+ మ్యాంకోజెబ్ కలిసి ఉన్న మందు), 10 గ్రాముల మల్లి కె./ పాలీఫీడ్ కూడా కలిపి పిచికారి చేస్తే బాగుంటుంది.

సోయాచిక్కుడులో..

పెంకు పురుగు (స్టెంగర్డ్లర్) : ఈ పురుగు కాండంను, పక్క కొమ్మల లోపలి పదార్థాన్ని తిని నష్టపరచడం వలన కొమ్మల చివర్లు ఎండిపోతాయి. ఈ పురుగు నష్టపరిచే లక్షణాన్ని గుర్తించాలంటే కాండంపై రెండు పాము గాట్లు లాంటి గీతలు ఉంటాయి. దీని నివారణకు లీటరు నీటికి క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ లేదా ట్రైజోఫాస్ 1.5 మి.లీ. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి.లీ ఏదైనా మందును పిచికారి చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఫోరేట్ 10 జీ గుళికలు ఎకరానికి 4 కిలోలు లేదా కార్బోఫ్యూరాన్ 3 జీ గుళికలు 10– 12 కిలోలు వేసుకోవాలి.

ముదురు నాట్లు వేయడానికి..

ప్రస్తుతం కురిసే వర్షాల వలన రైతులు ముదురు నాట్లు వేయడానికి సంసిద్ధమవుతున్నారు. వారు కొన్ని మెళకువలు తప్పనిసరిగా పాటించాలి.

☛ నారుమడిలో కాండం తొలుచు పురుగు ఉధృతి పెరుగుతుంది. దీని నివారణకు నారు విత్తిన నారు పీకే వారం రోజుల ముందు కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు సెంటు నారుమడికి 160 గ్రాముల చొప్పున ఇసుకలో కలిపి వేయాలి.

☛ వరిలో ముదురు నారు అనగా 40 రోజులు లేదా ఆపైన వయసు గల నారు వేసే పరిస్థితుల్లో, కుదుర్లు దగ్గర దగ్గరగా అనగా ఒక చదరపు మీటరుకు 44 కుదుర్లు, ఒక్కొక్క కుదురుకు 4– 5 మొక్కలు ఉండే విధంగా నాటుకోవాలి.

☛ ముదురు నారు వేసే వారు కొసలు తుంచడం వలన ఫలితం ఉంటుంది.

☛ ముదురు నారు నాటిన పరిస్థితుల్లో నత్రజని ఎరువును సిఫార్సు చేసినదానికి 25 శాతం అదనంగా వాడాలి. నత్రజని ఎరువును 70 శాతం నాటిన వారం రోజులలో, మిగిలిన 30 శాతం అంకురం ఏర్పడే దశలో వేయాలి.

☛ విస్తరణ సంచాలకులు, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్

రసం పీల్చే పురుగు.. నివారణ

ఉప్పునుంతల (అచ్చంపేట): పత్తి పంటకు రసం పీల్చే పురుగు ఆశించి నష్టం కలిగిస్తుందని, రైతులు జాప్యం చేయకుండా నిర్ధేశించిన మోతాదులో మందులు పిచికారి చేయాలని మండల వ్యవసాయాధికారి రమేష్ సూచించారు. ఆదివారం మండలంలోని వెల్టూరు, పెనిమిళ్ల గ్రామాల్లో ఏఓ రైతులు సాగు చేసిన పత్తి పంటను పరిశీలించారు. ఇటీవల ముసురు వర్షాలకు తడి వాతావరణంలో రసం పీల్చే పురుగు ఉధృతి పెరిగిపోయిందని, పురుగు తీవ్రతను బట్టి వేప కషాయాన్ని తగినంతగా నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే 1500 పీపీఎంను 5 మి.లీ. మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని చెప్పారు. అదికాకుండా మోనోప్లస్ మందును 1.6 మి.లీ. ఎసిపేట్ పొడి మందును 1.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేస్తే రసం పీల్చే పురుగును పూర్తిస్థాయిలో నియంత్రించవచ్చన్నారు.



వెల్టూరు శివారులో పత్తి పంటను పరిశీలిస్తున్న ఏఓ, రైతులు

అచ్చంపేట రూరల్: మండలంలోని ఐనోల్, కొర్రతండా, దుబ్బతండాలో వ్యవసాయాధికారులు పత్తి పంటలను క్షేత్ర పరిశీలించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పత్తిపంటకు పేనుబంక పురుగు, తామర పురుగుల ఉధృతి అధికంగా ఉందని ఏఈఓ సీతారాంనాయక్ తెలిపారు. పురుగు నివారణకు ఎకరాకు ఫిప్రోనిల్ 400 మి.లీ పిచికారి చేయాలన్నారు.

తిరుమల సమాచారం


తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 27 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు
సేవలు	
సహస్రదీపాలంకరణ సేవ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీ లేవు
సోమవారం ప్రత్యేక సేవ	: విశేష పూజ





చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
136	160

భవిష్యం



మేషం: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. భూలాభాలు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు తొలగుతాయి.

వృషభం: చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు హోదాలు.

మిథునం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. పనులు ముందుకు సాగవు. ప్రయాణాలు వాయిదా. వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి. ఉద్యోగులకు వివాదాలు.

కర్కాటకం: రుణయత్నాలు. ప్రయాణాలలో అవాంతరాలు. బంధువులతో విభేదాలు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

సింహం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. ఇంటాబయటా అనుకూలం. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

కన్య: కుటుంబసభ్యులతో స్వల్ప వివాదాలు. ఆర్థిక లావాదేవీలు మందగిస్తాయి. శ్రమాధిక్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటుంది.

తుల: పలుకుబడి పెరుగుతుంది. ఆస్తిలాభ సూచనలు. ప్రముఖులతో పరిచయాలు. బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలలో కొత్త పెట్టుబడులు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

వృశ్చికం: కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక లావాదేవీలు మందకొడిగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొన్ని మార్పులు.

ధనుస్సు: పలుకుబడి పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల నుంచి శుభవార్తలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు సంతోషకర సమాచారం.

మకరం: నూతన ఉద్యోగప్రాప్తి. చిన్ననాటి మిత్రుల కలయిక. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

కుంభం: పనుల్లో ప్రతిబంధకాలు. రాబడికి మించిన ఖర్చులు. అనారోగ్యం. కుటుంబ సభ్యులతో విభేదాలు. వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి. ఉద్యోగులకు పనిఒత్తిడులు.

మీనం: కుటుంబసభ్యులతో వైరం. శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

ఇష్టదైవానికి నిష్టతో నేస్తిమి..

- ఏడుకొండల వేంకటేశ్వరునికి గద్వాల ఎరవాడ జోడు పంచెలు
- దసరా బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు అలంకరణ
- 41 రోజులపాటు నిష్టతో పంచెలను నేసిన కార్మికులు
- సంస్థానాధీశుల కాలం నుంచి కొనసాగుతున్న ఆనవాయితీ
- తిరుమల ప్రధాన అర్చకుడికి అప్పగింత



శ్రీవారి మూలవిరాట్‌కు ధరింపజేసే ఎరవాడ జోడుపంచెలు



జోడుపంచెలు నేస్తున్న కార్మికులు

గద్వాల: గద్వాల సంస్థానాధీశుల కాలం నుంచి ఏడుకొండల వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలకు నియమ నిష్ఠలతో నేత కార్మికులు తయారు చేసిన గద్వాల ఎరవాడ జోడు పంచెలను అందజేయడం సంప్రదాయంగా కొనసాగుతుంది. నాటి నుంచి వస్తున్న ఆనవాయితీ ప్రకారం గద్వాలలో చేపట్టిన శ్రీవారి ఎరవాడ జోడు పంచెల నేత పూర్తయింది. సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు నిర్వహించే దసరా బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటిరోజు శ్రీవారి అలంకరణకు గద్వాల ఎరవాడ జోడు పంచెలను ధరింపజేస్తారు. గద్వాల సంస్థానాధీశురాలు శ్రీలతాభూపాల్ లేఖను తీసుకొని నేత నిర్వాహకులు తిరుపతికి వెళ్లారు. ఎరవాడ జోడు పంచెలను ఆదివారం శ్రీవారి గర్భగుడిలో అక్కడి ప్రధాన అర్చకుడికి అప్పగించినట్లు పంచెల తయారీ నిర్వాహకుడు మహంకాళి కర్ణాకర్ 'సాక్షి'కి ఫోన్‌లో తెలిపారు. ఐదుగురు చేనేత కార్మికులు గత 41 రోజులపాటు నిష్టతో శ్రీవారి ఎరవాడ జోడు పంచెలను తయారు చేశారు.

వారసత్వంగా పంచెల సమర్పణ..

శతాబ్దాలుగా గద్వాల సంస్థానాధీశులు తమ వంశ పెద్దల సంప్రదాయ ఆచారంగా వేంకటేశ్వరునికి ప్రతిఏటా బ్రహ్మోత్సవాలకు గద్వాల ఎరవాడ జోడు పంచెలను అందజేస్తారు. తిరుమల తిరుపతి బ్రహ్మోత్సవాల సందర్భంగా వేంకటేశ్వరునికి ఉత్సవాల మొదటి రోజున, విజయ దశమి రోజున ఈ ఎరవాడ పంచెలను మూలవిరాట్‌కు ధరింపజేస్తారు. గద్వాల సంస్థానాధీశులలో ఒకరైన రాజు సీతారాంభూపాల్ తన వంశస్థుల ఇష్టదైవమైన వేంకటేశ్వరునికి పంచెలను సమర్పించే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఎనిమిది కోటకొమ్ములు..

ఎరవాడ పంచెలు 11 గజాల పొడవు, రెండున్నర గజాల వెడల్పు, 15 అంగుళాల వెడల్పుతో అంచు ఉంటుంది. శ్రీవారికి సమర్పించే ఈ పంచెలపై ఎనిమిది కోటకొమ్ములు ఉంటాయి. ఒక్కొక్క పంచె తయారు కావడానికి దాదాపు 20 రోజుల సమయం పడుతుంది. జోడు పంచెలను లింగంబాగ్ కాలనీలో ప్రత్యేకంగా నిర్మించిన మగ్గంపై ఐదుగురు నేత కార్మికులు ప్రత్యేక నిష్ఠ, భక్తిశ్రద్ధలను పాటిస్తూ ఈ పంచెలను సిద్ధం చేశారు. ఎరవాడ పంచెల తయారీలో కార్మికులు గద్దె మురళి, సాక సత్యన్న, దామర్ల శణ్ముఖరావు, కరుణాకర్, మేడం రమేష్ పాల్గొన్నారు.

సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాం..

తిరుమల తిరుపతి వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాల సందర్భంగా గద్వాల సంస్థానాధీశులు అందించే ఎరవాడ జోడు పంచెలను మూలవిరాట్‌కు ధరింపజేయడం ఆనవాయితీగా కొనసాగుతుందని పంచెల తయారీ నిర్వాహకుడు మహంకాళి కర్ణాకర్ తెలిపారు. గత ఆరేళ్లుగా తన నివాసంలో ఈ మహత్తర కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుందన్నారు. ఈ సేవలో గద్వాల నేత కార్మికులు పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని, ఆదివారం జోడు పంచెలను తిరుమలలో అందజేశామని పేర్కొన్నారు.

జూరాలకు స్వల్పంగా పెరిగిన ఇన్‌ఫ్లో



కుడి కాల్వలో పారుతున్న నీరు

ధరూరు (గద్వాల): ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న ఇన్‌ఫ్లో ఆదివారం స్వల్పంగా పెరిగింది. పీజేపీ అధికారులు కథనం ప్రకారం.. శనివారం ప్రాజెక్టుకు 1,446 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, ఆదివారం సాయంత్రం వరకు ప్రాజెక్టుకు 2,210 క్యూసెక్కులు వచ్చింది. జూరాల ఆయకట్టు రైతులకు సాగునీటి నిమిత్తం ఎడమ కాల్వ ద్వారా 1,190, కుడి కాల్వ ద్వారా 716, సమాంతర కాల్వకు 45 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు నుంచి మొత్తం 2,025 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9.66 టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 5.99 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎగువన ఉన్న ఆల్మట్టి ప్రాజెక్టు నీటిమట్టం 129.72 టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 122.80 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టుకు 17,886 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా కాలువల ద్వారా 8,106 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 37.64 టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 33.55 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఈ ప్రాజెక్టుకు 6,144 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, కాల్వలు, విద్యుదుత్పత్తి ద్వారా 10,895 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

సబ్సిడీ గొర్రెలు తరలిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు

గద్వాల క్రైం: రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ గొర్రెల పథకం ద్వారా పేద ప్రజలకు గొర్రెలను పంపిణీ చేపట్టగా కొంతమంది వాటిని అక్రమంగా కర్నూలు జిల్లాకు తరలిస్తుండగా ఆదివారం తెల్లవారుజామున రూరల్ పోలీసులు పట్టుకొని ముగ్గురిపై కేసు నమోదు చేశారు. రూరల్ ఎస్ఐ అమ్జద్‌అలీ కథనం ప్రకారం.. గద్వాల పట్టణం మోమిన్‌మహల్లా కాలనీకి చెందిన వెంకటన్న, జయమ్మలకు ప్రభుత్వం మూడు యూనిట్ల సబ్సిడీ గొర్రెలను అందజేసింది. అయితే వాటిని కర్నూలు జిల్లా గూడూరుకు తరలిస్తున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం వచ్చింది. జమ్మిచేడు శివారు ప్రాంతంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. గద్వాల నుంచి ఎర్రవల్లికి వెళ్తున్న డీసీఎంలో ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలు కనిపించడంతో పోలీసులు ప్రశ్నించారు. పొంతనలేని సమాధానాలు చెప్పడంతో అనుమానం వచ్చి పోలీసులు స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కోట్ల జయమ్మ, కోట్ల వెంకటన్న, కుమారుడు కోట్ల రామచందర్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు. పశువైద్యాధికారి వెంకటరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

బస్సు ఢీకొని 9 గొర్రెలు మృతి



మానవపాడు స్టేజీ దగ్గర మృతిచెందిన గొర్రెలు

మానవపాడు (అలంపూర్): మండలంలోని జాతీయ రహదారిపై బస్సు ఢీకొనడంతో 9 గొర్రెలు మృతిచెందగా.. మరో రెండు గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. అలాగే గొర్రెల కాపరి శ్రీనివాసులు సైతం గాయాలతో బయటపడ్డాడు. ఆదివారం చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించి బాధిత కాపరి కథనం ప్రకారం.. మానవపాడుకు చెందిన గొల్ల శ్రీనివాసులు, రాముడులు రోజుమాదిరిగానే తమ గొర్రెలను మేపడానికి జాతీయ రహదారి దాటి ఆవలకు వెళ్లారు. సాయంత్రం తిరుగు ప్రయాణంలో రోడ్డుపై వస్తుండుగా సాయంత్రం 6 గంటల సమయంలో గద్వాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో తొమ్మిది గొర్రెలు అక్కడికక్కడే మృతిచెందగా.. రెండు గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. గొర్రెలను మేపడానికి వెళ్లిన గొల్ల శ్రీనివాసులు స్వల్పంగా గాయపడ్డాడు. ఆర్టీసీ బస్సు అతివేగంగా రావడంతోనే ఈ ప్రమాదం జరిగిందని శ్రీనివాసులు వాపోయారు. ఈ ప్రమాదంలో శ్రీనివాసులుకు చెందిన 5, రాముడుకు చెందిన 4 గొర్రెలు మృతిచెందాయి.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

దేవరకద్ర: మండలంలోని కోయిల్‌సాగర్ నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఆదివారం తెల్లవారుజామున పట్టుకున్నట్లు ఎస్ఐ అశోక్ కుమార్ తెలిపారు. ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా దాడి చేసి ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీసుస్టేషన్‌కు తరలించామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు.

ఖైదీలకు యోగా శిక్షణ



పాలమూరు: జిల్లా జైలులో శిక్ష అనుభవించి పెట్రోల్ బంకులో ఉపాధి పొందుతున్న ఖైదీలకు ఆదివారం పెట్రోల్ బంక్ ఆవరణలో యోగాలో శిక్షణ ఇచ్చారు. అక్కడ పని చేస్తున్న దాదాపు 10మంది ఖైదీలు యోగాలో ఉన్న మెలకువలు, ఆసనాలపై వివరంగా చెప్పారు. ప్రత్యేక శిక్షకుడి ద్వారా యోగా చేయడం వల్ల కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ జైలర్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సెప్టెంబర్ 3న జిల్లా మాదాసి కురువ ఉద్యోగ సంఘం ఎన్నిక

భగీరథకాలనీ (మహబూబ్‌నగర్): మాదాసి కురువ, మాదారి కురువ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా ఎన్నికలను సెప్టెంబర్ 3వ తేదీన నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దన్నాడ రాములు, ప్రధాన కార్యదర్శి ఎల్లయ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఉదయం 10గంటలకు ఉద్యోగ సంఘం ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి ఉన్న సభ్యులు ఈ ఎన్నికల్లో పాల్గొని కార్యవర్గన్ని ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వివరాలకు సెల్ నం.9490409034కు సంప్రదించాలని వారు కోరారు.

మైనారిటీ గురుకులంలో తనిఖీలు



విద్యార్థులతో మాట్లాడుతున్న విజిలెన్స్ అధికారులు

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: జిల్లాలోని మైనార్టీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను విజిలెన్స్ అధికారులు రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎండీ గులాం ఉస్సేన్, రిటైర్డ్ ఎక్సైజ్ సీఐ ఎంఏ ఖుద్దూస్, రిటైర్డ్ టీచర్ ఎన్.నారాయణరావులు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నాన్ టీచింగ్, టీచింగ్ ఉపాధ్యాయుల రిజిస్టర్లతోపాటు విద్యార్థుల హాజరు, మెనూ ప్రకారం భోజనం, పరికరాల వినియోగాన్ని పరిశీలిస్తూ.. విద్యార్థులను ఒక్కొక్కరిని సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో తెలంగాణ ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని, దీనికనుగుణంగా పేద విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు చదువుకోవాలన్నారు. ధనవంతులకైనా.. పేదవారికైనా ఒకే విధమైన మేధాశక్తి ఉంటుందని, దాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకున్న వారే ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతికం, కళా రూపాల్లోనూ మెరుగు పడాలన్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా నాగర్‌కర్నూల్ బాలుర రెసిడెన్షియల్ చదువులో ముందుందని వారు ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ నాగరాజును వారు అభినందించారు. ఉపాధ్యాయులను ఎన్నిక చేయడంలోనూ కలెక్టర్ ఈ.శ్రీధర్ ప్రత్యేక శ్రద్ధ వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాజు, వార్డెన్ దర్వేష్, నాన్ టీచింగ్, టీచింగ్ ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

ఉమ్మడి జిల్లా కబడ్డీ విజేత మస్తీపూర్ జట్టు



బహుమతి అందజేస్తున్న డాక్టర్ శివచందర్‌గౌడ్

నారాయణపేట రూరల్: గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని కోటకొండలో నిర్వహించిన ఉమ్మడి పాలమూరు జిల్లా కబడ్డీ పోటీలు ఆదివారం ముగిశాయి. గత రెండు రోజులుగా జరుగుతున్న పోటీల్లో నాలుగు జిల్లాల నుంచి 22 జట్లు పాల్గొనగా తుది పోరులో వనపర్తి జిల్లా అమరచింత మండలం మస్తీపూర్ జట్టు మహబూబ్‌నగర్ జిల్లా మరికల్ జట్టుపై రెండు పాయింట్లతో విజయం సాధించింది. ఈ మేరకు మస్తీపూర్ జట్టుకు రూ.10,116 ప్రథమ బహుమతి, మరికల్ జట్టుకు రూ.5,116లు ద్వితీయ బహుమతి కింద నగదు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ శివచందర్‌గౌడ్, బీజేపీ నాయకుడు శ్రీనివాసులు, నిర్వాహకులు ఇస్మాయిల్, వెంకటేష్, చెన్నప్ప, మహేందర్, సలీం, కనకప్ప, చంద్రప్ప పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయిలో అవార్డు అందుకుంటున్న సత్యనారాయణ(ఫైల్)

- జాతీయ పురస్కారానికి ఎంపికైన పలకపల్లి హెచ్‌ఎం నారాయణ
- ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతే లక్ష్యం
- సెప్టెంబరు 5న ఢిల్లీలో అవార్డు ప్రదానం

వినూత్నం ఆయన నైజం!

అచ్చంపేట: అంకితభావంతో తన కర్తవ్యాన్ని నిర్వర్తించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు అందరికీ ఆదర్శంగా నిలిచారు. ప్రభుత్వ పాఠశాలలు గుర్తింపు తేవడంలో ఆయన కృషి మరవలేనిది. ఎక్కడ పనిచేసినా ప్రత్యేకతను చాటుకున్నారు. వినూత్న బోధనతో విద్యా ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తున్నారు అచ్చంపేట మండలం పలకపల్లి ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం మంతటి నారాయణ. ఆయన శ్రమ, కృషికి తగిన ప్రతిఫలం దక్కింది. జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ నుంచి ఏడుగురు ఉపాధ్యాయులను జాతీయస్థాయి పురస్కారాలకు ఎంపిక చేయగా.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి నారాయణ ఎంపికయ్యారు.

నారాయణ ప్రస్థానం..

అమ్రాబాద్ మండలం మన్ననూర్‌లో పేద కుటుంబంలో జన్మించిన నారాయణ చదువుకోవడానికి అష్టకష్టాలుపడ్డారు. 1988లో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టారు. 2008లో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు. ఎస్‌జీటీ నుంచి పదోన్నతి పై 2009లో బల్మూర్ జెడ్పీహెచ్‌ఎస్ సాంఘీకశాస్త్రం ఎస్‌ఏగా బదిలీ అయి ఏడాది పనిచేసి 2009 ఆగస్టు 14న ఉప్పునుంతల మండలం కొరటికల్ యూపీఎస్‌కు బదిలీఅయ్యారు. హెచ్‌ఎంగా పనిచేస్తూ పాఠశాల రూపురేఖలను మార్చారు. ప్రైవేట్ బడిని తలపించేలా పాఠశాల వాతావరణాన్ని తీసుకురావడంలో సఫలీకృతలయ్యారు. దాతల సహకారంతో విద్యార్థులకు ఉచితంగా వసతులు కల్పించారు. అందుకుగాను 1992లో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు వచ్చింది. 2013లో బదిలీపై అచ్చంపేట మండలం పలకపల్లి యూపీఎస్‌లో హెచ్‌ఎంగా విధులు నిర్వరిస్తూ జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. సెప్టెంబరు 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో అవార్డు అందుకోనున్నారు.

> **ఇప్పటి వరకు 15 అవార్డులు**
> విధుల నిర్వహణలో పచ్చదనం తోపాటు, పాఠశాల మౌలిక వసతులు, విద్యాప్రమాణాలకు ప్రాధాన్యం ఇచ్చారు. 24ఏళ్ల ఉపాధ్యాయ వృత్తిలో పనిచేస్తూ 15 అవార్డులు అందుకుని సెప్టెంబరు 5న ఢిల్లీలో జాతీయ పురస్కారం అందుకోనున్నారు.

దాతల సహకారంతో..

గ్రామంలోని యువకులు, రిటైర్డు ఉద్యోగులతో కమిటీలు వేసి దాతల సహకారంతో విద్యార్థులు, పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. క్రీడా సామగ్రి, బోధనోపకరణాలు, రూ.2లక్షల విలువైన ప్లేట్లు, గ్లాసులు, టై బెల్టు, ఐడీ కార్డులు, ఫ్యాన్లు, మైక్‌సెట్, బీరువా, కుర్చీలు, వాటర్‌ట్యాంకు, బెంచీ, సౌండ్ సిస్టమ్, ఆర్చిబోర్డులు తీసుకున్నారు.

పచ్చదనానికి ప్రశంసలు

పలకలపల్లి పాఠశాల ఆవరణలో మూడేళ్ల హరితహారంలో 500ల మొక్కలు నాటి సంరక్షించారు. ఆచార్య జయశంకర్ పేరుతో ఉద్యానవనాన్ని పెంచారు. అటవీశాఖ అధికారులతోపాటు డీఈఓ, జేసీ పాఠశాల సందర్శించి హెచ్‌ఎం నారాయణ కృషిని ప్రశంసించారు. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, సర్పంచ్ నర్సింహాగౌడ్ సహకారంతో రెండు బోర్లు వేయించి మినీట్యాంకు నిర్మించి మొక్కలకు ప్రతిరోజు నీటిని అందిస్తున్నారు. జాతీయస్థాయి అవార్డు రావడానికి మొక్కల పెంపకం ప్రధానపాత్ర పోషించింది.

పాఠశాలల పరిరక్షణే ధ్యేయం

ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉపాధ్యాయులపై ఉంది. జిల్లా, రాష్ట్రస్థాయి అవార్డు తోపాటు వివిధ పురస్కారాలు లభించాయి. జాతీయ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉంది. నాపై మరింత బాధ్యత పెరిగింది.




– మంతటి నారాయణ, హెచ్‌ఎం, పలకపల్లి



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా సన్మానం(ఫైల్)


చందు చిత్రకళ.. భళా!



చెట్లను కాపాడాలని సందేశాత్మకంగా గీసిన చిత్రం

- చిత్రాల్లో సృజనాత్మకత
- చందు ఆర్ట్స్ పేరుతో పెయింటింగ్స్

ఊట్కూర్(మక్తల్): సృజనాత్మకంగా, తన దైన శైలిలో చిత్రాలు వేస్తు పలువురి మన్ననలు పొందుతూ చిత్రకళలో రాణిస్తున్నాడు ఊట్కూర్ గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌గౌడ్‌కు చిన్నప్పటి నుంచి చిత్రకళ అంటే ఇష్టం. 8వ తరగతి చదువుతున్నప్పుడు తాటి నర్సప్ప డ్రాయింగ్ మాస్టర్ ప్రోత్సాహంతో మండల, డివిజన్, జిల్లాస్థాయిలో పెయింటింగ్స్ వేసి పలు బహుమతులు అందుకున్నాడు. దేశనాయకుల జయంతుత్సవాల్లో వారి చిత్రాలను సృజనాత్మకంగా వేసి వాటిని పలువురి నాయకులకు బహుమతులుగా అందిస్తు మన్ననలు పొందుతున్నాడు. గవ్వలు, చెట్టు ఆకులు, నబ్బు బిళ్లలు, బాటిళ్లు, చిన్న చిన్న రంగురాళ్లు తదితర వాటిపై గాంధీ, వివేకానందస్వామి, రామకృష్ణ పరమహంస, నేతాజీ, శ్రీకృష్ణుడు తదితర చిత్రాలను తనదైన శైలిలో చిత్రీకరించి వాటిని బహుమతులుగా అందిస్తున్నాడు. మండలంలో వివిధ పాఠశాలలో వేసిన దేశనాయకుల చిత్రాలు విద్యార్థులను ఆకట్టుకుంటున్నాయి. చందు ఆర్ట్ పేరుతో ప్రభుత్వ కార్యక్రమాలలో, పండగలు, ఉత్సవాలలో పెయింటింగ్స్ వేసి తన పతిభను ప్రదర్శిస్తున్నాడు.



రావిఆకుపై గాంధీ చిత్రం



బొమ్మ గీస్తున్న చందు

కరాటే పిడుగులు

- కరాటేపై ఆసక్తి కనబరుస్తున్న బాలికలు
- ఊట్కూర్ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు ప్రత్యేక శిక్షణ
- జాతీయస్థాయిలో బంగారు పతకాలు



మెడల్ అందుకుంటున్న విద్యార్థిని(ఫైల్)

ఊట్కూర్(మక్తల్): సమాజంలో బాలికలు, మహిళలపై పెరుగుతున్న దాడులు, వేధింపులను ఎదుర్కొనేందుకు వారిలో మనోస్థైర్యం నింపేందుకు ప్రభుత్వం ఆర్‌ఎంఎస్‌ఏ ద్వారా బాలికల ఉన్నత పాఠశాలలో మార్షల్ ఆర్ట్స్‌పై శిక్షణ ఇప్పించేందుకు నడుంబిగించింది. రెండేళ్లుగా ఊట్కూర్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో కరాటే శిక్షణ ఇస్తున్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో 250మంది బాలికలు చదువుతున్నారు. వీరిలో 40మంది విద్యార్థినులు రెండేళ్లుగా న్యూమాంక్స్ కుంగుపూ ఆర్గనైజేషన్ వారితో కరాటే, కిక్ బాక్సింగ్, నాన్‌చాక్ తదితర మార్షల్ ఆర్ట్స్‌పై బాలికలు శిక్షణ పొందుతున్నారు. వారంలో మూడు రోజులు పాటు సాయంత్రం వేళలో గంటపాటు శిక్షణ ఇస్తున్నారు. గతేడాది జిల్లా కేంద్రం మహబూబ్‌నగర్‌లో, డివిజన్ కేంద్రం నారాయణపేటలో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీలలో బాలికలు పాల్గొని పతకాలు సాధించారు. నారాయణపేటలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీలలో కృష్ణవేణి 10వ తరగతి బాలిక గోల్డ్ మెడల్ సాధించింది.

ఆకట్టుకున్న ప్రదర్శనలు..

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బాలికలు ప్రదర్శించిన కరాటే విన్యాసాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. చేతితో బండలు పగులకొట్టడం, గోపురాలపై నిలపడి నాన్‌చాక్ విన్యాసం, కిక్ బాక్సింగ్, కరాటే ప్రదర్శనలు అబ్బురపరిచాయి.

యూనిఫామ్స్ లేక ఇక్కట్లు

కరాటే శిక్షణ పొందుతున్న బాలికలు యూనిఫామ్స్‌లేక ఇబ్బందులు పడుతున్నారు. స్కూల్ యూనిఫామ్స్‌లో శిక్షణలో పాల్గొనడం వల్ల పూర్తిస్థాయిలో శిక్షణ పొందలేక పోతున్నామని పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల సొంత డబ్బులతో యూనిఫామ్స్ కొనలేక పోతున్నామని ప్రభుత్వం యూనిఫామ్స్ అందించాలని పలువురు బాలికలు కోరుతున్నారు.

గోల్డ్ మెడల్ సాధించా..



నారాయణపేటలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీలలో బంగారు పథకాన్ని సాధించడం ఆనందంగావుంది. ఇప్పటికే ఎల్లో బెల్ట్ సాధించాను. బ్లాక్ బెల్ట్‌ను సాధించేవరకు శిక్షణ తీసుకుంటాను. కరాటే యూనిఫామ్స్ లేక బాలికలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం యూనిఫామ్స్ అందించాలి.

– కృష్ణవేణి, పదో తరగతి, బాలికల ఉన్నత పాఠశాల, ఊట్కూర్

సంతోషంగా ఉంది



బాలికల ఆత్మరక్షణలకై ఆర్‌ఎంఎస్‌ఏ ద్వార మార్షల్స్ ఆర్ట్స్ పై శిక్షణ ఇప్పించడం సంతోషంగావుంది. బాలికలకు కరాటే యూనిఫామ్స్ లేక ఇబ్బందులు పడుతున్నారు. చదువుతో పాటు కరాటేలో శిక్షణ పొందడానికి ఉత్సహంగావున్నారు. ఇప్పటికే వైట్, ఎల్లో బెల్ట్‌లు సాధించారు.

– ప్రేమకుమారి, హెచ్‌ఎం, బాలికల ఉన్నత పాఠశాల, ఊట్కూర్

మూడేళ్లుగా శిక్షణ ఇస్తున్నా...

వారంలో మూడు రోజుల పాటు బాలికలకు మార్షల్స్ ఆర్ట్స్‌పై మూడేళ్లుగా శిక్షణ ఇస్తున్నాను. దీంతో బాలికలలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, మనోస్థైర్యం పెరుగుతుంది. వైట్, ఎల్లో బెల్ట్‌ను 40 మంది బాలికలకు అందించడం జరిగింది.



– నానక్‌రాం, కరాటే మాస్టర్, నారాయణపేట



సింగూరు నుంచి నీటి కేటాయింపులు (టీఎంసీల్లో)

'సింగూరు' సంక్షిప్తంగా..

ఆయకట్టు : **40** వేల ఎకరాలు

ప్రయోజనం పొందే మండలాలు : **4** (పుల్కల్, అందోలు, సదాశివపేట, మునిపల్లి)

44 గ్రామాలకు ప్రయోజనం

కాల్వల పొడవు : **197** కి.మీ.

ఎడమ కాలువ పొడవు : **24.15** కి.మీ

ప్రధాన కాలువ పొడవు : **24.10** కి.మీ

ప్రాజెక్టు విహారం



పడావు నేలల్లో..

సింగూరు పరవళ్లు

40 ఏళ్ల తర్వాత.. 40 వేల ఎకరాలకు.. - కాళేశ్వరం ద్వారా మరో 35వేల ఎకరాలకు నీరు

సంగారెడ్డి నుంచి కల్వల మల్లికార్జున్‌రెడ్డి :

ఉమ్మడి మెదక్ జిల్లా మీదుగా 120 కిలో మీటర్ల పొడవునా ప్రవహిస్తున్న గోదావరి ఉపనది మంజీరాపై 1976లో 'సింగూరు ప్రాజెక్టు' నిర్మించారు. మంజీర పరీవాహక ప్రాంతంలో నీటి పారుదల రంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. నిజాం హయాంలో నిర్మితమైన ఘణపూర్, నిజాంసాగర్ పరిధిలోని ఆయకట్టును స్థిరీకరించడం కూడా ప్రాజెక్టు లక్ష్యాల్లో ఒకటి. ప్రాజెక్టు పూర్తయినా సాగునీటి కాలువలు తవ్వకుండా.. హైదరాబాద్ జంట నగరాల తాగునీటి అవసరాల కోసం ప్రాజెక్టు నీటిని వినియోగించారు. సింగూరు ప్రాజెక్టు నుంచి 40 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు 1980 అక్టోబర్ 31న జీఓ 455ను విడుదల చేశారు. అయితే సాగునీరు ఇచ్చే దిశగా అప్పటి ప్రభుత్వాలు ఎలాంటి ప్రయత్నాలు చేయలేదు.

వైఎస్ చేతుల మీదుగా..!

సింగూరు నీళ్లను సాగునీటి అవసరాలకు విడుదల చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లాలో పలు ఆందోళనలు జరిగాయి. ఎన్నికల హామీలో భాగంగా నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి 2006 జూన్ 7న రూ.88.99 కోట్ల అంచనాతో కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీంతోపాటుగా ఎత్తిపోతలకు రూ.32.68 కోట్లు కలుపుకుని మొత్తంగా 121.67 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. తొలి తెలంగాణ ప్రభుత్వంలో నీటి పారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన టి.హరీశ్‌రావు చొరవతో కాలువల పనులు పూర్తి కాగా.. ప్రస్తుతం గేట్ల మరమ్మతు పనులు పూర్తి కావొచ్చాయి.

తొలిసారిగా పంట పొలాలకు...

ప్రాజెక్టు చరిత్రలో తొలిసారి గత ఏడాది యాసంగిలో కాలువలు, చెరువుల ద్వారా పంట పొలాలకు నీటిని విడుదల చేశారు. ఈ ఏడాది కూడా నాలుగు మండలాల్లోని 44 గ్రామాల పరిధిలో 40వేల ఆయకట్టుకు నీరు అందించడం లక్ష్యంగా నీటిని విడుదల చేశారు. వరి, జొన్న, మొక్కజొన్న, కూరగాయల సాగుతో రైతుల ముఖాల్లో ఆనందం కనిపిస్తోంది. ఉపాధి వేటలో హైదరాబాద్ వలస వెళ్లిన కుటుంబాలు తిరిగొస్తున్నాయి. సింగూరు జలాశయంలో గతేడాది 59.06లక్షల చేప పిల్లలను వదిలారు.




'సింగూరు' ప్రత్యేకత

గోదావరికి ఉపనది అయిన మంజీరా నదిపై పుల్కల్ మండలం సింగూరు వద్ద 29.91 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో 1976లో ఈ ప్రాజెక్టు నిర్మించారు. రూ.29.95 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం పూర్తయ్యే నాటికి రూ.130 కోట్లకు చేరింది. ఎర్త్‌డ్యాం, స్పిల్‌వే, పవర్ హౌస్ నిర్మాణం పూర్తయిన తర్వాత.. 1999లో తొలిసారిగా ప్రాజెక్టులో పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేశారు. ఆ తర్వాత మంజీరాపై పుల్‌కుర్తి, సింగూరు వద్ద వంతెనలు నిర్మించారు. ఎర్త్‌డ్యాం మొత్తం పొడవు 7.11 కి.మీ.. గేట్లకు ఎడమవైపున 3.993 కిలోమీటర్లు, కుడివైపున 3.120 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. 327 మీటర్ల పొడవున ఉన్న రాతి కట్టడంపై 17 గేట్లను ఏర్పాటు చేశారు.

ఐదేళ్లలో సింగూరు ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో (మిలియన్ ఘనపుటడుగుల్లో)

సంవత్సరం	ఇన్‌ఫ్లో	ఔట్‌ఫ్లో
2012-13	6,082	11,639
2013-14	27,516	8,798
2014-15	4,122	87,600
2015-16	2,061	5,854
2016-17	1,05,987	88,798



"అన్ని జిల్లాల్లో కలిపి ఇంకా 42 శాతం మొక్కలు నాటాలి. వర్షాభావం వల్లే మొక్కలు నాటడంలో జాప్యం జరుగుతోందని అధికారులు చెబుతున్నారు."

మూడో 'సారి'.. 58%

అత్యధిక జిల్లాల్లో జోరుతగ్గిన హరితహారం.. ఇప్పటికీ 'లక్ష్యం'లో సగమే పూర్తి

సూర్యాపేట నుంచి నాగరాజు కాకోళ్ల :

హరితహారం అనుకున్నంత వేగంగా సాగడం లేదు. మూడో విడత లక్ష్యంలో కేవలం 58 శాతం మాత్రమే పూర్తయింది. ఈ విడతలో అన్ని జిల్లాల్లో 37.90 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా హైదరాబాద్ సహా 30 జిల్లాల్లో ఇప్పటివరకు 22.17 కోట్ల మొక్కలనే నాటగలిగారు. ఖమ్మం జిల్లాలో లక్ష్యం మేర మొక్కలు నాటగా సంగారెడ్డి జిల్లా హరితహారంలో బాగా వెనుకబడి ఉంది.

రాష్ట్ర వ్యాప్తంగా 24 శాతం మేర ఉన్న అటవీ విస్తీర్ణాన్ని 33 శాతానికి పెంచేందుకు హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం.. మొత్తంగా 230 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. అటవీ ప్రాంతంలో 100 కోట్ల మొక్కలు, మరో 130 కోట్ల మొక్కలు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నాటాలని నిర్ణయించారు. మొదటి విడతలో 15.86 కోట్లు, రెండో విడతలో 31.67 కోట్ల మొక్కలను నాటారు.

లక్ష్యంలో 50 శాతమే..

సూర్యాపేట, మహబూబాబాద్, పెద్దపల్లి, నాగర్‌కర్నూల్, సిద్దిపేట, వనపర్తి, మహబూబ్‌నగర్, మెదక్, వికారాబాద్, నిర్మల్, భూపాలపల్లి, గద్వాల, సంగారెడ్డి జిల్లాల్లో ఇచ్చిన లక్ష్యంలో 50 శాతంలోపు మొక్కలు మాత్రమే నాటారు.


ఇంకా 15 కోట్ల మొక్కలు


ఇంకా 42 శాతం మొక్కలు.. అంటే 15.73 కోట్ల మొక్కలు నాటాల్సి ఉంది. సెప్టెంబర్ వరకు వర్షాకాలం పూర్తవుతుంది. అప్పటిలోగా మిగతా 15.73 కోట్ల మొక్కలు నాటడంలో అధికార యంత్రాంగం సఫలం అవుతుందా లేదా అనేది వేచి చూడాలి.

"వర్షాభావం కారణంగా డిసెంబర్ మాసాంతం వరకు మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగించే అవకాశాలు ఉన్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు.

హరితహారంలో ఖమ్మం జిల్లా తర్వాత జనగామ, ఆదిలాబాద్, కొత్తగూడెం, మేడ్చల్, నిజామాబాద్, మంచిర్యాల, సిరిసిల్ల, కరీంనగర్, రంగారెడ్డి జిల్లాలు ముందు వరుసలో ఉన్నాయి.

హరితహారం కార్యక్రమం ముందుకు సాగకపోవడానికి తీవ్ర వర్షాభావ పరిస్థితులే కారణంగా తెలుస్తోంది. రెండో విడతలో నాటిన చాలా వరకు మొక్కలు పరిరక్షణ లేక ఎండిపోయిన విషయం తెలిసిందే."





13 — 50 శాతం లోపు మొక్కలు నాటిన జిల్లాలు రాష్ట్రంలో 13 ఉన్నాయి.

17 — రాష్ట్రంలో 17 జిల్లాల్లో 50 శాతానికిపైగా మొక్కలు నాటారు.

హరితహారంలో వెనుకబడిన కొన్ని జిల్లాలు..

జిల్లా	లక్ష్యం	నాటినవి (లక్షల్లో)
సిద్దిపేట	200.00	78.29
వనపర్తి	80.00	41.10
మహబూబ్‌నగర్	200.00	59.77
మెదక్	130.00	70.94
వికారాబాద్	125.00	45.82
నిర్మల్	100.00	33.12
భూపాలపల్లి	115.00	72.40
గద్వాల	80.00	53.47

సోమవారం ఆగస్టు । 28 । 2017 సాక్షి

పనికితగ్గ వేతనాలు ఏవీ?

- ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్ల వెట్టి
- రెగ్యులర్, కాంట్రాక్ట్ లెక్చరర్లతో సమానంగా విధులు
- రూ.10వేల వేతనం కూడా రాని పరిస్థితి



పనికి తగ్గ వేతనం చెల్లించాలని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరికి వినతి అందజేస్తున్న గెస్ట్ లెక్చరర్ల సంఘం నాయకులు(ఫైల్)

వనపర్తి విద్యావిభాగం: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లకు భరోసా కరువైంది. పోస్ట్ గ్రాడ్యుయేట్‌తో పాటు ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసుకొని రెగ్యులర్, కాంట్రాక్ట్ లెక్చరర్లతో సమానంగా విధులు నిర్వహిస్తున్నా రూ.10వేల వేతనం కూడా రావడంలేదు. సెలవులు అధికంగా ఉంటే వేతనాల్లో కోత. ఇచ్చే అరకొర వేతనం మూడు నెలలకు ఒకసారి ఇస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకే రకమైన విధులు నిర్వహిస్తున్నా.. రెగ్యులర్ సిబ్బందికి ఒక వేతనం, కాంట్రాక్ట్ సిబ్బందికి మరో రకంగా, గెస్ట్ సిబ్బందికి అరకొరగా వేతనాలు ఇస్తున్నారు. దీంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బోధన అస్తవ్యస్తంగా మారి విద్యార్థుల చదువుపై ప్రభావం పడుతోంది.

మూడు జిల్లాల్లో 85మంది గెస్ట్ లెక్చరర్లు

వనపర్తి డీఐఈఓ కార్యాలయం పరిధిలోని మూడు జిల్లాల్లో మొత్తం 85మంది గెస్ట్ లెక్చరర్లుగా పని చేస్తున్నారు. వారిలో వనపర్తి జిల్లాలో 17మంది, జోగులాంబ గద్వాల జిల్లాలో 33మంది, నాగర్‌కర్నూల్ జిల్లాలో 35మంది ఉన్నారు.

వేతనాల్లో భారీ వ్యత్యాసం

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్లకు వేతనాల్లో భారీ వ్యత్యాసం ఉంది. రెగ్యులర్ లెక్చరర్లకు యూజీసీ అందిస్తున్న వేతనాలు ఉండగా కాంట్రాక్ట్ లెక్చరర్లకు ప్రభుత్వం ఇటీవల రూ.37,100 వేతనం ఇస్తోంది. కానీ నాలుగేళ్లుగా పని చేస్తున్న గెస్ట్ లెక్చరర్లకు మాత్రం గంటకు రూ.150చొప్పున నెలకు రూ.10వేలు మించకుండా వేతనాలు ఇస్తున్నారు. అవి కూడా మూడు లేదా నాలుగు నెలలకు ఒకసారి ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేస్తేనే వచ్చే పరిస్థితి ఉంది.

బయోమెట్రిక్ హాజరు

నిత్యం ఉదయం 9.30నుంచి సాయంత్రం 4గంటల వరకు రెగ్యులర్, కాంట్రాక్ట్ సిబ్బందితో సమానంగా విధులు నిర్వహిస్తున్నారు. వాస్తవానికి గెస్ట్ లెక్చరర్లు తమకు కేటాయించిన సమయంలో పాఠాలు భోదించి వెళ్లిపోవాల్సి ఉన్నా, అధికారులు మాత్రం తప్పనిసరిగా ఫుల్‌టైమ్ కళాశాలలోనే ఉండాలని నిబంధన పెడుతున్నారు. బయోమెట్రిక్ హాజరుతో వేతనాలకు లింక్ పెడుతున్నారు. దీనికి తోడు ఏటా 10నెలల పాటు మాత్రమే వేతనాలు ఇస్తూ ఆ తర్వాత మరుసటి విద్యాసంవత్సరం తిరిగి నోటిఫికేషన్ జారీ చేస్తున్నారు. దీంతో ఏళ్లుగా అదే ఉద్యోగాన్ని నమ్ముకొని ఉన్న గెస్ట్ లెక్చరర్లకు తమ ఉద్యోగం ఉంటుందో ఊడుతుందో తెలియని అభద్రతా భావంలో కొట్టుమిట్టాడుతున్నారు.

సమాన వేతనం చెల్లించాలి



ప్రభుత్వ కళాశాలల్లో రెగ్యులర్, కాంట్రాక్ట్ లెక్చరర్లతో సమానంగా గెస్ట్ లెక్చరర్లు పనిచేస్తున్నారు. ఒకే చోట, ఒకే పని చేస్తున్నా వేతనాల్లో వ్యత్యాసం ఉంది. పైగా ఉద్యోగభద్రత లేక అభద్రతా భావంతో విధులు నిర్వహిస్తున్నాం. ప్రభుత్వం వెంటనే సమానపనికి సమాన వేతనం చెల్లించాలి.

– ఎస్.లోకారెడ్డి, గెస్ట్‌లెక్చరర్, వనపర్తి

నెలనెలా వేతనాలు చెల్లించాలి



గెస్ట్ లెక్చరర్లకు కనీసం విద్యావలంటీర్లకు ఇచ్చే వేతనం కూడా ఇవ్వడం లేదు. పైగా సెలవులు అధికంగా ఉంటే కనీసం నెలకు 8వేలు కూడా వేతనం రాని పరిస్థితి ఉంది. అవికూడా నెలల తరబడి ఇవ్వడం లేదు. ప్రభుత్వం ప్రతినెలా వేతనాలు చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలి.

– గౌతమ్‌కుమార్, గెస్ట్ లెక్చరర్, ఆత్మకూర్

ఉద్యోగ భద్రత ప్రభుత్వమే నిర్ణయించాలి



వనపర్తి డీఐఈఓ కార్యాలయం పరిధిలోని మూడు జిల్లాల్లో మొత్తం 85మంది గెస్ట్ లెక్చరర్లు విధులు నిర్వహిస్తున్నారు. విధుల నిర్వహణ పూర్తిగా ప్రభుత్వ నిర్ణయం ప్రకారం కొనసాగుతోంది. ప్రస్తుతం కాంట్రాక్ట్, గెస్ట్ లెక్చరర్ల వేతనాల కోసం బడ్జెట్ కూడా మంజూరయ్యింది. ఉద్యోగ భద్రత, వేతనాల పెంపు ప్రభుత్వంపైనే ఆధారపడి ఉంటుంది.

– సింహయ్య, డీఐఈఓ, వనపర్తి

'మూడేళ్లలో చేసిందేమీ లేదు'

దేవరకద్ర: తెలంగాణ వచ్చి మూడేళ్లు అవుతున్నా రైతులకు అదనంగా ఒక ఎకరాకు కూడా సాగునీరందించలేక పోయారని మాజీ ఎమ్మెల్యేలు దయాకర్‌రెడ్డి, సీతమ్మ ఆరోపించారు. ఆదివారం సాయంత్రం దేవరకద్ర ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కోయిల్‌సాగర్‌లో తగినంత నీరున్నా పంటలకు నీళ్లు వదలడంలేదని ఆరోపించారు. రైతు సంఘాలు, సాగునీటి సంఘాల సమావేశాలు ఎక్కడ నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు.

నేటి ధర్నాకు తరలిరండి

సాగునీటి వనరుల కోసం, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం సోమవారం దేవరకద్రలో జరిగే ధర్నాకు రైతాంగం తరలిరావాలని వారు కోరారు. రైతులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఆది హన్మంతరెడ్డి, రంగయ్యగౌడ్, గోవర్ధన్‌రెడ్డి, ఎక్బాల్‌పాష, హన్మంతరెడ్డి పాల్గొన్నారు.

తీవ్ర సంక్షోభంలో వ్యవసాయం

ప్రొఫెసర్ నాగేశ్వర్



మాట్లాడుతున్న ప్రొఫెసర్ నాగేశ్వర్

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): వ్యవసాయ రంగం దేశ వ్యాప్తంగా తీవ్ర సంక్షోభంలో ఉందని ప్రొఫెసర్ నాగేశ్వర్ అన్నారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అంబేద్కర్ కళాభవన్‌లో రాష్ట్రస్థాయి రైతు సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటకు గిట్టుబాటు ధర లేక, నాసిరకం విత్తనాలతో రైతులు నష్టాల పాలవుతున్నారని అన్నారు. రసాయన ఎరువు, పురుగుల మందు వాడటం వల్ల కూడా నష్టం వాటిల్లుతోందన్నారు. వ్యవసాయం అనుకున్న స్థాయిలో మేలు చేయకపోవడం వల్ల రైతులు చిల్లర వ్యాపారులుగా, వ్యవసాయ కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం ఉన్న ఊళ్లను వదిలి వలసల బాట పడుతున్నారని, ఆత్మహత్యలు రోజు రోజుకుపెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. దేశ వ్యాప్తంగా 49శాతం ప్రజలు వ్యవసాయం రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, అలాంటి రంగం నేడు కుదేలవుతుందని అన్నారు. వ్యవసాయాన్ని రక్షించేందుకు సమగ్రమైన ప్రణాళికలను రూపొందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. వ్యవసాయరం అనుబంధ రంగాలైన కోళ్ల పరిశ్రమ, గొర్రెలు, బర్రెలు, పండ్ల పరిశ్రమలు అభివృద్ధి కావాల్సిన అవసరం ఉందన్నారు. పాలకులకు రాజకీయ చిత్తశుద్ధి లేక ఆచరణ అమలు జరగడం లేదన్నారు. కార్యక్రమంలో అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు జంగంరెడ్డి, సాగర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, నాయకులు వెంకట్రాంరెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, అంనంతరెడ్డి, జబ్బార్, అంజిలయ్య పాల్గొన్నారు.

రెడ్డి కులస్తులు రాజకీయంగా ఎదగాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ: రెడ్డికులస్తులు రాజకీయంగా ఎదగాలని, ప్రభుత్వం సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండలంలోని తోడేటి చెన్నారెడ్డి గార్డెన్‌లో తాలూకా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అధ్యక్షతన ఆదివారం కల్వకుర్తి తాలూకా రెడ్డి సేవా సమితి సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన వారు మాట్లాడారు. రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రెడ్డి సేవా సమితి భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి రూ.10లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కల్యాణలక్ష్మి పథకం పేద రెడ్డి కులస్తులకు అందేలా ప్రభుత్వం జీఓను విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి సేవా సంఘం నాయకులు సత్యనారాయణ, నాగర్‌కర్నూల్ జిల్లా నాయకులు నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విజితారెడ్డి, ఎంపీపీ రామేశ్వరమ్మ, ఆయా మండలాల, గ్రామాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

తండాలను పంచాయతీలుగా ప్రకటించాలి

లంబాడీ సేన రాష్ట్ర అధ్యక్షుడు రామునాయక్



మాట్లాడుతున్న రామునాయక్

మహబూబ్‌నగర్ రూరల్ : సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్‌లతో పాటు తండాలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా ప్రకటించాలని లంబాడీ సేన రాష్ట్ర అధ్యక్షుడు రామునాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తండాలను పంచాయతీలుగా మారుస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడచినా ఆ ఊసే ఎత్తడం లేదని అన్నారు. ఆగస్టు 15న ప్రభుత్వం ప్రకటించిన లక్ష ఉద్యోగాలు గిరిజనులకు రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తండాలను గ్రామపంచాయతీలుగా జనాభా ప్రకారం ఒక గ్రామపంచాయతీకి కోటి రూపాయల నుండి రూ.ఐదుకోట్ల వరకు ప్రత్యేక నిధులతో కూడిన రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ప్రకటించాలని అన్నారు. గిరిజనులకు ఉపాధి అయిన నాటు సారా అమ్మకాలను ప్రభుత్వం నిషేధించడం జరిగిందని, కానీ లంబాడీలకు ఇప్పటివరకు ఉపాధి అవకాశాలు చూపించకపోవడం బాధాకరమని అన్నారు. సారా నిషేధం కింద పీడీ యాక్టు కేసు పెట్టి అరెస్టు చేసిన వారికి ఉపాధి కింద ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలపై సచివాలయాన్ని ముట్టడించేందుకు కూడా ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. సమావేశంలో నాయకులు గణేష్‌నాయక్, కిషోర్ నాయక్, శ్రీనునాయక్, రవి రాథోడ్, రాజు నాయక్, గోపాల్‌నాయక్, శంకర్‌నాయక్, చందూలాల్‌నాయక్, విక్రమ్‌నాయక్, సుదర్శన్ నాయక్ పాల్గొన్నారు.

పేద రెడ్డి కులస్తులకు రిజర్వేషన్ కల్పించాలి



సమావేశమైన రెడ్డి కులస్తులు

బాలానగర్: ఆర్థిక స్తోమత ఆధారంగా రెడ్డీ కులస్తులకు కూడా అన్నిరంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని రెడ్డి జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెద్దాయపల్లిలో రెడ్డి జాగృతి బాలానగర్, రాజాపూర్ మండలాల రెడ్డి కులస్తుల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. రెడ్డిజాగృతి భవనం కోసం బాలానగర్‌లో స్థలాన్ని దానంచేసిన సాధు వెంకట్‌రెడ్డిని సన్మానించారు. ఆ తర్వాత బాలానగర్, రాజాపూర్ మండలాల ఉమ్మడి కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొత్తకాపు వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పురుషోత్తంరెడ్డి, ఉపాధ్యక్షులుగా అనంతరెడ్డి, నరెందర్‌రెడ్డి, మహిపాల్ రెడ్డి, చెన్నారెడ్డి, కార్యదర్శులుగా కొత్తకాపు నాగిరెడ్డి, శేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నరెందరరెడ్డి, గౌతంరెడ్డి, కోశాధికారిగా గోపికాంత్‌రెడ్డి, ఎన్ఆర్ఐ ప్రతినిధిగా రాజేశ్వర్‌రెడ్డిని నియమించారు.

కాంట్రాక్టర్ల లబ్ధి కోసమే

'పాలమూరు' పథకం

• ఇది సాంకేతికంగా సాధ్యంకాదు
• కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జైపాల్‌రెడ్డి

నారాయణపేట రూరల్‌: కాంగ్రెస్‌ ప్రభుత్వంలో నిర్మించిన ఇరిగేషన్‌ ప్రాజెక్టులను పక్కకు నెట్టి సాంకేతికంగా సాధ్యపడని పాలమూర్‌ –రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్‌ రూపొందించడం వెనక కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చడం ఉందని కేంద్ర మాజీమంత్రి జైపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం నారాయణపేటలోని కాంగ్రెస్‌ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ సరాఫ్‌కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో అప్రజాస్వామిక ప్రభుత్వం రాజ్యమేలుతుందని అన్నారు. ప్రతిపక్షాల సంప్రదింపులు లేకుండా సీఎం కేసీఆర్‌ నిరంకుశపాలన చేస్తున్నారని దుయ్యపట్టారు. కేంద్రం ఇచ్చిన జీఓ నెం.69ద్వారా నారాయణపేట, మక్తల్‌, కొడంగల్‌కు నీళ్ల ఇవ్వకుండా శ్రీశైలం ప్రాజెక్టు నుంచి అందిస్తామని ప్రణాళికలు రూపొందించడం వెనక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ల కోసం టీఆర్‌ఎస్‌ ప్రభుత్వం పనిచేస్తుందని వాపోయారు. దిండి ప్రాజెక్టులో 2టీఎంసీ నీళ్లు ఉంటే వాటిని దారి మళ్లించాలనే నిర్ణయం సరికాదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు పూర్తి చేయడంలో కేసీఆర్‌ పూర్తిగా విఫలమయ్యాడని, దళితులకు 3ఎకరాల భూమి, మైనార్టీలకు 12శాతం, లంబాడాల రిజర్వేషన్లు చేస్తానని బాధ్యతలేని హామీలతో కలం వెల్లదీస్తున్నాడని విమర్శించారు. రైతులకు రుణమాఫీ చేస్తానని నాలుగేళ్ల విడతల వారిగా ఇచ్చిన డబ్బు వడ్డీలకే సరిపోయిందని, కొత్త అప్పులు పుట్టక రైతన్నలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పార్టీకి పూర్వవైభవం తెద్దాం

కార్యకర్తలు సమైక్యంగా ఉండి పార్టీకి తిరిగి పూర్వవైభవం తీసుకు వచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. విభేదాలు వీడి సమైక్యంగా ఉండాలని సూచించారు. అనంతరం స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఏర్పాటు చేసిన గణనాధుడికి ప్రత్యేక పూజలు చేశారు. మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించడం అభినందనీయమన్నారు.

న్యాయం చేయాలని కోరడం తప్పా?



మాట్లాడుతున్న మల్లు రవి, తదితరులు

జడ్చర్ల: ముంపు బాధితులకు, భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని డిమాండ్‌ చేస్తే తాము ప్రాజెక్టులను అడ్డుకుంటున్నామంటూ మంత్రులు, అధికార పార్టీ నేతలు తమను బద్నామ్‌ చేస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. ఆదివారం ఆయన వల్లూరు గ్రామంలో పర్యటించారు. ఈసందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ఉదండాపూర్‌ రిజర్వాయర్‌ సామర్థ్యాన్ని తగ్గించి వల్లూరు, ఉదండాపూర్‌ గ్రామాలను ముంపు నుంచి కాపాడాలని, అదేవిధంగా భూములు కోల్పోతున్న రైతులకు 2013చట్టం ప్రకారంగా పరిహారం అందించాలని డిమాండ్‌ చేశారు. ఉండాపూర్‌ రైతుల సమస్యలు విన్నవించేందుకు కేవలం 5నిమిషాలు సీఎం కేసీఆర్‌, నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు సమయం ఇవ్వాలని కోరితే ఇంతవరకు స్పందన లేదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు అపాయింట్‌మెంట్‌ ఇవ్వకపోవడం తగదన్నారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్‌ స్పందించి రైతుల సమస్యలు వినేందుకు అనుమతించాలన్నారు.

నేడు మహాధర్నా

ఉదండాపూర్‌ రైతుల సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్‌తో సోమవారం జడ్చర్ల తహసీల్దార్‌ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహిస్తున్నట్లు మల్లు రవి తెలిపారు. కార్యక్రమంలో వల్లూరు సర్పంచ్‌ విజయలక్ష్మి, డీసీసీ అధికార ప్రతినిధి నిత్యానందం, ఎంపీటీసీ సభ్యులు బాలవర్ధన్‌గౌడ్‌, నాయకులు ఆంజనేయులు, మినాజ్‌, ఖయూమ్‌, నర్సింహ పాల్గొన్నారు.

'భవిష్యత్‌ అంతా బీజేపీదే'



బీజేపీలో చేరుతున్న పేరి వెంకట్‌రెడ్డి

మహబూబ్‌నగర్‌ న్యూటౌన్‌: రాష్ట్రంలో భవిష్యత్‌ అంతా బీజేపీదే అని, రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటాయని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగూరావు నామాజీ అన్నారు. పీఆర్టీయూ రాష్ట్ర మాజీఅధ్యక్షుడు పేరి వెంకట్‌రెడ్డి ఆదివారం పార్టీలో చేరారు. ఆయనకు నాగూరావు నామాజీ, పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి బీజేపీ సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, పడాకుల బాల్‌రాజ్‌, నింగిరెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్‌ కార్మికుల పక్షాన పోరాడతాం

అచ్చంపేట రూరల్‌: విద్యుత్‌ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు వారి పక్షాన పోరాడతామని 1104ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు రాంచందర్‌నాయక్‌ అన్నారు. ఆదివారం అచ్చంపేటలో విద్యుత్‌ కార్మికులు బైక్‌ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు విద్యుత్‌ కార్మికులను పట్టించుకోలేదన్నారు. ఎన్నికలను నిర్వహించకుండా తప్పించుకున్నారన్నారు. సెప్టెంబర్‌ 9న 1104ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించనున్నామన్నారు. ప్రతి కార్మికుడు మద్దతుగా ఉండాలని కోరారు. డివిజన్‌ అధ్యక్షుడు వీరయ్య, ప్రధాన కార్యదర్శి సత్యాచారి, నాయకులు చందర్‌లాల్‌, బాలకిష్టయ్య, తిర్పతయ్య, రాజు, చందు, లక్ష్మణ్‌, శంకర్‌జీ, గణేష్‌, సూర్యం పాల్గొన్నారు.

4వ లిఫ్ట్‌ ద్వారా సాగునీరందించాలి

కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి



మాట్లాడుతున్న ఎడ్మకిష్టారెడ్డి

వెల్దండ: కల్వకుర్తి ఎత్తిపోతల పథకం నాల్గవ లిఫ్ట్‌ నిర్మాణం చేపట్టి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి డిమాండ్‌ చేశారు. ఆదివారం వెల్దండలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిష్టారెడ్డి మాట్లాడుతూ పాలమూరు–రంగారెడ్డి పథకంలో నార్లాపూర్‌, డిండి పేరిట నల్లగొండ జిల్లాకు నీటి తరలింపును ఆపాలని అన్నారు. నిర్మాణ దశలో ఉన్న ప్రాజెక్టు పథకాలను పూర్తి చేయాలన్నారు. తీవ్ర కరువుతో రైతులు అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ప్రాజెక్టులను పూర్తి చేయాలనే డిమాండ్‌తో ఈనెల 28న కల్వకుర్తి ఆర్డీ కార్యాలయం ఎదుట అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టే ధర్నాకు ప్రభుత్వంపై పోరాటం చేయడానికి రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక జిల్లా అధ్యక్షులు వెంకట్‌గౌడ్‌, అఖిలపక్షం నాయకులు బాలస్వామిగౌడ్‌, శేఖర్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, బాలస్వామి, వజ్రలింగం, లక్ష్మణ్‌, జంగయ్యగౌడ, చిందం కృష్ణయ్య, విజేందర్‌రెడ్డి, నారాయణ, పర్వత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జనార్దన్‌, రామస్వామి ఉన్నారు.

'నీళ్ల విషయంలో టీఆర్‌ఎస్‌ది దుష్ట పన్నాగం'



మదనాపురం : మాట్లాడుతున్న దయాకర్‌రెడ్డి

కొత్తకోట/మదనాపురం: ఉమ్మడి పాలమూర్‌ జిల్లాలో సింహభాగం రైతులకు అన్యాయం జరుగుతుందని, టీఆర్‌ఎస్‌ ప్రభుత్వం నీళ్ల విషయంలో దుష్ట పన్నాగం పన్నిందని టీడీపీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి అన్నారు. కొత్తకోట, మదనాపురంలో ఆదివారం వేర్వేరుగా జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. అన్ని ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యాన 14నియోజకవర్గాల్లో సోమవారం చేపడుతున్న ప్రజా ఉద్యమంలో బీజేపీ నేతలు సైతం కలిసి రావాలని కోరారు. ఇతర జిల్లాల ప్రయోజనం కోసం ప్రభుత్వం పాలమూరుకు అన్యాయం చేస్తున్నదని విమర్శించారు. జూరాల కింద సింహభాగమైన దేవరకద్ర, మక్తల్‌, నారాయణపేట, పెబ్బేరు మండలాల రైతులకు సాగునీరు సరిపోగా మిగిలిన నీటిని ఇతర మండలాలకు వదిలేలా చట్టం తీసుకురావాలని డిమాండ్‌ చేశారు. సాగునీరు లేక పాలమూర్‌లో వలసలు, వలసమరణాలు, రైతాంగ ఆత్మహత్యలు ఎక్కువయ్యాయని అన్నారు. ప్రజా ఆందోళనలు పట్టించుకోకుండా పాలమూర్‌–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పేరు చెప్పి ప్రభుత్వం నారాయణపేట పథకాన్ని ముసేసిందని విమర్శించారు. ఈ సమావేశాల్లో టీడీపీ నాయకులు మేస్త్రీ శ్రీనివాసులు, కొమ్ము భరత్‌భూషన్‌, నాగన్నయాదవ్‌, వాకిటి బాల్‌రాజు, టీ.కే.కురుమన్న, కృష్ణారెడ్డి, మహదేవగౌడ్‌, గఫార్‌, సుల్తాన్‌, బషీర్‌, అంజన్న, అక్కల మహదేవన్‌గౌడ్‌, ఆనిమోని మాసన్న యాదవ్‌, పికె.కుర్మన్న, రాజు, కరుణాకర్‌ యాదవ్‌, నర్సింహ, తిరుపతయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

'పాలమూరు' ఎత్తిపోతలను విభజించాలి



మాట్లాడుతున్న అరుణ

• పాలమూరు తడిసిన తర్వాతే ఇతర ప్రాంతాలకు నీళ్లు
• నీటికోసం, నిర్వాసితుల కోసం నేడు ధర్నా
• గద్వాల ఎమ్మెల్యే డి.కె.అరుణ

సాక్షి, గద్వాల: పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండు భాగాలుగా విభజించాలని గద్వాల ఎమ్మెల్యే డి.కె.అరుణ డిమాండ్‌ చేశారు. ఆదివారం గద్వాలలోని డి.కె.బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నీళ్ల కోసం, నిర్వాసితుల కోసం అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం అన్ని నియోజకవర్గాలలో ధర్నాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గద్వాలలో నిర్వహించే ధర్నా కార్యక్రమానికి రైతులు, ప్రజలు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం స్థలం మార్పి 69జీఓను అమలు పర్చకుండా, రైతాంగానికి చేసిన నష్టాన్ని నివారించడానికి సాధించుకున్న ఉత్తర్వుల మేరకు జూరాల ప్రాజెక్టు నుంచి పాలమూరు ఎత్తిపోతల పథకం ఫేజ్–1గా చేపట్టాలని, ఫేజ్–1నుంచి నుంచి మక్తల్‌, కొడంగల్‌, నారాయణపేట, మహబూబ్‌నగర్‌ తదితర ప్రాంతాలకు నీరందించాలని డిమాండ్‌ చేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం స్థలం మార్చి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి చేపట్టిన భాగాన్ని ఫేజ్–2గా కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగం చేసి భూముల ముంపు నివారించి రైతాంగాన్ని కాపాడాలని డిమాండ్‌ చేశారు. ఫేజ్–2 నుంచి అచ్చంపేట, నాగర్‌కర్నూల్‌, కల్వకుర్తి, జడ్చర్ల, కొల్లాపూర్‌, వనపర్తి తదితర ప్రాంతాలకు సాగునీరందించే విధంగా డిజైన్‌ మార్చాలని అన్నారు. నార్లాపూర్‌ నుంచి డిండి పేరిట నీరు తరలించే పథకాన్ని వెంటనే ఆపాలని, డిండికి ఎస్‌ఎల్‌బీసీ నుంచి నీళ్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ కృష్ణవేణి, కాంగ్రెస్‌ జిల్లా నాయకులు పటేల్‌ ప్రభాకర్‌రెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి, వెంకట్రాములు, రామాంజనేయులు పాల్గొన్నారు.

వెండితెర



నాగర్‌కర్నూల్‌లో

రవి: జయ జానకి నాయక
రామకృష్ణ:నేనే రాజు నేనే మంత్రి
రమణ: లై

లడ్డూ వేలం రూ.51,116

నాగర్‌కర్నూల్‌రూరల్: మండల పరిధిలోని తూడుకుర్తి ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద ఆదివారం లడ్డూ వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన బండారు భాస్కర్‌రెడ్డి రూ.51,116 పాటపాడి దక్కించుకోగా మరో లడ్డూను రంగారావు రూ.5వేలు పాట పాడి సొంతం చేసుకున్నారు. ఏటా ఈ వినాయకుడి వద్ద ప్రసాదంగా ఉంచిన లడ్డూను గ్రామస్తులు వేలం వేస్తారు.



వేలంలో దక్కించుకున్న లడ్డూతో బండారు భాస్కర్‌రెడ్డి

Zone Guide

నేడు వీఆర్వోల సమావేశం

తెలకపల్లి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వీఆర్వోలకు సమావేశం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రాంచంద్రయ్య తెలిపారు. భూ వివరాలు, బైనామా, ఆర్వోఆర్, పహాణీ, సాదా బైనామా తదితర వివరాలను సేకరిస్తున్నామని, వాటిపై వీఆర్వోలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో ఇతరత్రా భూములను గ్రామస్తుల ద్వారా గుర్తించి కంప్యూటరీకరణ చేస్తున్నామన్నారు. అన్ని గ్రామాల వీఆర్వోలు సమావేశానికి విధిగా హాజరుకావాలని కోరారు.

డయల్ యువర్ డీఎం

కందనూలు: నాగర్‌కర్నూల్ ఆర్టీసీ డిపో పరిధిలో బస్సుల రాకపోకలు, సమయాలకు సంబంధించిన సమస్యలు ఉన్నట్లయితే డిపో మేనేజర్‌తో నేరుగా మాట్లాడేందుకు 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో చెప్పారు. సోమవారం ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు అందుబాటులో ఉంటున్నట్లు చెప్పారు. సెల్ నెం: 9959226288కు ఫోన్ చేయాలి.

ఏకదంతం.. మహాకాయం

కందనూలు: పార్వతీ తనయుడు బొజ్జగణపయ్యకు పట్టణంలోని వివిధ మండపాల వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆదివారం పూజలు నిర్వహించారు. పట్టణంలోని వ్యవసాయం మార్కెట్ యార్డులో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో, రామ్‌నగర్‌లో ఫ్రెండ్స్ యూత్, సంతబజార్‌లో యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీనగర్‌కాలనీలో, బీఎస్‌ఎన్‌ఎల్ దగ్గర వివేకానంద యువక బృందం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కాలనీలలో ఏర్పాటు చేసిన మండపాల వద్ద ఏకదంతుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గణపతి తీర్థప్రసాదాలు నిర్వాహకులు, భక్తులకు ఇచ్చారు.

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయకుడి మందిరాల్లో భక్తిశ్రద్ధలతో రెండో రోజు పూజలు కొనసాగుతున్నాయి. ఆయా గ్రామాల్లోని యువకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆయా కుల సంఘాల నేతలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన మండపాల వద్ద పూజా కార్యక్రమాలు మార్మోగుతున్నాయి. వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని వినాయకుడికి ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తున్నారు.

తిమ్మాజిపేట: మండలంలోని వివిధ గ్రామాలలో గణనాథులు ఘనంగా పుజలందుకుంటున్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 150 వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. అందంగా తయారు చేసిన మండపాల్లో వినాయకులు కొలువుదీరారు. వినాయకులను ప్రతిష్ఠించి ఆదివారానికి మూడవరోజు కావడంతో పూజలు చేయడానికి ఆయా మండపాల వద్ద ప్రజాప్రతినిధులు క్యూ కట్టారు. ప్రజలు ఇళ్లలోనూ చిన్నచిన్న వినాయకులను ప్రతిష్ఠించి పూజలు చేస్తున్నారు. మండలకేంద్రంలోని రచ్చబండపై వినాయకుడిని అందంగా అలంకరించారు.



కందనూలు: సంతబజారులో పూజలు చేస్తున్న భక్తులు



కందనూలు: ఎర్రగడ్డలో పూజలు చేస్తున్న భక్తులు

నిమజ్జనానికి తరలిన గణనాథుడు

తెలకపల్లి: మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో భక్త బృందాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాల్లో కొలువుదీరిన గణనాథులకు పూజా కార్యక్రమాలు కొనసాగాయి. గణనాథులను కొలవడం వల్ల సిరిసంపదలు, పాడిపంటలు పండి అందరూ సుఖశాంతులతో ఉంటారని పూజారులు నాగభూషణయ్య, శ్రీకాంత్‌శర్మ అవగాహన కల్పించారు. మండల కేంద్రంలో ఆటాపాటలతో ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు.



తిమాజిపేటలో సర్పంచ్ కవిత, దంపతులు



తాడూరులో..



ఉయ్యాలవాడలో..



తెలకపల్లిలో నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథుడు

ఇంటర్వ్యూ

'సీ గ్రేడ్' విద్యార్థులపై ప్రత్యేక దృష్టి



– జయశ్రీ, ఎంఈఓ



నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి సీగ్రేడ్‌లో ఉన్నవారిపై ప్రత్యేక దృష్టిసారించనున్నట్లు ఎంఈఓ జయశ్రీ అన్నారు. ఆదివారం ఆమె 'సాక్షి'తో మాట్లాడారు.

ప్రశ్న: మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు ఎన్ని, ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి ఎంత మంది ఉపాధ్యాయులు విద్యనందిస్తున్నారు.

జ: మండలంలో 38 పీఎస్‌లుండగా.. 2,627 విద్యార్థులకు 111మంది ఉపాధ్యాయులు, 10యూపీఎస్‌లుండగా 1,458విద్యార్థులకు 60మంది ఉపాధ్యాయులు, 11 జెడ్పీహెచ్‌ఎస్‌లుండగా.. 4,304 విద్యార్థులకు 135మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.

ప్రశ్న: నాణ్యమైన విద్య అందించేందుకు తీసుకుంటున్న చర్యలేంటి?

జ: అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రైవేట్‌కు దీటుగా విద్య అందించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాం. ఉపాధ్యాయులకు విడివిడిగా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం.

ప్రశ్న: శిక్షణలు, ఎప్పుడెప్పుడు నిర్వహిస్తున్నారు.?

జ: ఈ నెల 30నాటికి ప్రతి తరగతి గదిలో తోటి విద్యార్థులో సహా అందరూ సమాన పాఠ్యాంశ సామర్థ్యాలు కలిగి ఉండేలా శిక్షణ ఇవ్వనున్నాం. ఏబీసీ గ్రేడ్‌లుగా విభజించి సీగ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాం.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

తెలకపల్లి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రాంచంద్రయ్య ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా గ్రామాల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తాడూరు: మండల రెవెన్యూ కార్యాలయ ఆవరణలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి అధికారులు విధిగా హాజరు కావాలని తహసీల్దార్ డి.చంద్రశేఖర్ ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ఉదయం పదిన్నర నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని, అన్ని శాఖల అధికారులు హాజరై ఆయా గ్రామాల ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.

అగ్రి ఇన్‌పుట్ డీలర్లకు ఒక రోజు శిక్షణ

కందనూలు: కూరగాయల నారు పెంపకం, సేంద్రియ కూరగాల సాగు వంటి అంశాలపై దేశి ప్రోగ్రాం 2016–17 సంవత్సరానికిగాను డా.ఎ శంకర్ ఆధ్వర్యంలో అగ్రి ఇన్‌పుట్ డీలర్లకు ఆదివారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బిజినేపల్లి మండలం పాలెంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో డీలర్స్‌కు వ్యవసాయంలో సేంద్రియ పద్ధతులతో వ్యవసాయం చేయడంలో పలు అంశాలను డీలర్లకు వివరించారు. కూరగాయల నారు పెంపకంలో పాటించాల్సిన మెళకువలు వివరించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.జగన్‌మోహన్‌రెడ్డి, దేశి పోగ్రామ్ ప్రతినిధులు శివరాజప్ప, బీన్ రాజ్, ఫోరం మేనేజర్ రామకృష్ణ, అగ్రి ఇన్‌పుట్ డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.

కారెమ్మతల్లి బోనాల ఆడియో, వీడియో సీడీ ఆవిష్కరణ



సీడీని విడుదల చేస్తున్న ఫ్రెండ్స్ యూత్, గ్రామస్తులు

కందనూలు: బిజినేపల్లి మండల పరిధిలోని గుండ్లనర్వ గ్రామంలో ఆదివారం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో కారెమ్మ తల్లి బోనాల ఆడియో, వీడియో సీడీని గ్రామస్తుల మధ్య వైభవంగా ఆవిష్కరించారు. యూత్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ.. ఏటా అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు గ్రామంలో జరుగుతన్నాయన్నారు. అలా జరిగిన పలు సందర్భాలలో చిత్రీకరించిన ఆడియో, వీడియో సీడీలను గ్రామస్తుల మధ్య విడుదల చేయడం సంతోషంగా ఉందని యూత్ క్లబ్ సభ్యులు తెలిపారు. వచ్చేనెల 1న శుక్రవారం గ్రామంలోని ఎస్సీకాలనీలో జరిగే కారెమ్మతల్లి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నటీనటులు నిర్మాత, డైరెక్టర్ ఆర్ శ్రీశైలం, కె శివనాగులు, బతుకమ్మ పాట ఫేం శంకర్‌బాబు, బాలస్వామి, శివకృష్ణ, అంజి, నాగేంద్రబాబు, రవి, రఘు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సోమవారం |
ఆగస్టు | 28 | 2017

Portal Updates:
www.sakshieducation.com
➔ IBPS PO & RRBs Officers Material and Online Practice Tests
➔ IB ACIO Success tips, Material, Solved Papers & Online Tests
➔ UPSC: CDS Exam (II) 2016 Final Result Released

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు





మాదిరి ప్రశ్నలు

1. న్యూమూర్ దీవులు ఏ ప్రాంతంలో ఉన్నాయి?
1) మన్నార్ సింధుశాఖ
2) చిలకా సరస్సు
3) గంగా–బ్రహ్మపుత్ర డెల్టా
4) గోదావరి డెల్టా

2. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) ఫిరం దీవులు – కథియవార్ తీరం
2) నొరా దీవులు – కచ్ తీరం
3) ఆలియా బెట్ దీవులు – నర్మద, తపతి ముఖద్వారం
4) ఎలిఫెంటా – కొచ్చిన్ తీరం

3. 'బాలాసోర్' దీవి ఏ ప్రాంతంలో ఉంది?
1) చిలక సరస్సు 2) కొల్లేరు సరస్సు
3) పులికాట్ సరస్సు
4) మన్నార్ సింధుశాఖ

4. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
i) వైఫిన్ a) మన్నార్ సింధుశాఖ
ii) సాగర్ b) కథియవార్ తీరం
iii) పాంబన్ c) కొచ్చిన్ తీరం
iv) బైసాలా d) గంగాడెల్టా
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-c, ii-d, iii-a, iv-b
3) i-b, ii-d, iii-a, iv-c
4) i-c, ii-a, iii-d, iv-b

5. 'అబ్దుల్ కలాం దీవి' ఏ రాష్ట్రంలో ఉంది?
1) తమిళనాడు 2) కేరళ
3) గుజరాత్ 4) ఒడిశా

6. 'కరంజ' దీవి ఏ రాష్ట్రంలో ఉంది?
1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
3) మహారాష్ట్ర 4) కర్ణాటక

7. కింది వాటిలో సరికానిది ఏది?
1) వైడా, డయ్యు దీవులు కచ్ తీరంలో ఉన్నాయి
2) సాల్‌సెట్టి దీవులు కథియవార్ తీరంలో ఉన్నాయి
3) సాగర్ దీవులు పశ్చిమ బెంగాల్‌లో ఉన్నాయి
4) క్రొకడైల్ దీవులు మన్నార్ సింధు శాఖలో ఉన్నాయి

8. 8° చానల్ ఏ దీవి ద్వారా వెళుతోంది?
1) మినికాయ్ దీవి 2) సుహేలి దీవి
3) న్యూమూర్ దీవి 4) పాంబన్ దీవి

9. కింది వాటిలో సరికానిది ఏది?
1) 'డంకన్ పాసేజ్' అనేది దక్షిణ అండమాన్, లిటిల్ అండమాన్ దీవుల మధ్య ఉంది
2) సుహేలి దీవికి, మినికాయ్ దీవులకు మధ్య 9° చానల్ ఉంది
3) కోకో దీవికి, అండమాన్ దీవులకు మధ్య 'కోకో చానల్' ఉంది
4) అమీన్ దీవులు గుజరాత్ రాష్ట్రంలో ఉన్నాయి

10. 'మాజులీ' దీవి ఏ నది మూలంగా ఏర్పడింది?
1) గంగా 2) కృష్ణా
3) సింధూ 4) బ్రహ్మపుత్ర

11. 'గల్ఫ్ ఆఫ్ మన్నార్' ఎక్కడ ఉంది?
1) గుజరాత్‌కు పశ్చిమం వైపు
2) తమిళనాడుకు తూర్పు వైపు
3) పశ్చిమబెంగాల్‌కు ఉత్తరం వైపు
4) ముంబైకి దక్షిణం వైపు

12. మినికాయ్, మాల్దీవులను వేరు చేసే జల మార్గం ఏది?
1) 9° జలమార్గం 2) 8° జలమార్గం
3) కోకస్ జలమార్గం
4) సెయింట్ జార్జెస్ జలమార్గం

13. మినికాయ్ దీవి ఏ ప్రాంతంలో ఉంది?
1) అండమాన్ 2) నికోబార్
3) లక్షదీవులు 4) మన్నార్ సింధుశాఖ

14. కింది వాటిలో భారత్, శ్రీలంక మధ్య ఉన్న ద్వీపాలు ఏవి?
1) ఎలిఫెంటా 2) నికోబార్
3) రామేశ్వరం 4) సాల్సెట్టి

15. కింది వాటిలో సరైంది ఏది?
1) లక్షదీవులు 'ప్రవాళ భిత్తిక'లతో ఏర్పడ్డాయి
2) లక్షదీవుల మొత్తం విస్తీర్ణం 32 చ.కి.మీ.
3) లక్షదీవుల్లో అతి పెద్ద దీవి 'కచ్చల్' దీవి
4) లక్షదీవుల్లో జనాభా లేని దీవి – పిట్లీ

16. పాంబన్ దీవి ఏ రెండు దేశాల మధ్య ఉంది?
1) భారత్, పాకిస్తాన్
2) భారత్, శ్రీలంక 3) భారత్, బంగ్లాదేశ్
4) భారత్, మయన్మార్

17. 'కపిలధార' జలపాతం ఏ నదిపై ఉంది?
1) నర్మద 2) తపతి
3) కృష్ణా 4) ఇంద్రావతి

18. దేశంలోని జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) పైకారా జలపాతం – కావేరి నది
2) కుంతాల జలపాతం – కడెం నది
3) డుడుమా జలపాతం – వంశధార నది
4) చిత్రకూట్ జలపాతం – ఇంద్రావతి నది

19. ధువన్‌ధార జలపాతం ఏ నదిపై ఉంది?
1) మహానది 2) కావేరి
3) కృష్ణా 4) నర్మద

20. జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
జలపాతం నదులు
i) జోగ్ a) సువర్ణరేఖ
ii) యెన్నా b) కావేరి
iii) శివసముద్రం c) కృష్ణా
iv) హుండ్రు d) శరావతి
1) i-d, ii-a, iii-b, iv-c
2) i-d, ii-c, iii-b, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-b, ii-a, iii-d, iv-c

21. హుండ్రు జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) మధ్యప్రదేశ్ 2) బిహార్
3) జార్ఖండ్ 4) కర్ణాటక

22. జలపాతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి సరికానిది ఏది?
1) ధువన్‌ధార – మధ్యప్రదేశ్
2) శివసముద్రం – పశ్చిమ బెంగాల్
3) జొరసొప్పా – కర్ణాటక
4) చిత్రకూట్ – చత్తీస్‌గఢ్

23. 'తలకోన' జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) మహారాష్ట్ర

24. కపిలధార జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) పశ్చిమ బెంగాల్
2) హిమాచల్‌ప్రదేశ్ 3) మధ్యప్రదేశ్
4) కర్ణాటక

25. 'గహిర్మాత' బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
3) మహారాష్ట్ర 4) కేరళ

26. కింది వాటిలో సరికానిది ఏది?
1) మెరీనా బీచ్ – తమిళనాడు
2) మైపాడు బీచ్ – ఆంధ్రప్రదేశ్
3) కోవలం బీచ్ – మహారాష్ట్ర
4) గంగాసాగర్ బీచ్ – పశ్చిమ బెంగాల్

27. దేశంలోని బీచ్‌లు, అవి ఉన్న రాష్ట్రాలను జతపరచండి.
i) అర్జున a) కేరళ
ii) చెరాయ్ b) గోవా
iii) శంకరపూర్ c) గుజరాత్
iv) గోపినాథ్ d) పశ్చిమ బెంగాల్
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-d, ii-a, iii-b, iv-c
3) i-c, ii-a, iii-d, iv-b
4) i-b, ii-a, iii-d, iv-c

28. దిగా బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
1) తమిళనాడు 2) గోవా
3) పశ్చిమ బెంగాల్ 4) కర్ణాటక

29. 'జహు' బీచ్ ఏ రాష్ట్రానికి చెందింది?
1) మహారాష్ట్ర 2) గుజరాత్
3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్

30. 'బారెన్' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
1) అండమాన్ దీవులు
2) నికోబార్ దీవులు
3) లక్షదీవులు 4) మాల్దీవులు

31. 'రాస్' దీవి ఎక్కడ ఉంది?
1) గంగా డెల్టా 2) లక్షదీవులు
3) అండమాన్ దీవులు
4) ముంబైకి దక్షిణంగా

32. 'వీలర్ ఐలాండ్' ఏ రాష్ట్రానికి చెందింది?
1) తమిళనాడు 2) కేరళ
3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్

33. కింది వాటిలో ఏ దీవులను మొదటిసారిగా సూర్యకిరణాలు తాకుతాయి?
1) సుహేళి దీవులు 2) మినికాయ్ దీవి
3) కమొటా దీవి 4) కచ్చల్ దీవులు

34. మహారాష్ట్రలోని తీర ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
1) కొంకణ్‌తీరం 2) కెనరాతీరం
3) మలబార్ తీరం
4) కోరమాండల్ తీరం

35. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కెనరాతీరం – కర్ణాటక
2) మలబార్ తీరం – కేరళ
3) ఉత్కల్‌తీరం – పశ్చిమ బెంగాల్
4) సర్కార్‌తీరం – ఆంధ్రప్రదేశ్

36. 'వంగ తీరం' అని ఏ రాష్ట్ర తీర ప్రాంతాన్ని పిలుస్తారు?
1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
3) గోవా 4) తమిళనాడు

37. తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
3) తమిళనాడు 4) పుదుచ్చేరి

38. కింది వాటిలో సరైన జత ఏది?
1) కళింగ తీరం – ఒడిశా
2) కోరమాండల్ తీరం – తమిళనాడు
3) రాణా ఆఫ్ కచ్ తీరం – గుజరాత్
4) పైవన్నీ సరైనవే

39. 'ఉత్కళ్' తీర మైదానం అని ఏ రాష్ట్ర తీరాన్ని పిలుస్తారు?
1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
3) ఆంధ్రప్రదేశ్ 4) తమిళనాడు

40. దేశంలో ఎన్ని రాష్ట్రాలు తీర ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి?
1) 8 2) 9 3) 10 4) 11

41. దేశంలో అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
3) మహారాష్ట్ర 4) గుజరాత్

42. దేశంలో అతి తక్కువ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
1) కర్ణాటక 2) కేరళ
3) గోవా 4) పశ్చిమ బెంగాల్

43. మనదేశంలో 'లాగూన్'లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
1) గుజరాత్ 2) మహారాష్ట్ర
3) పశ్చిమ బెంగాల్ 4) కేరళ

44. 'ఆలివ్ రిడ్లే' తాబేళ్లకు ప్రసిద్ధి చెందిన చిలక సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) ఒడిశా 2) తమిళనాడు
3) కేరళ 4) గోవా

45. 'సరస్సుల నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) శ్రీనగర్ 2) ఉదయ్‌పూర్
3) జైపూర్ 4) అజ్మీర్

46. భారతదేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఏది?
1) సాంబర్ 2) దాల్
3) లూనార్ 4) ఊలార్

47. భారత్‌లో అతి పొడవైన ఉప్పునీటి సరస్సు ఏది?
1) సాంబార్ 2) చిలకా
3) పులికాట్ 4) పుష్కర్

48. లక్షదీవుల్లో దక్షిణంగా ఉన్న దీవి?
1) రాస్ 2) సుహేళి
3) పిట్లీ 4) మినికాయ్

49. న్యూమూర్ దీవులు ఏ రెండు దేశాల మధ్య వివాదస్పదమైనవి?
1) భారత్, మయన్మార్
2) భారత్, మాల్దీవులు
3) భారత్, బంగ్లాదేశ్
4) భారత్, శ్రీలంక

50. భారతదేశ ప్రాదేశిక జలాల పరిధి ఎంత?
1) 12 నాటికల్ మైళ్లు
2) 120 నాటికల్ మైళ్లు
3) 200 నాటికల్ మైళ్లు 4) 12 కి.మీ.

51. భారతదేశ దక్షిణాగ్ర ప్రాంతమైన 'పిగ్మోలియన్ పాయింట్' లేదా 'ఇందిరా పాయింట్' ఎక్కడ ఉంది?
1) ఉత్తర అండమాన్ దీవులు
2) లిటిల్ అండమాన్ దీవులు
3) గ్రేట్ నికోబార్ దీవులు
4) లక్షదీవులు

52. అండమాన్ నికోబార్ దీవుల రాజధాని 'పోర్టు బ్లెయిర్' ఏ ప్రాంతంలో ఉంది?
1) ఉత్తర అండమాన్
2) మధ్య అండమాన్
3) దక్షిణ అండమాన్
4) కార్ నికోబార్

53. భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి ఏది?
1) గ్రేట్ నికోబార్ 2) కార్ నికోబార్
3) దక్షిణ అండమాన్
4) మధ్య అండమాన్

54. 'నార్కొండం' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
1) మినికాయ్ దీవులు 2) లక్షదీవులు
3) ఉత్తర అండమాన్ 4) గ్రేట్ నికోబార్

సమాధానాలు

1) 3	2) 4	3) 1	4) 2	5) 4
6) 3	7) 2	8) 1	9) 4	10) 4
11) 2	12) 2	13) 3	14) 3	15) 3
16) 2	17) 1	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 1	30) 1
31) 3	32) 3	33) 4	34) 1	35) 3
36) 2	37) 3	38) 4	39) 1	40) 2
41) 4	42) 3	43) 4	44) 1	45) 2
46) 4	47) 2	48) 4	49) 3	50) 1
51) 3	52) 3	53) 1	54) 3	

What price should the dealer..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No.1-5): Data related to the number of visitors in two museums (A&B) during 4 day's.

Days	Museum A		Museum B	
	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors	Number of visitors (male+ female)	% of male visitors out of the number of visitors
Monday	190	30%	480	40%
Tuesday	280	40%	188	50%
Wednesday	350	60%	200	60%
Thursday	400	35%	120	75%

1. In Museum A, on Wednesday 30% of male visitors and 70% of female visitors were from school X. What was the number of visitors (male + female) in Museum A from school X on Wednesday?
a) 161 b) 183 c) 181
d) 153 e) 157

2. The number of visitors (male + female) in Museum A and B increased by 50% and 15% respectively from Thursday to Saturday. If the total number of female visitors in Museum A and B together was equal on Thursday and Saturday, what was the total number of male visitors in Museum A and B together on Saturday?
a) 458 b) 438 c) 442
d) 448 e) 452

3. In Museum B, the ratio of female visitors on Tuesday to Friday was 2:3. If female visitors constituted 50% of the number of visitors (male+female) on Friday, what was the number of visitors (male + female) to Museum B on Friday?
a) 288 b) 296 c) 294
d) 282 e) 276

4. In Museum A, what is the difference between the total number of male visitors on Monday and Tuesday together and that on Wednesday and Thursday together?
a) 183
b) 177
c) 185
d) 187
e) 181

5. What is the average number of male visitors in Museum B on Monday, Wednesday and Thursday?
a) 134 b) 188 c) 185
d) 175 e) 184

Directions (Q.No. 6-10): In each of the following questions two equations I and II are given. You have to solve both the equations and Give answer.
a) If $x > y$ b) If $x \le y$
c) If $x < y$ d) If $x \ge y$
e) $x = y$ or relationship between x and y cannot be established

6. I. $14x^2 + 29x - 18 = 0$
II. $8y^2 - 25y - 28 = 0$

7. I. $6x^2 + 23x - 35 = 0$
II. $7y^2 - 9y - 46 = 0$

8. I. $x^2 = 6889$
$y = \sqrt{7142 - 253}$


IBPS
RRB
Special
Quantitative Aptitude

9. I. $6x - 11y = 132$
II. $8x + 9y = 34$


10. I. $6x^2 - 21x + 18 = 0$
II. $7y^2 - 46y - 21 = 0$

Directions (Q.No. 11 - 15): Study the following pie-charts carefully to answer the questions.

The following pie-charts show the regional distribution of aid from DAC member.



Year 2011



Year 2016

11. If the total aid received by all the countries in 2011 and 2016 was Rs. 740 billion and Rs. 1150 billion respectively, then which group of region show the maximum difference between 2016 and 2011?
a) South and Central Asia
b) Unspecified c) Europe
d) South of Sahara
e) Latin America and Caribbean

12. The aids received by South and Central Asia in 2011 and by South of Sahara in 2016 are Rs. 192.4 billion and Rs. 552 billion respectively. What is the difference between the total aid received by them in 2016 and that in 2011? (in Rs. billion)
a) 780 b) 820
c) 815 d) 860
e) 845

13. If Europe gets Rs. 74 billion aid in 2011, then the amount of aid received by South and Central Asia and East Asia and Pacific together is how much percentage less than that by South of Sahara and Middle East and North Africa together in the same year?
a) 31.12% b) 39.82%
c) 24.28% d) 34.28%
e) 36.78%

14. If the ratio of aids received by Unspecified region in 2011 to that in 2016 is 22 : 23 and the Unspecified regions get Rs. 264.5 billion in 2016 then what is the ratio of the aids received by Latin America and Caribbean in 2011 to that in 2016?
a) 1687 : 4025 b) 1683 : 4031
c) 4031 : 1683 d) 4025 : 1686
e) None of these

15. If Middle East and North Africa get Rs. 148 billion in 2011, then the aids received by Unspecified regions is what percent more than that received by South of Sahara?
a) 33.33% b) 23.33%
c) 16.66% d) 24.68%
e) None of these

Directions (Q.No.16-20): What value should come in place of question mark (?) in the following questions?

16. $8.6 \times 4.5 \times 30.2 = ?$
a) 1168.74 b) 1248.24
c) 1186.74 d) 1824.14
e) None of these

17. $\frac{17}{9}$ of 1638 of $\frac{19}{7}$ of $\frac{27}{13} = ?$
a) 12442 b) 18462
c) 19628 d) 17442
e) None of these

18. $25897 - 2434 + 3246 - 2642 = 7456 + ?$
a) 26421 b) 15211
c) 16611 d) 14211
e) None of these

19. $23^{2.3} \times 23^{2.6} \times 23^{475.2} = 23^{345+?}$
a) 126.1 b) 135.1
c) 145.1 d) 129.1
e) None of these

20. $7\frac{2}{3} + 8\frac{7}{9} + 2\frac{8}{9} + 4\frac{7}{12} = ?$
a) $39\frac{5}{12}$ b) $26\frac{7}{12}$ c) $23\frac{11}{12}$
d) $40\frac{7}{12}$ e) None of these

Key & Solutions

1. Number of (male + female) visitors in Museum A from School X on Wednesday
$= 350 \times \frac{60}{100} \times \frac{30}{100} + 350 \times \frac{40}{100} \times \frac{70}{100}$
= 63 + 98 = 161 ***Ans: a***

2. Total number of visitors in Museum A on Saturday
$= 400 \times \frac{150}{100} = 600$
Total number of visitors in Museum B on Saturday
$= 120 \times \frac{115}{100} = 138$
Now, total number of female visitors in Museum A and B together on Thursday
$= \left(400 \times \frac{65}{100} + 120 \times \frac{25}{100}\right) = 290$
∴Total number of male visitors in Museum A and B together on Saturday = (600 + 138) – 290
= 738 – 290 = 448 ***Ans: d***

3. Number of female visitors on Friday in Museum B = 50% of
$188 \times \frac{3}{2} = \frac{1}{2} \times 188 \times \frac{3}{2} = 47 \times 3 = 141$
Number of (male + female) visitors in Museum B on Friday
∴50% ⇒ 141
∴100% ⇒141×2=282 ***Ans: d***

4. Required difference = (60% of 350 + 35% of 400) – (30% of 190 + 40% of 280) = (210 + 140) – (57 + 112) = 181 ***Ans: e***

5. Required average
$= \frac{40\% \text{ of } 480 + 60\% \text{ of } 200 + 75\% \text{ of } 120}{3}$
$= \frac{192 + 120 + 90}{3} = \frac{402}{3} = 134$
Ans: a

6. $14x^2 - 7x + 36x - 18 = 0$
$(2x-1)(7x + 18) = 0$
$x = \frac{1}{2}, \frac{-18}{7}$
$8y^2 + 32y - 7y - 28 = 0$
$(y + 4)(8y - 7) = 0$
$y = -4, \frac{7}{8}$
Hence relation cannot be established ***Ans: e***

7. $6x^2 + 30x - 7x - 35 = 0$
$(x + 5)(6x - 7) = 0$
$x = -5, \frac{7}{6}$
$7y^2 + 14y - 23y - 46 = 0$
$(y + 2)(7y - 23) = 0$
$y = -2, \frac{23}{7}$
Hence, relation cannot be established ***Ans: e***

8. I. $x^2 = 6889$
∴ $x = \sqrt{6889} = \pm 83$
II. $y = \sqrt{7142 - 253} = \sqrt{6889} = 83$
Hence $x \le y$ ***Ans: b***

9. I. $6x - 11y = 132$ ——— (i)
II. $8x + 9y = 34$ ——— (ii)
Equation (i) × 4 – (ii) × 3 gives
$24x - 44y = 528$
$24x + 27y = 102$
$-71y = 426$ ∴ $y = -6$
Putting the value of y in equation (i), we get $x = 11$
Hence, $x > y$. ***Ans: a***

10. I. $2x^2 - 4x - 3x + 6 = 0$
$(x - 2)(2x - 3) = 0$
$x = 2, \frac{3}{2}$
$7y^2 - 49y + 3y - 21 = 0$
$(y - 7)(7y + 3) = 0$
$y = 7, \frac{-3}{7}$
Hence, relation can't be established ***Ans: e***

11.

Country	2016	2011	Difference
Latin America & caribbean	11.50× 14 = 161	7.4× 8 = 59.2	101.8
Middle East & North Africa	11.50 × 8 = 92	7.4×10 =74	18
Europe	11.50 × 10 = 115	7.4 × 4 =29.6	85.4
Unspecified	11.50 × 23 =264.5	7.4 × 30 =222	42.5
South of Sahara	11.50 × 24 = 276	7.4 × 25 =185	91
South and Central Asia	11.50 × 15 = 172.5	7.4 × 13 96.2	76.3

Hence the maximum difference is Rs. 101.8 billion ***Ans: e***

12. Required difference
$= \frac{552}{24} \times 100 - \frac{192.4}{13} \times 100 =$ Rs. 820
Ans: b

13. Required % =
$= \frac{(25+10) - (13+10)}{(25+10)} \times 100$
$= \frac{35 - 23}{35} \times 100 = 34.28\%$
Ans: d

14. The aids received by Unspecified region in 2011 = Rs. 253 billion
Required Ratio
$= \frac{\frac{253}{30} \times 8}{\frac{264.5}{23} \times 14} \Rightarrow \frac{67.47}{161}$
$\Rightarrow \frac{1686.75}{4025} \Rightarrow \frac{1687}{4025}$ ***Ans: a***

15. $\text{Req.}\% = \frac{30 - 25}{25} \times 100 = 20\%$
Ans: e

16. $8.6 \times 4.5 \times 30.2 = 1168.74$
Ans: a

17. $\frac{17}{9} \times 1638 \times \frac{19}{7} \times \frac{27}{13} = 17442$ ***Ans: d***

18. 25897 – 2434 + 3246 – 2642 = 7456 + ? Or, ? = 24067 – 7456 = 16611 ***Ans: c***

19. 345 + ? = 2.3 + 2.6 + 475.2
? = 135.1 ***Ans: b***

20. $? = (7+8+2+4)\left(\frac{2}{3} + \frac{7}{9} + \frac{8}{9} + \frac{7}{12}\right)$
$= 21 + \left(\frac{24 + 28 + 32 + 21}{36}\right) = 23\frac{11}{12}$
Ans: c

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



కనుక్కోండి

కింద ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



మీకు తెలుసా?



జింకలు పుట్టిన అరగంటకే నడుస్తాయి



డైనోసార్లు భూమ్మీద 150 మిలియన్ సంవత్సరాలు బతికాయి

నాన్నా చెప్పవా?

ఎక్స్‌రే టెలిస్కోపులు దేనికోసం ఉపయోగిస్తారు


కాంతితాలూకు విభిన్న రూపాలలో కేవలం మన కంటికి కనిపించే కాంతి మాత్రమేగాక రేడియో తరంగాలు, సూక్ష్మతరంగాలు, పరారుణ కాంతి, అతినీలలోహిత కాంతి, ఎక్స్–కిరణాల కాంతి, గామా కిరణాల కాంతి ఉన్నాయి. విశ్వంలోని వివిధ ఖగోళ పదార్థాల ధర్మాలను, వాటి ఉష్ణోగ్రతలనుబట్టి వేర్వేరు రకాలకు చెందిన కాంతి వాటి నుంచి ఉద్గారమవుతుంది. ఉదాహరణకు సున్నా డిగ్రీ సెల్సియస్ కన్నా కొన్ని వందల డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతతో ఉండే వస్తువుల నుంచి చాలా తక్కువ శక్తితో కూడిన రేడియో, ఇంకా



మైక్రోవేవ్ కాంతి కణాలు విడుదలవుతుంటాయి. సున్నా డిగ్రీ కన్నా ఎగువన కొన్ని వందల డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే వస్తువులనుంచి ఎక్కువగా పరారుణ కాంతి విడుదలవుతుంటుంది. లక్షలాది డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే ఖగోళ రాశుల నుంచి వెలువడే శక్తి ప్రధానంగా ఎక్స్–రే కిరణాల వంటి వాటి రూపంలో ఉంటుంది. ఉదాహరణకు నక్షత్ర మండలాల్లో చోటుచేసుకునే భారీ విస్ఫోటనాలు, తీవ్రంగా ఉండే అయస్కాంత క్షేత్రాలు, అతి శక్తివంతమైన గురుత్వాకర్షణ క్షేత్రాలు, న్యూట్రాన్ తారలు, కృష్ణ బిలాలు (బ్లాక్ హోల్స్) ఎక్స్–రే కిరణాల వంటి శక్తినే ఎక్కువగా విడుదల చేస్తుంటాయి. అయితే ఈ తరహా కాంతిని మనం మామూలు టెలిస్కోపులతో గ్రహించి, విశ్లేషించడానికి వీలు కాదు. మనకంటికి కనపించే కాంతి దర్పణాలపై పడినప్పుడు పరావర్తనం చెందితే, ఎక్స్–రే కిరణాలు మాత్రం అందులోంచి చొచ్చుకుని ముందుకు సాగిపోతాయి. అందుకని విశ్వంలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఎక్స్ కిరణాలను సేకరించి, ఆయా ఖగోళ పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనేందుకు మామూలు టెలిస్కోపులకు బదులుగా ప్రత్యేకంగా రూపొందించే ఎక్స్–రే టెలిస్కోపులను ఉపయోగిస్తారు.

దారి కనుక్కోండి


మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


mango
onion
ladder
bamboo
peanut
lolipop
compost
apricot




e	u	t	u	n	a	e	p	l
e	e	f	e	z	i	t	r	o
t	j	p	s	j	u	o	e	l
s	r	o	t	s	g	c	d	i
o	k	n	s	j	w	i	d	p
p	a	i	z	o	e	r	a	o
m	w	o	b	f	s	p	l	p
o	e	n	o	g	n	a	m	v
c	c	b	a	m	b	o	o	o

నీడను గుర్తించండి

కింద ఇచ్చిన 5 నీడల్లో పైన ఉన్న డైనోసార్ అసలైన నీడ ఏదో గుర్తించండి



కింద ఇచ్చిన చేప బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



నాగర్‌కర్నూల్ | సోమవారం
ఆగస్టు | 28 | 2017 సాక్షి

నిమజ్జనానికి నీళ్లేవి?

- జిల్లాలో 2500కు పైగా భారీ గణపతులు
- చిరుజల్లులు తప్ప నమోదు కాని భారీ వర్షాలు
- వెలవెలబోతున్న చెరువులు, కుంటలు
- నిమజ్జనం ఎలా అంటూ భక్తుల ఆవేదన

సాక్షి, నాగర్‌కర్నూల్: జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులు ఈసారి బొజ్జ గణపయ్యనూ వదలడం లేదు. మూడు రోజుల క్రితం జిల్లావ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. కొన్ని గ్రామాల్లో సోమవారం నుంచే నిమజ్జనాలు ప్రారంభకానున్నాయి. ఉత్సవాలు ముగుస్తున్నా.. చిరు జల్లులు తప్పా భారీ వర్షాల జాడే లేదు. చెరువులు, కుంటలు నీళ్ల లేక కళ తప్పాయి. మిషన్ కాకతీయలో చెరువులు, కుంటల పూడికతీత పనులూ ముమ్మరంగా సాగినా.. ఎక్కడా నీరు నిలువలేదు. జిల్లాలో దాదాపు 1200చెరువుల్లో చుక్క నీరు చేరలేదు. ఒకటి, రెండు చెరువుల్లోకి నీరు వచ్చినా ప్రస్తుతం వాటిలోనూ బురద నీరే మిగిలింది. జిల్లాలో 2500విగ్రహాలను ఊరూరా ప్రతిష్ఠించారు. మట్టి వినాయకులను ఏర్పాటు చేయాలని స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ ప్రేమికులు పెద్ద ఎత్తున ప్రచారం చేసినా ఇళ్లలో పూజించేందుకు మాత్రం జనం మట్టి విగ్రహాలను ఆశ్రయించగా వీధుల్లో పెట్టిన విగ్రహాలన్నీ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసినవే ఉన్నాయి. వినాయక చవితి మొదలుకుని మూడురోజులు, ఐదు రోజులు, 7 రోజులు, 9 రోజులు, 11 రోజుల్లో వినాయకుడి విగ్రహాలను భారీ ఊరేగింపుతో వెళ్లి నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తోంది. దగ్గరలోని చెరువుల్లో, వాగుల్లో, రిజర్వాయర్లలో ఇన్నాళ్లూ ప్రజలు నిమజ్జనం చేస్తూ వచ్చారు. ఇప్పటివరకు జిల్లాలోని దుందుబీ వాగులోకి గానీ, కృష్ణానదిలోకి గానీ చుక్క నీరు చేరలేదు. శ్రీశైలం ప్రాజెక్టు సమీపంలో తప్పా మరెక్కడా వినాయక నిమజ్జనానికి నీళ్లు లేవు. కల్వకుర్తి, అచ్చంపేట ప్రాంతాలకు చెందిన భక్తులు డిండి ప్రాజెక్టులో గతంలో వినాయకులను నిమజ్జనం చేసేవారు. ఆ తర్వాత సోమశిల, కొల్లాపూర్ ప్రాంతంలోని కృష్ణానది తీరం వెంట నిమజ్జనానికి తరలించేవారు. ఈసారి చూసేందుకు కూడా నీరు కనిపించడం లేదు. చాలామంది నిర్వాహకులు జిల్లాలో ఐదు నుంచి 20 అడుగుల భారీ విగ్రహాలను ఏర్పాటు చేసి ఘనంగా పూజలు చేసే వరకు బాగానే ఉంది. ప్రస్తుతం నిమజ్జనం చేయాలనే ఆలోచన వచ్చేసరికి విగ్రహాలను ఎక్కడికి తరలించాలని వారు మదన పడుతున్నారు. జొన్నలబొగుడ, గుడిపల్లి గట్టు రిజర్వాయర్లలో నీరు ఉంది. ఇది తప్ప మరెక్కడా నీరు లేదు. పాలెం పెంటోనిచెరువులోకి ఇప్పటి వరకు చుక్క నీరు చేరలేదు. నాగర్‌కర్నూల్ పట్టణంలోని కేసరి సముద్రంలో మిషన్‌కాకతీయలో తీసిన గుంతల్లో మాత్రమే నీళ్ల ఉన్నాయి.



నీరు లేక వట్టిపోయిన పాలెం చెరువు

పెరగనున్న రవాణా ఖర్చులు

విగ్రహాలను ఇక్కడి నుంచి వాహనాలపై తరలించాలంటే నిర్వాహకులకు రవాణా ఖర్చులు పెరగనున్నాయి. దీనికితోడు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా భారీ విగ్రహాలను నిమజ్జనానికి తరలించాల్సి ఉంది. పోలీసులు సైతం ఐదు రోజుల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయాలంటూ నిర్వాహకులపై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో నిర్వాహకులు బొజ్జ గణపయ్యలను ఎక్కడికి తీసుకెళ్లాలో తెలియక సతమతమవుతున్నారు.

ప్రాజెక్టులకే తరలించాలి..



వర్షాలు సరిగా కురవకపోవడంతో కల్వకుర్తి ప్రాంతంలో చెరువులకు నీరు రాలేదు. ఈసారి వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయడం చాలా కష్టంగా ఉంది. కల్వకుర్తి నియోజకవర్గ దరిదాపుల్లో ఎక్కడా చుక్క నీరు లేదు. నాగార్జున సాగర్‌కుగానీ, శ్రీశైలం డ్యామ్‌కు గానీ విగ్రహాలను తరలించాలని ఆలోచిస్తున్నాం. కేవలం చిన్న విగ్రహాలను నిమజ్జనం చేసేందుకైనా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలి.

– స్వామి, గణపతి మండపం నిర్వాహకుడు, కల్వకుర్తి

వనపట్ల సుబ్బయ్యకు సాహిత్య పురస్కారం ప్రదానం



సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వనపట్ల సుబ్బయ్యను సత్కరిస్తున్న ఘంటా చక్రపాణి

సాక్షి, నాగర్‌కర్నూల్: జిల్లాకు చెందిన ప్రముఖ కవి, సాహితీవేత్త వనపట్ల సుబ్బయ్యకు తెలంగాణ సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో 2017 వార్షిక పురస్కారాన్ని హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అందజేశారు. తెలంగాణ సాహి త్య కళా వేదిక ఆధ్వర్యంలో టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ఘంటా చక్రపాణి ఆయనకు ఈ పురస్కారం అందించి సత్కరించారు. అవార్డుతో పాటు రూ.50వేల నగదుతో పాటు శాలువాతో సన్మానించారు. జిల్లాకు చెందిన కవికి అరుదైన పురస్కారం లభించడంపై నాగర్‌కర్నూల్ వెన్నెల సాహిత్య అకాడమీ అధ్యక్షుడు దినకర్, హరినాథ్, నిరంజన్, రవిప్రకాష్, తదితరులు హర్షం వ్యక్తంచేశారు. జిల్లా గ్రామీణ సంప్రదాయాలను, ఆచారాలను, స్థితిగతులపై వనపట్ల సుబ్బయ్య తన కవిత్వం ద్వారా అంద రికీ కళ్లకు కట్టినట్లు వివరించారని, ఆయన ఈ సత్కారాన్ని అందుకోవడం పట్ల జిల్లా కవులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పాలమూరు రైతులకు అన్యాయం చేస్తే సహించం

కల్వకుర్తి రూరల్: ఉమ్మడి పాలమూరు జిల్లా రైతుల ప్రయోజనాలను కాలరాస్తూ నార్లాపూర్–డిండి ద్వారా నల్లగొండ జిల్లాకు నీటిని తరలిస్తూ పాలమూరు జిల్లా రైతుల ప్రయోజనాలను కాలరాస్తే సహించే ప్రసక్తి లేదని మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి హెచ్చరించారు. ఆదివారం కల్వకుర్తిలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో జరిగిన అఖిల పక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలాంటి సాగునీరు ప్రాజెక్టులు లేక బోరుబావులపై ఆధారపడి కాలం వెల్లదీస్తున్న కల్వకుర్తి రైతులకు వరుస కరువు ఇబ్బందిగా మారిందన్నారు. ఈ ప్రాంత రైతుల కోసం మొదలుపెట్టిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ఇప్పటికీ అందుబాటులో రాలేదని మండిపడ్డారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే 14 నియోజకవర్గ రైతుల సాగునీటి అవసరం తీర్చాకే ఇతర జిల్లాలకు నీటిని తరలించాలన్నారు. ప్రధానంగా పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతలను రెండు భాగాలుగా విభజించాలని, పాలమూరు పథకం నార్లాపూర్ నుంచి డిండి పేరిట నీళ్ల తరలించే పథకాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. నిర్మాణం చివరి దశలో ఉన్న కల్వకుర్తి, భీమా నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ పథకాలు వెంటనే పూర్తి చేయాలని, ప్రాజెక్టులలో భూములు కోల్పోయిన రైతులకు 2013చట్టం అమలు చేయాలన్నారు. కృష్ణానీటిలో రైతులకు న్యాయమైన నీటిని ఇవ్వాలని సోమవారం కల్వకుర్తిలో ఆర్డీఓ కార్యాలయం వద్ద అఖిలపక్షం, ప్రతిపక్ష పార్టీలు చేపడుతున్న ధర్నాను విజయవంతం చేయాలని కిష్టారెడ్డి పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న కిష్టారెడ్డి

సమావేశంలో పాలమూరు అధ్యయన వేదిక నాయకుడు వెంకట్‌గౌడ్, వివిధ పార్టీల నాయకులు బాలస్వామిగౌడ్, జన్ను, గంగాధర్, కృష్ణగౌడ్, సాధిక్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధం

అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజు

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: ఏడు దశాబ్దాలుగా సతమతమవుతున్న ఉపాధ్యాయుల సమస్యలకు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చూపేందుకు సుముఖంగా ఉందని అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజు అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్‌లోని లహరీ గార్డెన్స్‌లో నిర్వహించిన టీఎస్ ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లాస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ప్రభుత్వాలు ఉండేవని, ప్రస్తుతం మన రాష్ట్రం, మన ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలకు చాలా వరకు పరిష్కారం చూపిందన్నారు. మున్ముందు కూడా పూర్తిస్థాయిలో సమస్యలను పరిష్కరించేందుకు కేసీఆర్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. సీపీఎస్ విధానాన్ని సైతం రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. టీఆర్‌ఎస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కేజీ టు పీజీ విద్యను అమలు చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తుందన్నారు. ఇందులో భాగంగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలందరికీ పూర్తిస్థాయిలో విద్యనందించేందుకు గురుకులాలను తీసుకొచ్చిందన్నారు. కార్పొరేట్ స్థాయిలో గురుకులాల్లో విద్యార్థులకు విద్య అందుతుందని, అది రాష్ట్రవ్యాప్తంగా మరింత విస్తరింపచేసి పూర్తిస్థాయిలో పేదలందరికీ ఉచిత నిర్బంధ విద్యనందిస్తామన్నారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. విమర్శలను సద్విమర్శలుగా తీసుకుని ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను చేపడుతోందని గుర్తుచేశారు. కార్యక్రమంలో టీఎస్ ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు భుజంగరావు, ఉమ్మడి పాలమూరు అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాలకు చెందిన ఆసంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రజాకళలను కాపాడాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: రాష్ట్రంలో అంతరించిపోతున్న ప్రజా కళలను రక్షించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని, ప్రజాకళలను కాపాడుకోవాలని తెలంగాణ ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు పల్లె నర్సింహా డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఐ కార్యాలయంలో జరిగిన తెలంగాణ ప్రజానాట్య మండలి జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర సాంస్కృతిక విధానం అమలు చేయాలని, జిల్లా, రాష్ట్ర, కేంద్రాలలో సాంస్కృతిక మండళ్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతరించిపోతున్న జానపద, పౌరాణిక, యక్షగాన, వీధినాటక ఔత్సాహిక కళలకు జీవం పోసి కాపాడుకోవాలని, అందుకోసం ప్రతి జిల్లాకేంద్రంలో ఓపెన్ ఆడిటోరియాలు ప్రదర్శనలకు అనుగుణంగా ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గాల్లో మినీ రవీంద్రభారతీలను నిర్మించాలని, సంఖ్యతో నిమిత్తం లేకుండా అర్హులైన పేద కళా, వృద్ధ కళాకారులకు పింఛన్ ఇవ్వాలని, క్రీడారంగానికి ఇచ్చే ప్రాధాన్యత కళారంగానికి కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి కళాకారునికి జీవనోపాధి కల్పించాలని, కొంతమంది కళాకారులకు మాత్రమే ఉద్యోగాలిస్తూ చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. సాంస్కృతిక రంగ పరిరక్షణకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై పాటలు, వీధి నాటకాల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని కళాకారులను కోరారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బాల్‌నర్సింహా, టి.నర్సింహ్మా, జిల్లా గౌరవ అధ్యక్షుడు, కార్యదర్శి విజయుడు, సంతోష్, శ్రీను,రవీందర్, ఈశ్వర్, మల్లయ్య, వెంకటయ్య, సాయి, నాట్య మండలి కళాకారులు పాల్గొన్నారు.



బయోమె'ట్రిక్'



బయోమెట్రిక్ యంత్రంపై వ్రేలిముద్రలు వేస్తున్న విద్యార్థులు

అచ్చంపేట రూరల్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బయోమెట్రిక్ విధానం సత్ఫలితాలిస్తోంది. ప్రతి విద్యా సంవత్సరం తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. సీసీ కెమెరాల నీడన అధ్యాపకులు తరగతులు బోధిస్తున్నారు. అన్ని జూనియర్ కళాశాలలో ఈ విధానం అమలు చేస్తుండటంతో హాజరుశాతం పెరుగుతుంది. అచ్చంపేట పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో ఎడ్యుకేషన్)లో 256, ప్రభుత్వ బాలికల కళాశాలలో 235 మంది విద్యార్థులు చదువుతున్నారు.


సకాలంలో హాజరు

కళాశాలలో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ విధానం ఉండడంతో విద్యార్థులు, అధ్యాపకులు సకాలంలో హాజరవుతున్నారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజు ఉదయం 9.30నుంచి 10గంటల్లోపు కళాశాలకు వస్తున్నారు. సాయంత్రం 4నుంచి 4,30వరకు తరగతి గదిలో ఉంటున్నారు. దీంతో విద్యార్థులు, అధ్యాపకులు క్రమం తప్పకుండా హాజరవుతున్నారు. మూడు పర్యాయాలు ఆలస్యమైతే విద్యార్థులకు ఒక రోజు గైర్హాజరైనట్లు, అదే అధ్యాపకులకు సీఎల్ వేస్తారు. ఆర్‌జేడీ, జేసీ, కమిషనర్ కార్యాలయాలకు బయోమెట్రిక్ విధానం అనుసంధానం ఉండటంతో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఉండదు.

స్కాలర్‌షిప్ భయం

విద్యార్థులకు హాజరుశాతం తక్కువగా ఉంటే స్కాలర్‌షిప్ రాదు. ప్రతి విద్యార్థికి 75శాతం ఉంటేనే స్కాలర్‌షిప్ వస్తుంది. దీంతో నూటికి 80శాతం మంది విద్యార్థులు ఉదయం, మధ్యాహ్నం క్రమం తప్పకుండా కళాశాలకు హాజరవుతున్నారు.

- ప్రభుత్వ కళాశాలలో పెరుగుతున్న హాజరు శాతం
- సీసీ కెమెరాల నీడలో తరగతులు



సీసీ కెమెరాల ఫుటేజీ


పెరిగిన హాజరు శాతం



బయో మెట్రిక్ విధానంతో విద్యార్థుల హాజరు శాతం పెరిగింది. ప్రతి నెల 5లోగా వివరాలు పంపిస్తున్నాం. విద్యార్థులు, అధ్యాపకులు సమయపాలన పాటిస్తున్నారు. ప్రైవేటుకు దీటుగా బోధన చేస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తాం.

– ఎం. భగవంతాచారి, ప్రిన్సిపాల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో–ఎడ్యుకేషన్), అచ్చంపేట

ప్రధాన రహదారి గుంతలమయం



గుంతలమయంగా మారిన ప్రధాన రోడ్డు

అచ్చంపేట రూరల్: పట్టణంలోని పాతబజార్‌లో ప్రధాన రహదారి గుంతలమయంగా ఉంది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే బస్టాండ్‌కు సమీపంలో రోడ్డుపై గుంతలు ఉన్నాయి. అధికారులు స్పందించి వెంటనే గుంతలను పూడ్చాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440032423

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

న్యూస్ బాక్స్

సాగునీటి వాటా కోసం ఐక్యతతో పోరాడుదాం

బల్మూర్: ఉమ్మడి పాలమూర్ జిల్లాలో జరుగుతున్న జలదోపిడీపై అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు ఐక్యతతో ముందుకు సాగి మన నీటి వాటా మనం సాధించుకోవాలని సీపీఎం మండల కన్వీనర్ లాల్‌అహ్మద్ కోరారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. వెంటనే ప్రభుత్వం సాగునీటి జాలాల తరలింపులో ఏకపక్ష నిర్ణయం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం నాయకులు మహేందర్, ఆంజనేయులు, బాలు పాల్గొన్నారు.

'ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వం'

లింగాల: రాష్ట్రంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని సీపీఐ జిల్లా సమితి సభ్యులు చెన్నదాసు విమర్శించారు. ఆదివారం లింగాలలో సీపీఐ మండల కార్యదర్శి ఎన్.శ్రీనివాసులు అధ్యక్షతన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సమితి సభ్యులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. సమావేశంలో నాయకులు బాలస్వామి, పర్వతాలు, తిరుపతయ్య, మన్నెం, వెంకటయ్య, నర్సింహ పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు భద్రత కల్పించాలి

అమ్రాబాద్: కాంట్రాక్టు ఉద్యోగులకు భద్రత కల్పించాలని జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేంద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారం కోసం సోమవారం జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించే నిరసన కార్యక్రమంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొనాలని కోరారు.

'వ్యక్తిత్వ వికాసం'పై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న సైకాలజిస్టు లక్ష్మణ్

అచ్చంపేట రూరల్: మండలంలోని బ్రాహ్మణపల్లి సమీపంలోని ఫిరమిడ్ ధ్యాన కేంద్రంలో ఆదివారం జర్నలిస్టులకు వ్యక్తిత్వ వికాసంపై ప్రముఖ సైకాలజిస్టు పి.లక్ష్మణ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయులు కొత్త విషయాలను నేర్చుకోవాలన్నారు. వృత్తినైపుణ్యాలు పెంచుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అంతకుముందు ధ్యాన మందిరంలో కాసేపు గురుజీ సుధాకర్‌రావు పాత్రికేయులతో ధ్యానం చేయించారు. అలాగే అచ్చంపేట నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో లక్ష్మణ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో పాత్రికేయులు చందు నాయక్, ప్రకాష్, రవికుమార్, రాజు, రేసోజు సాయిబాబు, నిరంజన్‌గౌడ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి



వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

అచ్చంపేట: సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా నాయకులు, టీఎస్‌యుటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర శంకర్ అన్నారు. ఆదివారం అచ్చంపేట తెలంగాణ అమరవీరు స్థూపం వద్ద పెన్షన్ విద్రోహదినం వాల్‌పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు జె.రామస్వామి, ఆర్.కృష్ణ, యాదగిరిరావు, పి.జాన్సీరాంరాథోడ్, మోతీరాం, కె.బాబురావు, జైపాల్, రాంద్రు, రాజీ, ధన్‌సింగ్, గోవిందు, పాండు తదిరతులు పాల్గొన్నారు.



వెండితెర



అచ్చంపేటలో

సాయిరాం : నేనే రాజు నేనే మంత్రి

సత్యలక్ష్మి : అర్జున్‌రెడ్డి

గ్యాస్ సమాచారం

అచ్చంపేట రూరల్: భారత్ గ్యాస్ సిలిండర్ కోసం ఈనెల 24న బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు సోమవారం సరఫరా చేస్తారు. వినియోగదారులు తమ సెల్‌ఫోన్ ద్వారా 9440156789 నంబర్‌కు డయల్ చేసి బుకింగ్ చేసుకోవచ్చని భారత్ గ్యాస్ మేనేజర్ గోపాల్ తెలిపారు.

మరమ్మతుకు నోచుకోని డొంకదారులు

అమ్రాబాద్: వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు డొంకదారులు సక్రమంగా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని తిర్మలాపూర్(బీకే), గ్రామ పడమర వైపు పొలాలకు వెళ్లేందుకు అసలు దారిలేదు. జంగంరెడ్డిపల్లిలో తూరుపు డొంక, నేరళ్లవాగు డొంకలు ఇరుకుగా ఉన్నాయి, పడమరి పొలాలకు దారి లేదు. కల్ములోనిపల్లిలో డొంక ఇరుకుగా ఉంది. కుమ్మరోనిపల్లిలో పొలాలకు వెళ్లేందుకు పెద్దవాగుపై నిర్మించిన కల్వర్టు పూర్తిగా ధ్వంసమయ్యింది. దీంతో పక్కరైతుల పొలాల నుంచి వెళుతున్నారు. కొన్ని గ్రామాల్లో డొంకదారులు రాళ్లు తేలి అధ్వానంగా ఉన్నాయి. సంబంధిత అధికారులు స్పందించి కనీసం జాతీయ ఉపాధీ హామీ పథకం ధ్వారా అయినా డొంక దారులు బాగు చేయించాలని రైతులు కోరుతున్నారు.



కల్ములోనిపల్లిలో ఇరుకుగా ఉన్న డొంకదారి

Zone Guide

నేడు మండలస్థాయి క్రీడలు

లింగాల: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో సోమవారం ఎస్‌జీఎఫ్ కింద మండలస్థాయి క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ పాండు, పీడీ భాస్కర్‌గౌడ్, పాండు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ –14, 17 విభాగంలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆయా విభాగాల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఎంపిక చేస్తామని తెలిపారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

అచ్చంపేట రూరల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ ఒకటిన నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఎస్ రాష్ట్ర సహాధ్యక్షుడు నాగేశ్వర్‌రావు కమలేకర్ కోరారు. ఆదివారం సాయంత్రం అచ్చంపేటలో మహాధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సంపూర్ణ మద్దతు పలుకుతున్నాయన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకటనారాయణరెడ్డి, నాయకులు మల్లేష్, తిర్పతయ్య, ఆంజనేయులు, పర్వతాలు, లక్ష్మణ్‌నాయక్, నర్సింహులు, చందు, శంకర్ పాల్గొన్నారు.







అచ్చంపేట: విమాన వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు, అచ్చంపేటరూరల్: నిమజ్జనం చేస్తున్న వనవాసి కల్యాణ పరిషత్ విద్యార్థులు, మన్ననూర్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

వినాయకా.. విఘ్నాలు తొలగించు

- పూజలందుకుంటున్న గణనాథులు
- ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్ ప్రత్యేక పూజలు
- నైవేద్యాలు సమర్పించిన భక్తులు

అచ్చంపేట/అచ్చంపేట రూరల్/బల్మూర్/ఉప్పునుంతల/అమ్రాబాద్/మన్ననూర్: అచ్చంపేట నియోజకవర్గంలో వినాయక చవితి వేడుకలను ప్రజలు మూడు రోజులుగా ఘనంగా జరుపుకుంటున్నారు. ఆదివారం వివిధ వినాయక మండపాల వద్ద భక్తులు, ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. అచ్చంపేట పట్టణంలో ప్రజలు గణనాథులను చూసేందుకు బారులు తీరారు. పట్టణం, మండలంలోని వివిధ గ్రామాల్లో మండపాల్లో ప్రతిష్ఠించిన గణనాథుడు పూజలందుకుంటున్నాడు. ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పట్టణంలోని వివిధ మండపాల్లోని వినాయకుడి వద్ద పూజలు చేశారు. అలాగే వనవాసి విద్యార్థి కల్యాణ పరిషత్ విద్యార్థులు వినాయకున్ని నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్మన్ తులసీరాం, వైఎస్ చైర్మన్ బంధం రాజు, టీఆర్‌ఎస్ నాయకులు నర్సింహగౌడ్, రాంబాబు ‌నాయక్, కోట కిషోర్, రహ్మత్, ఖలీల్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బల్మూర్ మండలంలోని గ్రామాల్లోని గల్లీ గల్లీలో ఆయ కమిటీలు ప్రతిష్ఠించిన వినాయక మండపాలకు ఆదివారం భక్తులు ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఉప్పునుంతల మండలంలోని గ్రామాల్లో వీధివీధినా గణనాథుల సందడి నెలకొంది.గణపయ్యకు పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు. అమ్రాబాద్ మండలంలో వినాయక చవితిని పురస్కరించుకుని ఆయా మండపాల వద్ద కబడ్డీ, కోలాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మన్ననూర్ స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథునికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్ ప్రత్యేక పూజలు చేశారు.



బల్మూర్‌లో పూజలు చేస్తున్న భక్తులు



ఉప్పునుంతల: దేవదారికుంట తండాలో..



అమ్రాబాద్: దండోరా కాలనీలో అన్నదానం

ఇంటర్వ్యూ

ఇంటింటికీ నల్లా నీరు

మణిపాల్, డీఈ, వాటర్‌గ్రిడ్

(అంశం: వాటర్‌గ్రిడ్ పనుల ప్రగతి)



అచ్చంపేట రూరల్: డిసెంబర్ నెల చివరి వరకు వాటర్‌గ్రిడ్ పనులను పూర్తి చేసి గ్రామాల్లోని ప్రతి ఇంటికి నల్లాల ద్వారా తాగునీరు అందిస్తామని వాటర్ గ్రిడ్ డీఈ మణిపాల్ అన్నారు. ఆదివారం ఆయన ‘సాక్షి’కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలను వెల్లడించారు.

ప్రశ్న: వాటర్‌గ్రిడ్ పనులు ఎంతవరకు పూర్తయ్యాయి.?

జవాబు: నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో 75శాతం వరకు పనులు పూర్తయ్యాయి.

ప్రశ్న: వాటర్‌గ్రిడ్ పనులకు ఎంత వెచ్చించారు..?

జవాబు: రూ.257కోట్ల వ్యయంతో నియోజకవర్గంలో వాటర్ గ్రిడ్ పనులు కొనసాగుతున్నాయి.

ప్రశ్న: ఎన్ని ట్యాంకులు నిర్మిస్తున్నారు. ఎన్ని పూర్తయ్యాయి.?

జవాబు: మొత్తం 19 ట్యాంకులకు 4 పెండింగ్‌లో ఉన్నాయి. డిసెంబర్ నాటికి వాటిని పూర్తి చేస్తాం.

ప్రశ్న: అమ్రాబాద్ మండలానికి తాగునీటిని ఎలా అందిస్తారు.?

జవాబు: అమ్రాబాద్ మండలానికి తాగునీటిని అందించడానికి రంగాపూర్, మన్ననూర్ వద్ద సంపులు ఏర్పాటు చేస్తున్నాం. రంగాపూర్ నుంచి మన్ననూర్‌కు పంపింగ్ ద్వారా మండలంలోని అన్ని గ్రామాలకు తాగునీటిని అందిస్తాం.

‘నీట్’ ర్యాంకర్లకు సన్మానం



విద్యార్థులు, తల్లిదండ్రులను సన్మానిస్తున్న ఎఫ్‌బీఏ నాయకులు

అచ్చంపేట రూరల్: నీట్‌లో రాణించి మెడిసిన్‌లో సీట్లు సాధించిన ఆదిత్యరాథోడ్, మౌనికను ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను సత్కరించారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణ, మోతీలాల్, నాగరాజు, శంకర్, దేవ్ల, జనార్దన్, చందునాయక్ పాల్గొన్నారు.

‘రానున్నది బీజేపీ ప్రభుత్వమే’

అచ్చంపేట రూరల్: రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని, రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని బీజేపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మంత్రి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ అసెంబ్లీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ మేడిపూర్ మల్లేశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బీజేపీని బలోపేతం చేయడానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ నెరవేర్చడం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు మంగ్యానాయక్, నరేందర్‌రావు, సుధాకర్ రెడ్డి, నాగం శశిధర్‌రెడ్డి, శ్యాంసుందర్‌గౌడ్, బాలాజీ, దుర్గాప్రసాద్, అన్ని మండలాల బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

రక్షణ కంచె కరవు



పెద్దకొత్తపల్లి: మహాసముద్రం రోడ్డు పక్కనున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె లేకపోవడంతో పశువులు, గొర్రెలు, మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయి. విద్యుత్ అధికారులు పట్టించుకొని ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9492279709

ఎదురుచూపులు!

- 11నెలలుగా అందని అభయహస్తం పింఛన్లు
- సభ్యత్వాన్ని పునరుద్ధరించని అధికారులు

పెద్దకొత్తపల్లి: అభయహస్తం పింఛన్‌లో మంజూరు కాకపోవడంతో లబ్ధిదారులు 11నెలలుగా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారు. కొత్త ఏడాదిలో సభ్యత్వ నమోదును పునరుద్ధరించని పేదరిక నిర్మూలన సంస్థ అయిన సెర్ప్ నిబంధనల ప్రకారం అభయహస్తం పథకంలో సభ్యులుగా ఉన్న వారికి అన్నిరకాల సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుంది. ఈ ఏడాది మాత్రం ఇంత వరకు సభ్యత్వ నమోదును తీసుకోలేదు. కుటుంబంలో సభ్యులు అకస్మాతుగా మరణిస్తే నష్టపరిహారంగా కుటుంబానికి రూ.30వేలు ఆర్థిక సాయం అందిస్తుంది. నెలకు రూ.30 చొప్పున ఏడాదికి రూ.360 సభ్యులు చెల్లించాల్సి ఉంది.

180మంది ఎదురుచూపులు

మండలంలో 17గ్రామ పంచాయతీల్లో అభయహస్తం పింఛన్లు పొందేవారు ప్రస్తుతం 180మంది ఉన్నారు. వీరికి గతేడాది సెప్టెంబర్ వరకు పింఛన్లను అందించారు. 11నెలలుగా పింఛన్లు రాకపోవడంతో తమకు పింఛన్లు వస్తాయో, రావోనని అభయహస్తం మహిళలు ఆందోళన చెందుతున్నారు. మండలంలో అభయహస్తంలో 5414మంది సభ్యులు ఉన్నారు. వీరిలో 30మంది 2016లో అభయహస్తం పింఛన్‌కు ఎంపికయ్యారు. ప్రభుత్వం 60ఏళ్లునిండిన అభయహస్తం మహిళకు నెలకు రూ.500చొప్పున పింఛన్ చెల్లిస్తుంది. పథకం 2009లో ప్రారంభమైంది. ఒక్కో మహిళా సభ్యురాలు పింఛన్ పొందేవారు రూ.3685లు చెల్లించాల్సి ఉంటుంది. గతంలో ఇచ్చిన మాదిరిగా పెండింగ్‌లో ఉన్న పింఛన్ డబ్బులు వెంటనే చెల్లించాలని అభయహస్తం పింఛన్ మహిళలు కోరుతున్నారు.



పెద్దకొత్తపల్లి మహిళా సమాఖ్య

అధికారులకు నివేదించాం

అభయహస్తం పింఛన్ వివరాలను జిల్లా అధికారులకు నివేదించాం. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైన వెంటనే మహిళలకు పింఛన్లు పంపిణీ చేస్తాం. ప్రభుత్వం నుంచి మహిళా సంఘాల సభ్యుల అభయహస్తం సభ్యత్వం నమోదు చేయాలని ఆదేశాల వస్తే వెంటనే ప్రారంభిస్తాం.

– విజయ్‌కుమార్‌శర్మ, ఎంపీడీఓ, పెద్దకొత్తపల్లి

పింఛన్ కోసం ఎదురుచూస్తున్నాం



అభయహస్తం పింఛన్ల కోసం 11నెలలుగా ఎదురుచూస్తున్నా. ప్రభుత్వం నేటికీ పింఛన్ డబ్బు ఇవ్వకపోవడంతో తమకు ఇబ్బందులు కలుగుతున్నాయి. పెండింగ్‌లో ఉన్న పింఛన్ డబ్బులు వెంటనే చెల్లించాలి.

– బాలమ్మ, అభయహస్తం పింఛన్ మహిళ

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

న్యూస్ బాక్స్

'వర్గీకరణ సమస్యను వెంటనే పరిష్కరించాలి'

కొల్లాపూర్‌రూరల్: ఎస్సీలలోని 59కులాలకు సామాజిక న్యాయం జరిగేందుకు కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ సమస్యను వెంటనే పరిష్కరించి దళితులకు న్యాయం చేయాలని దండోరా జిల్లా నాయకులు పుట్టపాగ రాము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ లేకపోవడంతో మాదిగ, ఉపకులాలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నాయన్నారు. రాజ్యాంగం కల్పించిన 15శాతం రిజర్వేషన్లను ఎస్సీల్లోని ఉపకులాలకు వాటాలను పంచాలని డిమాండ్ చేస్తూ దండోరా 23ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో ఉద్యమం చేస్తుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వచ్చే శీతాకాల సమావేశాల్లో బిల్లు పెట్టి ఆమోదించాలని కోరారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో విఫలం

కొల్లాపూర్‌రూరల్: విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు శేఖర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కుడికిళ్లలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు నేటి వరకు ఇవ్వలేదన్నారు. పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాసిరకంగా ఉందన్నారు. కొన్ని పాఠశాలల్లో దొడ్డుబియ్యం సరఫరా చేస్తూ.. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికై నా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు హరికృష్ణ, తదితరులు ఉన్నారు.

మూడెకరాల భూమి పంపిణీ చేయండి

పెంట్లవెల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో దళితులకు భూ పంపిణీ ఇంకా చేయలేదని, దాదాపు నాలుగేళ్లు కావస్తున్నా ఇచ్చిన మాటను టీఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చలేకపోతుందని సీపీఎం మండల కార్యదర్శి కుర్మయ్య ఆరోపించారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. పేదలకు డబుల్ బెడ్రూం ఇస్తామని చెప్పి ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. దళితులకు మూడెకరాలు ఇస్తామన్న కేసీఆర్ ఇప్పటికైనా పంపిణీ చేయాలని, లేదంటే ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

రైతు సంక్షేమానికి సంఘటిత పోరాటం

కొల్లాపూర్: రైతు సంక్షేమానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలపై సంఘటిత పోరాటాలు చేయనున్నట్లు కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాయలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా నాయకులు రత్నప్రభాకర్‌రెడ్డి, గాలియాదవ్, రంగినేని జగదీశ్వరుడు, వేణుగోపాల్‌యాదవ్ మాట్లాడారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం బూతు కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. పాలమూరు ప్రాజెక్టు వల్ల కొల్లాపూర్‌కు జరుగుతున్న అన్యాయంపై, డిండికి నీళ్ల తరలింపు అంశాలపై సంఘటిత పోరాటాలు చేసేందుకు సిద్ధమైనట్లు వెల్లడించారు. కేఎల్ఐ ప్రాజెక్టు సమీపంలోనే ఉన్న మొలచింతలపల్లి, ముక్కిడిగుండం గ్రామాలకు సాగునీరు ఇవ్వలేని దుస్థితిలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఉందన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకు కాంగ్రెస్‌శ్రేణులు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జంబులయ్య, వెంకటేశ్వర్‌రావు, సురేందర్‌సింగ్, నిరంజన్, ఆర్.వెంకటస్వామి, భాస్కర్‌యాదవ్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

బోరుబావులను పూడ్చండి

పెంట్లవెల్లి: మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉన్న బోరుబావులను పూడ్చాలని ఎంపీటీసీ పల్లె నాగరాజు మండల ప్రజలకు తెలియజేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ విషయంపై మండల అధికారులు గ్రామాల్లో తిరిగి ఎక్కడెక్కడ బోరుబావులు నిర్లక్ష్యంగా ఉంచారో వాటిని పరిశీలించి స్థానిక సర్పంచ్‌లు, వీఆర్వోలకు తెలియజేయాలని సూచించారు. బోరుబావుల వల్ల ఎంతోమంది చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారని, మరోసారి ఇలా జరగకుండా ముందస్తుగానే బోరుబావులు పూడ్చే చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో యూత్ మండల అధ్యక్షుడు రఫియోద్దీన్, మతీన్, వెంకటస్వామి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వెండితెర



కొల్లాపూర్‌లో
వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి:అర్జున్‌రెడ్డి

నేటి అఖిలపక్ష ధర్నాను జయప్రదం చేయండి

కొల్లాపూర్‌రూరల్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు ప్రభుత్వంపై నిరసన తెలపడంలో భాగంగా చేసే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఈశ్వర్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టు పనులను పూర్తిచేయాలని, పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును రెండు విడతలుగా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడంలో భాగంగా ధర్నా చేపడుతున్నామన్నారు. ధర్నాలో అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున కలిసిరావాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాల్లో ధర్నా జరుగుతుందన్నారు.

Zone Guide

నేడు వీఆర్వోల ప్రత్యేక సమావేశం

కోడేరు: పట్టాదారు భూములపై వీఆర్వోలకు సోమవారం మధ్యాహ్నం 2గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ కృష్ణయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతుల భూముల వివరాలతో హాజరుకావాలని సూచించారు. గ్రామాల వారీగా భూముల వివరాలను తీసుకురాని వీఆర్వోలపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

వైద్యసిబ్బంది ప్రత్యేక సమావేశం

కోడేరు: స్థానిక పీహెచ్‌సీ పరిధిలోని వైద్యసిబ్బందికి సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు ఆస్పత్రి ఆవరణలో సమావేశం నిర్వహించనున్నట్లు డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. సమావేశంలో గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహార విలువలతోపాటు గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రిలోనే కాన్పులు చేయించుకునే విధానంపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

ప్రజావాణి

కోడేరు:ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ద్వారా మండల ప్రజలు తమ పెండింగ్‌లో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి లిఖితపూర్వకంగా తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని ఎంపీడీఓ రాములు తెలిపారు. కొన్నేళ్లుగా నెరవేరని సమస్యలను ప్రజావాణి ద్వారా పరిష్కరించనున్నందున ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు.

ఉండ్రాలయ్యా.. దీవించయ్యా!

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో ఏర్పాటు చేసిన గణనాథుల వద్ద మూడో రోజు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీఆంజనేయస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ వద్ద యువకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు రఘుపతిరెడ్డి, నాగరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మంచాలకట్టలో ప్రత్యేక పూజలు

పెంట్లవెల్లి: మండలంలోని మంచాలకట్టలో ప్రతిష్ఠించిన గణనాథుడికి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గోప్లాపూర్, మల్లేశ్వరం, పెంట్లవెల్లి, తదితర గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాల వద్ద పూజా కార్యక్రమాలు కొనసాగాయి. చిన్నారులు, పెద్దలు, మహిళలు పెద్దఎత్తున హాజరయ్యారు. కార్యక్రమాల్లో గ్రామస్తులు బోయగోపి, రఘురాం, డబ్బ రాముడు, నర్సింహా, బాల్‌రాజు, సందీప్, రాజు తదితరులు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి: గణనాథుడికి వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు



పెంట్లవెల్లి: మంచాలకట్టలో పాల్గొన్న మాజీ ఎంపీపీ నరేందర్‌రెడ్డి

గణపతిబొప్ప మోరియా...

కోడేరు: మండల కేంద్రంలోని నాలుగో వార్డులో ప్రతిష్టించిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమాన్ని ఆదివారం యువకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొన్నారు. నిమజ్జనం సందర్భంగా ఆలయ మండపం వద్ద ఉచిత అన్నదాన కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



నిమజ్జనానికి తరలి వెళ్తున్న గణనాథుడు

ఆరోగ్యవంతమైన జీవితానికి యోగా

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉదయం 10గంటలకు యోగా జిల్లా అధ్యక్షుడు అర్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో యోగా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు ఈ తరగతుల్లో పాల్గొనవచ్చని, రోజూ ఉదయం, సాయంత్రం వేళ యోగా శిక్షణ జరిపిస్తామన్నారు. యోగా చేయడం వల్ల ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని, కాళ్లనొప్పులు, బీపీ, షుగర్ వంటి రోగాలను నయం చేసుకోవచ్చన్నారు. యోగా వల్ల ఆరోగ్యవంతులుగా ఉండవచ్చన్నారు. ఆసక్తిగల వారు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజేష్, ఎంపీటీసీ పల్లెనాగరాజు, తలారి హన్మంతు, మోహన్ పాల్గొన్నారు.



యోగా శిక్షణ ఇస్తున్న జిల్లా అధ్యక్షుడు అర్జున్‌గౌడ్

నేడు ఈర్ల దేవత పండుగ

కొల్లాపూర్‌రూరల్: మండల పరిధిలోని మొలచింతలపల్లిలో చెంచు ఆరాధ్య దైవమైన ఈర్ల దేవత పండుగ జరుపుకోనున్నట్లు మాజీ సర్పంచ్ వెంకటస్వామి తెలిపారు. నల్లమల సమీపంలోని చెంచు పెంటల చెంచులు ఈ పండుగకు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

మాదాసి కుర్వలకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వాలి

కొల్లాపూర్‌రూరల్: జిల్లావ్యాప్తంగా ఉన్న మాదాసి, మాదారి కుర్వలకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వాలని మాదాసి, మాదారి కుర్వ నియోజకవర్గ నాయకులు ఈదన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్సీలతోపాటు మాదాసి, మాదారి కుర్వలకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వడంలో ప్రభుత్వం, అధికారులు విఫలం చెందారన్నారు. జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో మాదాసి, మాదారి కుర్వలు ఉన్నా నేటివరకు ఎస్సీ సర్టిఫికెట్లు పొందలేదన్నారు. ఎస్సీ సర్టిఫికెట్లు లేక విద్యార్థులు చదువు, ఉద్యోగాలకు దూరమవుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గంగపుత్రుల నియోజకవర్గ కమిటీ ఎన్నిక

కొల్లాపూర్ రూరల్: గంగపుత్రుల నియోజకవర్గ కమిటీని ఆ సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పెబ్బేటి కృష్ణయ్య, అధ్యక్షులుగా వాకిటి ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా వాకిటి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా మల్లయ్య, సహాయ కార్యదర్శిగా మధు, కోశాధికారిగా సొప్పరి నర్సింమ్మ, కార్యవర్గ సభ్యులుగా రమేష్, రేణయ్య, 15మందిని ఎన్నుకున్నట్లు నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు పెబ్బేటి కృష్ణయ్య తెలిపారు.

ప్రజావాణిలో పరిష్కరించుకోండి

పెద్దకొత్తపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ అశోక్ తెలిపారు. కార్యక్రమంలో ప్రజలు వ్యక్తిగత సమస్యలు ఉంటే ఫిర్యాదులు అందిస్తే ఆయా శాఖల ద్వారా వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. అధికారులు హాజరుకావాలన్నారు.

మినీ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

కొల్లాపూర్‌రూరల్: మండల పరిధిలోని కుడికిళ్ల ఎస్సీ కొత్తకాలనీలో మినీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఉపసర్పంచ్, వార్డుమెంబర్లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ బాలయ్య మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరంతరం కరెంట్ ఇస్తుందని.. అందులో భాగంగానే కొత్త కాలనీలో కొన్నేళ్ల నుంచి కరెంట్ లేకుండా ఉన్నందున మినీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ వెలుగులు అందించడం జరిగిందన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు శివానందం, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, వార్డు మెంబర్లు వెంకటేశ్వర్లు, అర్జునయ్య, బయ్యన్న, కల్యాణ్, రఘుపతి, కుబేరుడు, శ్రీనివాసులు, పవన్‌కుమార్‌శెట్టి పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న ఉపసర్పంచ్, వార్డుమెంబర్లు

ఇంటర్వ్యూ

మెరుగైన విద్యకు ట్రిపుల్ ఆర్



– శ్రీనివాసులు, ఎంఈఓ



పెద్దకొత్తపల్లి: ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందించేందుకే ట్రిపుల్ ఆర్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఎంఈఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు.

ప్రశ్న: ట్రిపుల్ ఆర్ పథకం అంటే ఏమిటి?

జ: రీడింగ్, రైటింగ్ సింపుల్ అవేర్‌నెస్ వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపేందుకు ప్రవేశపెట్టిన పథకం

ప్రశ్న: ఎన్ని ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి?

జ: మండలంలో 52ప్రభుత్వ పాఠశాలలు, 1కేజీబీవీ, 1ఎస్సీ గురుకుల పాఠశాల ఉంది.

ప్రశ్న: పాఠశాలలో ఎంత మంది విద్యనభ్యసిస్తున్నారు?

జ: 52పాఠశాలలు, కేజీబీవీ, గురుకుల పాఠశాలలో 72832మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.

ప్రశ్న: ట్రిపుల్ ఆర్ పథకాన్ని ఏ సమయంలో అమలు చేస్తున్నారు?

జ: పాఠశాలలో మధ్యాహ్న భోజనం సమయంలో ట్రిపుల్ ఆర్ పథకాన్ని అమలు చేస్తున్నాం.

ప్రశ్న: విద్యార్థులను దేని ఆధారంగా గ్రూపులుగా ఏర్పాటు చేస్తున్నారు?

జ: ప్రీ టెస్టు ద్వారా విద్యార్థులను ఏబీసీ గ్రూపులుగా విభజించి సి గ్రూపు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం.గ్రేడింగ్ సామర్థ్యం నిర్ణయించడం జరుగుతుంది.

నిరుపయోగంగా చేతిపంపు



నిరుపయోగంగిఆ ఉన్న చేతిపంపు

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని వాసవీకన్యాకా పరమేశ్వరీ శివాలయం రహదారి మార్గంలో ఎన్నోఏళ్లుగా చేతిపంపు వృథాగా ఉంది. నగరపంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. దాంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440779792

గణపతిపై
గంగమ్మ కరుణేది?



వెలవెలబోతున్న ఎర్రకుంట

- వినాయక నిమజ్జనానికి నీళ్ల కరువు
- శ్రీశైలమే దిక్కు
- భారీ విగ్రహాల ఏర్పాటుతో ఇబ్బందులు



కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన 12అడుగుల విగ్రహం

కల్వకుర్తిరూరల్: కల్వకుర్తి పట్టణంతోపాటు మండలంలోని ఏ ఒక్క గ్రామంలోని చెరువులకు సరైన నీరు చేరుకోలేదు. ముకురాలలో జూన్‌లో కురిసిన వర్షానికి వచ్చిన కొద్దిపాటి నీరు అడుగంటిపోయింది. చెరువులన్నీ నీళ్లలేక నెర్రెలు విడిచాయి. కల్వకుర్తి నగరంలో దాదాపు 200కు పైగా విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఇందులో మెజార్టీ విగ్రహాలు 8నుంచి 14 అడుగుల వరకు ఉన్నాయి.

నిమజ్జనానికి నీటి కరువు

కల్వకుర్తిలో ప్రతిష్ఠించి వినాయకుడికి నిమజ్జనం చేసేందుకు ఎర్రకుంట కన్నయ్య కుంటలో నీటి చుక్క కనిపించడంలేదు. చిన్న చిన్న విగ్రహాలు అయితే ఎలాగోలా సమస్య పరిష్కారం అయ్యేది. వద్దన్నా ఏర్పాటు చేసుకున్న భారీ విగ్రహాలతో సమస్య జఠిలంగా మారింది. మరో నాలుగురోజుల పాటు భారీ వర్షాలు కురువకపోతే విగ్రహాలను శ్రీశైలం తరలించాల్సిందేనని భక్తులు అంటున్నారు.

వర్షాభావంతో..

ఖరీఫ్ ఆరంభంలో జూన్ మినహా జూలై, ఆగస్టు నెలలో చినుకు జాడే కరువైంది. అడపాదడపా కురుస్తున్న ముసురు వర్షం తప్పిస్తే భారీ వర్షం ఈ ప్రాంతంలో కురువలేదు. దీంతో చెరువుల్లో పశువులు తాగేందుకు సైతం నీరు లేకుండా పోయింది.

గతేడాది ఇంతే..

గతేడాది వర్షం పరిస్థితి కొంత ఆశాజనకంగా ఉన్నప్పటికీ సమస్యగానే ఉన్నా ట్యాంకర్ల ద్వారా ఎర్రకుంటను నింపి విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ ఏడాది చుక్క నీరు లేకపోవడంతో ట్యాంకర్ల దారా నీటిని నింపినా ప్రయోజనం లేదని అంటున్నారు.

నీటి వసతి కల్పించాలి



గతేడాది ట్యాంకర్ల ద్వారా కుంటలు నింపి నిమజ్జనం అయ్యే విధంగా చేశారు. ప్రస్తుతం చెరువులు నిండకపోవడంతో సమస్యగా ఉంది. నిమజ్జనానికి వసతులు కల్పించాలి.

– రుక్కులు గౌడ్, శివాజీ యువసేన మండప నిర్వాహకుడు

దేవుడిపైనే భారం



ఎర్రకుంటను మరమ్మతులు చేస్తున్నాం. ట్యాంకర్ల ద్వారా నీటిని నింపినా ఫలితం ఉండదు . ఆదిదేవుడి నిమ్జనం కోసం వరుణుడు కరుణించాల్సిందే. వద్దని చెప్పినా భారీ విగ్రహాలను ఏర్పాటు చేస్తుండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

– శ్రీశైలం, చైర్మన్

న్యూస్ బాక్స్

గోవులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ బాలకృష్ణ

ఊర్కొండ: గోవులను అక్రమంగా తరలిస్తే కఠి న చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ బాలకృష్ణ తెలిపారు. స్థానిక స్టేజీ వద్ద ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులను అక్రమంగా తరలించడం చట్టరీత్యా నేరమన్నారు. గోవులను వధిస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే తెలియజేయాలన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

వెల్దండ: చారకొండ మండంలోని శేరిఅప్పారెడ్డిపల్లికి చెందిన చెలమల రాములమ్మకు ఆదివారం ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన రూ.13,500 చెక్కును అందజేశారు. రాములమ్మ అనార్యోగంతో భాదపడుతుండడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చేరింది. చికిత్స కోసం అయ్యే ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంది. దీంతో ప్రభుత్వం నుంచి రూ.13,500మంజూరు కావడంతో బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అలివేలు, నాయకులు రామకృష్ణారెడ్డి, ఈదమయ్య, తిరుపతయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

ఊర్కొండ: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని పునరుద్ధరించాలని టీఎస్ పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులందరూ సెప్టెంబర్ ఒకటో తేదీన సామూహిక సెలవు పెట్టి నిరసన వ్యక్తం చేయాలని కోరారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తాం



బోరు మోటార్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

వెల్దండ: ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని మూడు మిద్దెలతండాలో నూతన బోరు మోటార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న తండాల్లో, గ్రామాల్లో నీటి ఎద్దడి తీర్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కరువుతో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రమైందన్నారు. నూతనంగా వేసిన బోరుల్లో నీరు పుష్కలంగా రావడంతో తాగునీటి సమస్య తీరిపోయిందని గిరిజనులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటమ్మ వెంకట్‌రెడ్డి, నాయకులు చందర్, లాల్‌సింగ్, రమేష్‌గౌడ్, పుల్‌సింగ్, చెన్నాయ్యగౌడ్ తదితరులు ఉన్నారు.

ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



తనిఖీ చేస్తున్న డీఎస్పీ రమాకాంతారావు

ఊర్కొండ: వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని డీఎస్పీ రమాకాంతరావు సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు తనిఖీ చేశారు. కేసుల వివరాలను ఎస్‌ఐ బాలకృష్ణను అడిగి తెలుసుకున్నారు. వినాయక ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో చోటుచేసుకోకుండా చూడాలని ఆదేశించారు. ఆయన వెంట కల్వకుర్తి సీఐ మల్లికార్జున్‌రెడ్డి, ఎస్‌ఐ బాలకృష్ణ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సాక్షి
నాగర్‌కర్నూల్
సోమవారం | ఆగస్టు | 28 | 2017
మన కల్వకుర్తి
12



వెండితెర



కల్వకుర్తిలో..

పార్థసారధి : అర్జున్‌రెడ్డి
అశోక : వీఐపీ–2
నేషనల్ : జయ జానకి నాయక

మార్కెట్ అభివృద్ధికి రూ.70లక్షలు

కల్వకుర్తి రూరల్: కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి రూ..70లక్షలు మంజూరయ్యాయని చైర్మన్ ద్యాప విజితారెడ్డి అన్నారు. ఆదివారం అభివృద్ధి పనుల్లో భాగంగా బోరు డ్రిల్లింగ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు మార్కెట్‌లో తాగునీటి సమస్య తలెత్తకుండా 50వేల లీటర్ల ఓహెచ్ఆర్ ట్యాంకు నిర్మాణంతోపాటు నల్లాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కమీషన్ ఏజెంట్ల వ్యాపారం కోసం 10 షెటర్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. రూ.4.5లక్షలతో మార్కెట్ కార్యాలయ ఆర్చీ నిర్మిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జైపాల్, మార్కెట్ కార్యదర్శి సుదర్శన్‌రావు, డైరెక్టర్లు నర్సింహస్వామి, బాలస్వామి, వీరారెడ్డి, పీఏసీస్ అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, ఏఈ కృష్ణయ్య తదితరులు ఉన్నారు.



బోర్ డ్రిల్లింగ్‌ను ప్రారంభిస్తున్న విజితారెడ్డి

వసతులు మెరుగుపర్చాలి

వంగూరు: గురుకులాల్లో మౌళిక వసతులు కల్పించాలని పేరెంట్స్ కమిటీ జిల్లా అధ్యక్షుడు మహేందర్, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య కోరారు. ఆదివారం స్థానిక బీసీ గురుకుల విద్యాలయాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

Zone Guide

నేడు ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా

కల్వకుర్తి: పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతలతో ఉమ్మడి పాలమూరుకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ సోమవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు.

‘డయల్ యువర్’ డీఎం

కల్వకుర్తి రూరల్: కల్వకుర్తి డిపో పరిధిలోని వినియోగదారుల సమస్యల పరిష్కారానికి సోమవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం చేపడుతున్నట్లు డిపో మేనేజర్ సుధాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 28న మధ్యాహ్నం 3నుంచి 4గంటల వరకు 9959226292 నంబర్‌కు ఫోన్ చేసి సూచనలు, సలహాలు అందించాలని కోరారు.

రేపు బైక్ ర్యాలీ

వంగూరు: స్థానిక గెల్వలాంబమాత ఆలయం వద్ద ప్రతిష్ఠించిన విగ్రహ నిమజ్జనం సందర్భంగా ఈనెల 29న గ్రామంలో బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్‌గౌడ్ తెలిపారు. యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.





కల్వకుర్తిరూరల్: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ



కల్వకుర్తిరూరల్: పూజలు చేస్తున్న భక్తులు

ఉండ్రాలయ్యా.. దండాలయ్యా!

- పూజలందుకుంటున్న గణనాథులు
- ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ

కల్వకుర్తిరూరల్: కల్వకుర్తి నియోజకవర్గంతో పాటు పట్టణంలో కొలువు తీరిన వినాయక విగ్రహాలకు ఆదివారం సాయంత్రం ఘనంగా పూజలు నిర్వహించారు. పట్టణంలోని వాడ వాడలో వెలసిన వినాయక విగ్రహాలకు వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. కల్వకుర్తి పట్టణంలో పలు వినాయక మండపాల వద్ద జరిగిన పూజా కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ వేర్వేరుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కల్వకుర్తి పట్టణంలోని వీధులన్ని విద్యుత్ దీపాల కాంతులతో మెరిసి పోయాయి. మహిళలు పిల్లలు పెద్దలు తరలి వచ్చి వినాయక మండపాలను సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు. వివిధ పార్టీల నాయకులు ఆయా మంటపాల వద్ద పూజలు నిర్వహించారు. పట్టణం అంతా పండుగ వాతవరణం నెలకొంది.

మండపాల పరిశీలన

కల్వకుర్తి పట్టణంలోని వినాయక మండపాలను ఎస్ఐ జలంధర్ రెడ్డి పరిశీలించారు. పోలీసుల నిబంధనల ప్రకారం మండపాల ఏర్పాటు, వసతులు కల్పనపై పరిశీలించి పేర్లు నమోదు చేసుకున్నారు.

సుద్దకల్‌లో..

మండలంలోని సుద్దకల్ గ్రామంలో యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన భారీ గణపతికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పంజుగూల గ్రామంలోని రాందాస్ కాలనీ వాసులు, శివసేన యువజన సంఘం అధ్వర్యంలో గణేష్ విగ్రహానికి పూజలు నిర్వహించారు.

కొట్రలో అన్నదానం

వెల్దండ: మండలంలోని కొట్ర గ్రామంలో శ్రీరాం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయ మండపం వద్ద ఆదివారం రాత్రి అన్నదానం నిర్వహించారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కడారి కృష్ణయ్య, భక్త బృందం సభ్యులు రవీందర్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, మల్లేష్‌యాదవ్, బీజేపీ మండల అధ్యక్షులు బాలస్వామి నాయకులు విష్ణు తదితరులు ఉన్నారు.

వివిధ గ్రామాల్లో..

వంగూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రతిష్ఠించిన గణనాథులకు ఆదివారం భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. వంగూరు మండల కేంద్రంలోని గెల్వలాంబ మాత, శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాల వద్ద ప్రతిష్ఠించిన విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కల్వకుర్తిరూరల్: మండపాలను పరిశీలిస్తున్న ఎస్ఐ



వెల్దండ: కొట్రలో పూజలు చేస్తున్న భక్తులు



వెల్దండ: భక్తులకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

ఇంటర్వ్యూ

రైతు ప్రయోజనాలే ముఖ్యం

సుదర్శన్‌రావు, మార్కెట్ కార్యదర్శి

(అంశం : పంట విక్రయాలు)



కల్వకుర్తి రూరర్: స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో పంట విక్రయానికి తీసుకొచ్చే రైతులకు మేలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మార్కట్ కార్యదర్శి సుదర్శన్‌రావు అన్నారు. ఆదివారం ఆయన సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న: మార్కెట్ పరిధిలోకి ఏయే మండలాలు వస్తాయి.?

జవాబు: కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ పరిధిలోకి కల్వకుర్తి, వెంల్దండ, చారకొండ, ఊరకొండ, వంగూరు మండలాలు వస్తాయి.

ప్రశ్న: సిబ్బంది కొరత ఉందా.?

జవాబు: జేఎంఎస్ పోస్టు ఖాళీగా ఉంది.

ప్రశ్న: రైతులకు కల్పిస్తున్న వసతులు ఏంటి.?

జవాబు: మార్కెట్‌కు ధాన్యం తీసుకొచ్చే రైతులకు నీటి వసతి, వర్షానికి ధాన్యం తడవకుండా కవర్లు అందుబాటులో ఉంచాం. రైతు బంధు పథకం అమలు చేస్తున్నాం. గిట్టుబాటు ధర రాకపోతే పంటలను నిల్వ చేసుకునేందుకు గోదాములను అందుబాటులో ఉంచాం.

ప్రశ్న: మార్కెట్ ఆదాయం ఎంత వచ్చింది.?

జవాబు: ప్రభుత్వం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్‌ద్వారా రూ.కోటి10లక్షలు టార్గెట్‌గా పెట్టింది. ఇప్పటివరకు రూ.30లక్షల ఆదాయం వచ్చింది. పత్తి మార్కెట్‌లోకి వచ్చిన వెంటనే మార్కెట్ ఆదాయం పెరుగుతుంది.

పార్టీలో పనిచేసే వారికి గుర్తింపు

ఊర్కొండ: పార్టీలో పనిచేసే ప్రతిఒక్కరినీ పార్టీ గుర్తిస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి తెలిపారు. మండలంలోని రేవల్లిలో ఆదివారం బీజేపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలన్నారు. కార్యకర్తలు స్వలాభాలను మాని ప్రజలకు, పార్టీకి ఉపయోగపడే రీతిలో పని చేయాలన్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్నం శేఖర్‌రెడ్డి, పాలమూరు జిల్లా సంఘటన మంత్రి ప్రభాకర్‌జీ, కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ కృష్ణయ్య, జడ్చర్ల అసెంబ్లీ కన్వీనర్ ప్రసాద్‌రెడ్డి, జిల్లా నాయకులు నిరంజన్‌గౌడ్, జలాల్, ముచ్చర్ల లక్ష్మారెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పద్మజారెడ్డి

నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన

కల్వకుర్తి: పట్టణంలోని ఎర్రకుంటలో జరిగే నిమజ్జనోత్సవాన్ని పురస్కరిం చుకుని ఆదివారం సీఐ మల్లికార్జున్‌రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ శ్రీశైలం ఏర్పాట్లను పరిశీలించారు. నగరంతోపాటు మండలంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను ఎర్రకుంటలో నిమజ్జనం చేస్తారు. కుంటలో నీటికి ఇబ్బందులు తలెత్తకుండా వర్షం కురిస్తే కుంటనిండేలా కాల్వలను తవ్వడంతోపాటు నీటి సమస్యకోసం లోతు పెంచేలా రాళ్ళు, పూడికను తీసుక్తన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ జలంధర్‌రెడ్డి, నగర పంచాయతీ వైస్ చైర్మన్ షాహెద్ సిబ్బంది పాల్గొన్నారు.